


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 121 వెల : 4 బుధవారం 16 ఏప్రిల్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12





# పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు

- మంత్రివర్గ విస్తరణ అధిష్ఠానం పరిధిలో ఉంది
- సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- హైదరాబాద్ వీడి గ్రామాలకు తరలి వెళ్లాల్సిందే
- సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండండి
- విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- పార్టీ ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ సూచన

/హైదరాబాద్,ఏప్రిల్15: రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ...ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ రెడ్డి సున్నితంగా హెచ్చరిక చేశారు. ఎవ్వరు కూడా పాటీ లైన్ దాటి మాట్లాడవద్దని అన్నారు. మంత్రివర్గ విస్తరణ అన్నది అదిష్టానం నిర్ణయమని కూడా స్పష్టం చేశారు. శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనభాపక్ష సమావేశంలో సిఎం రేవంత్ మాట్లాడారు. తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే.. పదేళ్లు పార్టీని కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేశారు. మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానందే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు.అలాగే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

వివరాలు 2లో



## నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి ఛార్జ్‌షీట్

- ఛార్జ్‌షీట్‌లో సోనియా, రాహుల్ పేర్లు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్

/న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: 'నేషనల్ హెరాల్డ్' మనీ లాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటు-చేసుకుంది. ఈ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ అందులో

వివరాలు 2లో

## కెసిఆర్ ఆదేశాలతోనే కొత్త పలుకులు

వివరాలు 2లో

# భూముల అమ్మకంలో బిఆర్ఎస్‌తో పోటీ



- అప్పులు, భూముల అమ్మకంతో నడుస్తున్న ప్రభుత్వం
- పార్టీ జాతీయ అధ్యక్షుడి రేసులో లేను
- తెలంగాణలోనూ ఎన్‌డిఎ కూటమి ఏర్పాటు
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

/హైదరాబాద్,ఏప్రిల్15: తెలంగాణలో భూములు, మద్యం విక్రయాలు, అప్పులతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. భూముల అమ్మకంలో భారాసతో కాంగ్రెస్ పోటీ-పడుతోందన్నారు. హెచ్‌సీయూ అంశంలో తనపై కేసు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధమని తెలిపారు. అర్ధరాత్రి ఫ్లడ్ లైట్లు పెట్టి చెట్లను నరికిన ప్రభుత్వాలను చూశామా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు తొందరేమీ లేదని కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికకు మరో వారం రోజుల సమయం పట్టే అవకాశముందని తెలిపారు.

వివరాలు 2లో

# ఏసీబీ వలలో అవినీతి చేపలు

## ఒకే రోజు నలుగురు అవినీతి అధికారులపై సోదాలు...



/హైదరాబాద్,ఏప్రిల్15: తెలంగాణ రాష్ట్రంలో అవినీతి ఏమిరా పేచ్చి మీరి పోతుందో దీన్ని బట్టి చూస్తేనే అర్థమవుతుంది ఒకే రోజు నలుగురు అధికారులు ఏసీబీ వలలో చిక్కుకోవడం చూస్తుంటే ప్రభుత్వ అధికారులు ఏ మేర పని చేస్తున్నారో దీన్ని బట్టి చూస్తేనే తెలుస్తుంది.లంచం తీసుకుంటూ పట్టుబడ్డ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ విప్పర్ల శ్రీనివాస్ -గచ్చిబౌలిలో ఏసీబీ సోదాలు చేసి రూ.70 వేల నగదు స్వాదీనం చేసుకోగా.. ఆసిఫాబాద్ ఎస్సై రాజ్యలక్ష్మి 25,000 తీసు కుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు వల్ల పనిని పట్టుకున్నారు. నల్గొండ జిల్లాలో డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఇన్చార్జి ఏడి మిర్యాలగూడ సోమేశ్వరరావు ఏసిపి అధికారులకు పట్టుబడ్డారు. హుజురాబాద్ టిఎస్ఆర్టిసి డిపో మేనేజర్ పై చాకచక్యంగా వలపని పట్టుకున్నారు ఒకేరోజు ఎంతమంది అధికారులు ఏసీపీకి దొరికారంటే తెలంగాణలో ఏ ఏ శాఖలో ప్రతిరోజు ఎంత అవినీతి జరుగుతు ందో వీరిని చూస్తేనే ప్రజలకు అవగాహతమవుతుంది ప్రభుత్వం ఈ అవినీతి అధికారులపై ప్రత్యేక చొరవ చూపి తెలంగాణలో అవినీతిరహిత ప్రభుత్వంగా కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు ఏ పని జరగాలన్న

వివరాలు 2లో

# ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తెలంగాణ

- ప్రభుత్వ ప్రైవేటు- భాగస్వామ్యంతో ఆర్థిక వ్యవస్థ పురోగతి
- ఇతర నగరాలకన్నా హైదరాబాద్‌లో 56శాతం వృద్ధిరేటు
- సిటిజన్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభోత్సవంలో శ్రీధర్ బాబు



/హైదరాబాద్,ఏప్రిల్15: గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇక్కడ కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ బాగా పెరిగిందని చెప్పారు. అమెరికాకు చెందిన సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సిటిజన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ను మంత్రి ప్రారంభించిన సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు. దిల్లీ, చెన్నైలాంటి మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో 56 శాతం వృద్ధి రేటు ఉంది. ఈ క్రమంలో తెలంగాణ దేశంలో 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదిగేందుంకు చేస్తున్న ప్రయత్నానికి దోహదపడుతుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం బలమైన ప్రభుత్వ ప్రైవేటు-భాగస్వామ్యంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు. గతేడాది రిటైల్

వివరాలు 2లో



## సిఎం రేవంత్ కేసుపై హైకోర్టు విచారణ

/హైదరాబాద్,ఏప్రిల్15:

గతంలో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. గోపన్‌పల్లిలోని భూ వివాదంలో ఓ వ్యక్తి ఫిర్యాదుతో.. 2016లో రేవంత్‌రెడ్డిపై కేసు నమోదైంది. ప్రస్తుతం ఆ కేసు రంగారెడ్డి జిల్లా కోర్టులో విచారణలో ఉంది. కేసును కొట్టివేయాలంటూ 2020లో రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్.. పిటిషన్‌ను వేరే బెంచ్‌కు బదిలీ చేయాలని రిజిస్ట్రీని ఆదేశించారు.

# పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

- ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని వదిలిపెట్టం
- రజతోత్సవ సభకు రాకుండా బెదిరింపులు
- వేధించే నాయకులు, అధికారులను వదలబోం
- సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు



కామారెడ్డి,ఏప్రిల్15: ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటాం.. బెదిరింపులకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేదే లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. బాన్సువాడలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు- తెలిసింది. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్‌ను సంస్థలు లీజుకు తీసుకున్నాయి. అమ్జెన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియట్, సిగ్నాలాంటి అంతర్జా తీయ సంస్థలు నగరానికి వచ్చాయి. ఏడాది వ్యవధిలో 70కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌లు ఏర్పాటయ్యాయి. 2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటు-ంది. పెట్టు-బడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని శ్రీధర్‌బాబు అన్నారు. అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ సేవల దిగ్గజం సిటిజన్ ఫైనాన్షియల్ గ్రూప్ తాజాగా హైదరాబాదులో టెక్ కంపెనీ కాగ్నిజెంట్ తో జతకట్టి తన గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాదులోని కాగ్నిజెంట్ క్యాంపస్ లోపలే ఉంటుందని కంపెనీ పేర్కొంది. వాస్తవానికి ఇదొక ఇన్నోవేషన్ హబ్ మాదిరిగా వర్క్ చేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ జీసీసీ ఏర్పాటు- ద్వారా మార్చి 2026 నాటికి కొత్తగా 1000 హై వ్యాల్యూ కలిగిన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని వెల్లడించాయి. ఈ సెంటర్ బ్యాంకింగ్ సంస్థలకు రానున్న కాలంలో థర్డ్ పార్టీ సంస్థలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని జీసీసీ పేర్కొంది. హైదరాబాద్‌లో దాదాపు 57,000 మంది సిబ్బందిని కలిగి ఉన్న కాగ్నిజెంట్, దాని ప్లాట్‌ఫారమ్‌లైన న్యూరో, ఎ÷-లోసోర్స్‌లను ఉపయోగించి సిటిజన్స్ జీసీసీకి అదనపు శక్తిని ఇవ్వనుంది. అలాగే క్లౌడ్, డేటా, సైబర్ సెక్యూరిటీ-, ఇంటెలిజెంట్ ఆటోమేషన్ రంగాల్లో భవిష్యత్తు అవసరాలకు తగిన ఉత్పత్తులను కంపెనీ అందించనుంది. అమెరికా చెందిన సిటిజన్స్ సంస్థ, కాగ్నిజెంట్ చేతులు కలపటంపై తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగంలో ఆవిష్కరణలకు ప్రపంచ ప్రధాన కార్యాలయంగా మారిందని కాగ్నిజెంట్ ప్రతినిధి నాగేశ్వర్ చెరుకుపల్లి అన్నారు. పైగా అనేక జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ డెస్టినేషన్ గా మారింది. ప్రస్తుతం హైదరాబాదులో అత్యుత్తమ టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటమే ప్రపంచ దేశాలకు చెందిన దిగ్గజ కంపెనీలను ఆకట్టుకోవటానికి కారణంగా నిపుణులు చెబుతున్నారు.

# కెసిఆర్ ఆదేశాలతోనే కొత్త పలుకులు

- ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో బిఆర్ఎస్ నేతలు
- ప్రభుత్వం చేసే మంచి పనులు జీర్ణించుకోలేని గులాబీనేతలు
- ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై పొంగులేటి ఆగ్రహం



/హైదరాబాద్,ఏప్రిల్15: కాంగ్రెస్ పార్టీకి, ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజలు మద్దతిచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలని పలువురు కోరుతున్నారంటూ భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వారం నుంచే అధికార దాహంతో కూల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీలు, మతాలు, కులాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని పొంగులేటి తెలిపారు. అర్హులైన అందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై ఇప్పటికే జీవోను విడుదల చేశామన్నారు. 'భూభారతి' వచ్చాక కొత్త ప్రభాకర్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గతంలో అక్రమంగా భూములు కొల్లగొట్టారు. వాటిని భూభారతి ద్వారా ప్రభుత్వం తిరిగి తీసుకుంటుంది. అందుకే ఆయన భయాందో ళనకు గురవుతున్నారు. కేసీఆర్ సూచన మేరకే ప్రభాకర్‌రెడ్డి ఆ వ్యాఖ్యలు చేశారు. 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవడాన్ని భారాస నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. భూభారతితో పేదల ఆస్తులను తిరిగి పేదలకు పంచుతాం. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలుస్తామని పగటి కలలు కంటున్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి కేసీఆర్ ఆత్మ. ఈ ప్రభుత్వంపై మొదటి నుంచి కుట్రలు జరుగుతున్నాయి. వెంటనే సీఎం అయిపోవాలని తండ్రి, కుమారుడు చూస్తున్నారని పొంగులేటి వ్యాఖ్యానించారు. భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఖండించారు. ప్రభుత్వాన్ని

# పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. పలువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. దీనిపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని సీఎం తేల్చి చెప్పారు. మంత్రి పదవులపై ఒకరికి మించి మరొకరు లీకులు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన సీఎం.. ఇష్టం వచ్చినట్లు- మాట్లాడితే మంత్రి పదవులు రావన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై కొందరు ఆశావహులు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏకంగా హుకుం జారీ చేశారు. మరోవైపు.. మంత్రి పదవి విషయంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇలా మంత్రి వర్గ విస్తరణపై ఆశవహులు బహిరంగంగ మాట్లాతుండటంతోనే తాజాగా జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకమవుతా. ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మి.. బుల్డోజర్లు పంపిస్తున్నారని ప్రధాని మాట్లాడుతున్నారు. భాజపా, భారాస కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుంది. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తెలంగాణ మోడల్‌పై దేశంలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే భాజపా, భారాస ఒక్కటయ్యాయి. సన్నబియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్. భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.మంత్రులు భట్టి విక్రమార్క,పొంగులేటి, శ్రీధర్ బాబు, పొన్నం, పిసిస చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి ఛార్జ్‌షీట్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. ఇప్పటికే ఈ కేసుతో ముడిపడి ఉన్న ఆస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసిన ఈడీ అధికారులు.. తాజాగా కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఆ పార్టీ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దుబే పేర్లతో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారు. దీనిపై ఏప్రిల్ 25న ఢిల్లీ ప్రత్యేక కోర్టు విచారణ చేపట్టనుంది.మరోవైపు, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడం ఇదే తొలిసారి. హరియాణాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటల వ్యవధిలోనే ఈ పరిణామం చోటు-చేసుకోవడం గమనార్హం. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీలాండరింగ్ ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ అధికారులు గతంలో పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీ-వల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా నోటీసులు జారీ చేసింది. తాజాగా ఢిల్లీ ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ.. తదుపరి విచారణను కొనసాగిస్తున్నట్లు- తెలిపింది.నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవడమనేది చట్టబద్ధమైన పాలన ముసుగులో ప్రభుత్వ ప్రాయోజిత నేరంగా కాంగ్రెస్ పేర్కొంది. తమ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతర నేతలపై ఛార్జిషీట్ దాఖలు చేయడం.. ప్రధాని, హోంమంత్రి ప్రతీకార రాజకీయాలు, బెదిరింపులకు పాల్పడటం తప్ప మరొకటి కాదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ మండిపడ్డారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ, నాయకత్వం మౌనంగా ఉండబోవన్న ఆయన.. 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కాంగ్రెస్ అగ్రనేతల పేర్లతో ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడంపై ఆ పార్టీ ఎంపీ అఖిలేశ్ ప్రసాద్ సింగ్ స్పందించారు. ప్రతీకారంతో, విపక్ష నేతలను ఉచ్చులో పడేసేందుకు భాజపా ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. కానీ, ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ భయపడదన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ జాతీయ అధ్యక్షుడి ప్రతిపాదనల్లో తన పేరు లేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తమిళనాడులో ఎన్డీఏను పునరుద్ధరించామని.. తెలంగాణ లోనూ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ తమ పార్టీ నేత అని.. ఆయన అంశంపై అంతర్గతంగా చర్చించుకుంటామని తెలిపారు. మీడియాతో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా పలు కీలక అంశాలపై స్పందించారు. తనను జాతీయ అధ్యక్షుడిగా నియమించనున్నట్లు వస్తున్న ప్రచారాలను ఖండిస్తూ.. ఇప్పటి వరకు దక్షిణాదిలో కేవలం రెండు రాష్ట్రాలకే అధ్యక్షుల నియామకం జరిగిందని, నన్ను జాతీయ అధ్యక్షుడిగా చేయాలన్న ప్రతిపాదన ఎక్కడా లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం ప్రస్తుతం పార్టీలో కానీ, కేంద్ర ప్రభుత్వంలో కానీ చర్చలో లేదని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలను అనుసరించి భవిష్యత్తులో బీజేపీ తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో భూముల అమ్మకం ద్వారా ప్రభుత్వాన్ని నడపాలనే పద్ధతికి తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. భూములు అమ్మడం, అప్పులు చేయడం, మద్యం అమ్మకాలు... ఇవే ఆదాయం సమకూర్చే మార్గాలుగా ఈ ప్రభుత్వం భావిస్తోంది అంటూ ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే పని చేసింది.. ఇప్పుడు కాంగ్రెస్ అదే మార్గాన్ని అనుసరిస్తోందని విమర్శించారు.

# భూముల అమ్మకంలో బిఆర్ఎస్‌తో పోటీ

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని చెట్ల కొట్టడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒక్క చెట్టును కొట్టాలన్నా అనుమతి అవసరం. కానీ, ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘిస్తూ హెచ్‌సీయు భూముల్లో చెట్లను కూల్చుతోందని విమర్శించారు. అటవీ ప్రాంతంలో జంతువులు ఉన్నాయని, తాను ట్విట్టర్‌లో పెట్టిన పోస్ట్‌కు కట్టు-బడి ఉన్నానని స్పష్టం చేశారు. అక్కడ జంతువులు ఉంది అవాస్తవమా అంటూ ప్రశ్నించారు. అలాగే, ఈ భూముల వెనుక మా ఎంపీ ఉంటే ఆ పేరును బయటపెట్టండని, ఎవరు అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. యూనివర్సిటీ- అధికారులు కూడా ఈ భూములు హెచ్‌సీయువే అని స్పష్టంగా చెబుతున్నారని గుర్తు చేశారు. అలాగే హైదరాబాద్ లో ఉన్న పలు బిల్డింగ్ ల్లో ఎ÷-లాట్ లు ఖాళీగా ఉన్నాయి.. వాటిని కొనేందుకు ఎవరు రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేము పోరాడడం లేదు.. అక్కడ గ్రీనరీ అలానే ఉండాలని మా పోరాటమని అన్నారు. ఐఈ÷ఖ లో జంతువులు ఉన్న మాట వాస్తవం.. నా మీద కేసు పెట్టిన ఎదుర్కోవడానికి నేను సిద్ధం, ఎప్పుడు ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోతుందని అన్నారు. వేరే రాష్ట్రం వ్యాపారస్తులు ఇక్కడ ప్రభుత్వాన్ని కూల్చుతారు వారికేమి పని.. వక్ఫ్ చట్టం పై ఆందోళన చేయడం అంటే భూ బకాసురులకు వత్తాసు పలికినట్టే అని వ్యాఖ్యానించారు. ఎంఐఎం కబ్జా దారులను పోగేసి ఆందోళన చేస్తుందని, కాకపోతే పేద ముస్లిములకు మాత్రమే ఆందోళన చేసే హక్కు వాళ్లకు ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం వల్ల ఏమి నష్టమో చెప్పాలని.. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరగదని, వక్ఫ్ చట్టం పైన మేము మా మేనిఫెస్టోలో పెట్టే చేశామని తెలిపారు. ఇక్కడ కూడా మైనారిటీ- వర్గాల్లోకి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామని, ఈ నెల 17న సన్నాహక సమావేశం ఉందని తెలిపారు. ముస్లిం ప్రార్థన మందిరాలకు వక్ఫ్ బోర్డు కు సంబంధం లేదని, మజీదుల ద్వారా వచ్చే ఆదాయంతో వక్ఫ్ బోర్డు నడవదన్నారు. ఎన్నికలన్నప్పుడు ఓటర్లందరిను కలుస్తాం.. బిఆర్ఎస్, కాంగ్రెస్, ఈ పార్టీ.. ఆ పార్టీ.. అని కాకుండా అందరినీ ఓట్లు- అడుగుతామని అన్నారు. ఏ పార్టీ అధికారం లోకి వచ్చిన ఆ పార్టీ పక్కన చేరి ఎంఐఎం ప్రాభల్యం పెంచుకుంటు-ందని అన్నారు. ఎంఐఎం చిన్నగా న్యూ సిటీ- లోకి వచ్చిందని.. ఎర్రగడ్డ, బోరబండ లాంటి చోట్ల ఆ పార్టీ కార్పొరేటర్ లు గెలిచారని అన్నారు. భవిష్యత్ లో హైదరాబాద్ ను కబ్జా చేసే ప్రయత్నం ఆ పార్టీ చేస్తుందని కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లకి బిగ్ బాస్ అసదుద్దీన్ ఒవైసీ అని కామెంట్ చేసారు.

# ఏసీబీ వలలో అవినీతి చేపలు

(మొదటి పేజీ తరువాయి)



వారికి చేతులు తడిపిందే పని జరగడంలేదని రజిమెత్తుతున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అవినీతి తిమింగలాల పై ఒక దృష్టి పెట్టాలని కోరుతున్నారు.శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు.ఓ బాధితుడు ఫిర్యాదు మేరకు మంగళవారం మధ్యాహ్నం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా ఏసీబీ డైరెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు.జోన్ కార్యాలయంలోని అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ విప్పర్ల శ్రీనివాస్ ఫిర్యాదు దారుడి నుంచి రూ.2.2 లక్షల లంచం డిమాండ్ చేయగా.. రూ.70 వేలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. విప్పర్ల శ్రీనివాస్ చాంద్రాయణ గుట్ట సర్కిల్ లో బయోడైవర్సిటీ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. చంద్రాయన్ గుట్ట సర్కిల్ పనికి సంబంధించి ఓ కాంట్రాక్టర్ వద్ద లంచం డిమాండ్ చేశాడు. మొక్కల పదార్థాల సరఫరాకు చెక్ మెజర్డ్ బిల్లులను క్లియర్ చేసేందుకు శ్రీనివాస్ లంచం డిమాండ్ చేశాడు. బాధితుడిని లంచం డబ్బులు తీసుకుని శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయానికి రావాలని సూచించాడు. దీంతో కాంట్రాక్టర్ అర్బన్ బయోడైవర్సిటి డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపిన విధంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలోని శ్రీనివాస్ వద్దకు వచ్చాడు. అతని వద్ద నుండి డబ్బులు తీసుకుంటూ శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో శ్రీనివాస్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు.

# నేటి నుంచి జపాన్ పర్యటనకు సిఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్15: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటన కు బయల్దేర నున్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల ప్రతినిధి బృందం సీఎం వెంట వెళ్లనున్నారు. ఏప్రిల్ 16 నుంచి 22 వరకు తెలంగాణ ప్రతినిధుల బృందం జపాన్ లో పర్యటించనుంది. టోక్యో, మౌంట్ ఫుజి, ఓసాకా, హిరోషిమా లో ముఖ్యమంత్రి బృందం పర్యటించనుంది. ఓసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ను ప్రారంభిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ఆ దేశానికి చెందిన ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక

# పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

(మొదటి పేజీ తరువాయి)



ఊరుకునేదే లేదు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు. వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా కూడా భయపడేవాళ్లెవరూ లేరు ఇక్కడ అని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. మాట తప్పడం... మడమ తిప్పడమే కాంగ్రెస్ నైజం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు పెట్టిన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి పంచి ఓట్లేయించుకున్నారు. ఇప్పుడు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టు-కున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని కవిత విమర్శించారు. ప్రతీ ఇంటి నుంచి ఒకరు రజతోత్సవ సభకు రావాలి. తెలంగాణ గడ్డ మీద అగ్గిపెట్టించి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నలిగిపోయిన ఆత్మగౌరవాన్ని రెపరెపలాడించింది బీఆర్ఎస్ పార్టీ. స్వతంత్ర దేశంలో లక్ష్యాన్ని చేరిన ఏకైక పోరాటం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమం మాత్రం. వీరులు మాత్రమే లక్ష్యం చేరే వరకు పోరాటం చేస్తారు... అది కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైంది. ప్రజాస్వామ్య పంథాను నమ్ముకొని హింసాయుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించాము. త్యాగాలతో తెలంగాణ కోసం కేసీఆర్ మొదటి అడుగు వేశారు. కేంద్ర మంత్రి పదవిని సైతం గడ్డిపోచలా వదిలేసిన ఘనత కేసీఆర్‌ది. ఎవరో భిక్షపెడితేనో, ఎవరో దయదలచి ఇస్తే తెలంగాణ రాలేదు. కేసీఆర్ త్యాగం, కృషి, పోరాటపటిమ వల్ల తెలంగాణ సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో కటిక చీకటి వస్తుంది, నక్సలైట్ల రాజ్యం వస్తుందని అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత వెలుగు జిలుగుల తెలంగాణను తయారు చేసుకున్నాం. కోటి ఎకరాల మాగాణను తయారు చేసుకున్నాం. సాగు నీళ్ల పన్ను మాఫీ చేసిన వ్యక్తి కేసీఆర్. రైతు బంధు, రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారని వివరించారు. చివరి గింజ

# శ్రీ వెంకటేశ్వర ఆలయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకారం

## ఆలయ చైర్మన్ గా సప్పిడి జ్యోతి



**ఉప్పల్, ఏప్రిల్ 15(న్యూస్ 9):** ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ మంగాపురం లోని శ్రీ వెంకటేశ్వర ఆలయ దేవాదాయ ధర్మాదాయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేవాదాయ శాఖ అధికారులు ఆలయ ఈవో వెంకట రెడ్డి, ఇన్స్పెక్టర్ ప్రణీత్ లు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సప్పిడి జ్యోతి చైర్మన్గా, రాయిని ఉదయ్ కుమార్, గుర్రాల ఎల్లమ్మ, అనిల్ కుమార్, నల్లగొండ సమ్మయ్య, కూరల మల్లికార్జున్, భానూరి నవీన్ గౌడ్, ఆలయ అర్చకులు సీహెచ్. రామ చార్యులు ధర్మకర్తలుగా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి,సీనియర్ నాయకులు సీతారాం రెడ్డి, కొత్త అంజి రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పోలెపాక అంజయ్య, కేశెట్టి ప్రసాద్, సాయి కిరణ్ గౌడ్, భూపాల్ రెడ్డి, మహిళా నాయకురాలు సునీత నాయకులు అజీజ్, సూరి, నరేందర్, రాజు, రాజేష్, మహేందర్, సుబ్బు, జమ్మి, టిల్లు, జానీ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో ఒకరిది ఎన్ఆర్ఈజీఎస్ జాబ్ కార్డు నెంబర్ మరొకరిది...





**దామరచర్ల 15 ఏప్రిల్,( న్యూస్ : 9 )** నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో నరేగా పనుల్లో చేతి వాటం చూపిస్తున్న గ్రామ మేటులు, నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలోని పలు గ్రామాల్లో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా పని చేసిన వ్యక్తి స్థానంలో పని దినాలకు హాజరుకాని మరొక వ్యక్తికి అటెండెన్స్ వేస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతూ గ్రామాల్లో అనేక అవకతవకలకు పాల్పడిన అంశాలు వెలుగు చూస్తున్నాయి.గ్రామ మెట్ లుగా విధులు నిర్వర్తిస్తున్న వారి బంధువు,మిత్రులు పని దినాలకు హాజరు కాకపోయినా పనిదినాలకు హాజరైన వ్యక్తులతో తప్పుడు ఫోటోలు దింపి పని దినాలకు హాజరైనట్లు ఆన్లైన్ లో నమోదు చేసి అనంతరం పని దినాలకు వచ్చిన నగదులో ఆయా వాటాలుగా పంచుకొని ప్రభుత్వ నిధులను అక్రమ పద్ధతిలో కొల్లగొడుతున్నారు కొందరు కేటుగాళ్లు.ఏవో కంప్యూటర్ ఆపరేటింగ్ చేతివాటం చూపించడం మరొక కోసమెరుపు,అక్రమాలలో ఇలాంటి చర్యల వల్ల వాస్తవంగా పని చేసిన కూలీలకు రావాల్సిన 300 నుండి 374 రూపాయలకు గాను 120 నుండి 150 రూపాయలు మాత్రమే వారి బ్యాంకు ఖాతాలో జమ కావడం ఆశ్చర్యకరమైన విషయం.ఇలా రోజువారి వేతనంలో భారీ కోతలు పడుతున్నాయని వాపోతు కష్టం మాకు... ఫలితం మరొకరికా...! అంటూ సంబంధిత ప్రభుత్వ అధికారులు దృష్టికి ఫిర్యాదు రూపంలో తీసుకుపోతే మాపై భవిష్యత్తులో ఉద్దేశపూర్వకంగా కక్ష సాధింపులు ఉంటాయని తద్వారా మా జాబు కార్డులను సైతం తొలగించడానికి వెనకాడబోరని భయాందోళనకు గురవుతూ...చివరికి న్యూస్ 9 పత్రికా ప్రతినిధిని సంప్రదించి పలు అక్రమాల విషయాలను తమ దృష్టికి తీసుకురావడం ద్వారా ఈ అక్రమాలకు సంబంధించిన పలు విషయాలను వెలుగులోకి తీసుకురావాలని వాస్తవపరమైన లబ్ధిదారులకు సముచిత న్యాయం జరగాలని విజ్ఞప్తి చేస్తున్నారు.కావున ఈ వార్త కథనాల ద్వారా నల్లగొండ జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత డిఆర్డిఏ ప్రభుత్వ ఉన్నతాధికారులు విచారణ జరిపించి అక్రమార్కులపై తగు చట్టపరమైన,శాఖపరమైన చర్యలు తీసుకొని వాస్తవంగా పని దినాలకు హాజరైన కూలీలకు ప్రభుత్వం సగటు రోజువారి వేతనం చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ అక్రమాలకు చెక్కు పెట్టాలంటే దేశవ్యాప్తంగా బయోమెట్రిక్ విధానం అమలు చేసి పారదర్శకత పాటించాలని సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇలాంటి అక్రమాలకు కొందరు పాల్పడడంవల్ల నిజమైన లబ్ధిదారులకు గ్రామాల్లోని నిరుపేదలకు ఉపాధి హామీ కల్పించాలనే ఉద్దేశంతో తలపెట్టిన ఈ పథకం చివరకు కేంద్ర ప్రభుత్వం ఎత్తి వేసే ప్రమాదం పొంచి ఉందని తద్వారా నిరుపేదలైన గ్రామ పేద ప్రజలకు జీవనోపాధి అవకాశాలు లేకుండా పోతాయని తద్వారా గ్రామాల్లోని ప్రజల జీవన విధానం ఘోరంగా తయారవుతుందని భయాందోళనకు గురవుతున్నారు.

# తస్మాత్ జాగ్రత్త అంటున్న మటువాడ పోలీస్



**వరంగల్ :** మటువాడ ప్రజలకు మరియు ఎంజీఎం ఆసుపత్రి వరంగల్ లకు వచ్చిపోయే పేషంట్లకి విజ్ఞప్తి ఎంజీఎం పరిసర ఆవరణ లలో గుర్తుతెలియని దొంగలు తిరుగుతూ ఉన్నందున ఎంజీఎం లకు అవసర నిమిత్తం వచ్చిపోయే ప్రజలు తమ యొక్క వాహనం, సెల్ ఫోన్ మరియు బంగారు వస్తువులను తగు జాగ్రత్తగా చూసుకుంటూ తమ యొక్క ద్విచక్ర వాహనములను గాని ఇతర వాహనములను గాని పార్కింగ్ నాకు కేటాయించిన స్థలంలోనే పార్కింగ్ చేసి హ్యాండిల్ లాక్ వేయగలరు ఒకవేళ తగు జాగ్రత్తలు తీసుకొని ఎడల గుర్తుతెలియని దొంగలు మీ మీ యొక్క వాహనం లను గాని లేదా మీ ఒంటిపై ఉన్నటువంటి బంగారు ఆభరణములను సెల్ఫోన్లను కూడా దొంగిలించెదరు.

## మొదటి విడతగా లక్ష రూపాయలు చెల్లించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు



**/హైదరాబాద్,ఏప్రిల్15:** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద బేస్మెంట్ వరకు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్దిదారులకు మొదటి విడతగా లక్ష రూపాయలు చెల్లించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు లాంఛనంగా ప్రారంభించారు. వికారాబాద్, ఖమ్మం, రంగారెడ్డి, సూర్యాపేట, మహబూబ్ నగర్, సిద్దిపేట జిల్లాలకు చెందిన పలువురు లబ్దిదారులకు లక్ష రూపాయల విలువైన చెక్కులను ముఖ్యమంత్రి గారు అందజేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు. 2019 మంది బేస్మెంట్ వరకు ఇండ్లను పూర్తి చేసుకోగా వారికి 20.19 కోట్ల రూపాయలను వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని మంత్రి పొంగులేటి గారు చెప్పారు.

# డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు గౌరవ డాక్టరేట్ ఎంపిక

## సేవా కార్యక్రమాల పట్ల విశేష కృషికి గుర్తింపు



**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు గౌరవ డాక్టరేట్కు ఎంపికయ్యారు. జర్నలిజం, సామాజిక సేవ, మానవతా దృక్పథం, యువత అభివృద్ధి రంగాల్లో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయనకు ఈ గౌరవం లభించింది.ఈ అవార్డును ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారి తరఫున, ఏసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ అందజేస్తోంది. అకాడమీ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా, నాంపల్లి తెలుగు యూనివర్సిటీ వేదికగా ఏప్రిల్ 17, 2025 (గురువారం)న ఈ గౌరవ డాక్టరేట్ అందజేయనున్నారు.వెంకన్న బాబు జర్నలిజం రంగంలో సుదీర్ఘ అనుభవంతో పాటు, ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ, వినియోగదారుల హక్కుల సంస్థ, మానవహక్కుల సంఘం, లయన్స్ క్లబ్ వంటి అనేక స్వచ్ఛంద సంస్థల ద్వారా సమాజానికి సేవలందిస్తున్నారు. ముఖ్యంగా వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాల్లో, పేదలకు ఆరోగ్య సేవలందించడంలో ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ వెంకన్న బాబు స్పందిస్తూ... ఈ గౌరవం నాకు ఆనందం కలిగిస్తోంది. ఇది నా బాధ్యతను మరింత పెంచింది. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో నా వంతు కృషిని మరింతగా కొనసాగిస్తాను" అని తెలిపారు

# సీఎల్పీ సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు



**హైదరాబాద్ జిల్లా..** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన సిఎల్పీ సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ శంషాబాద్ లోని నోవాటెల్ హోటల్లో నిర్వహించిన సీఎల్పీ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ విప్ లు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...ఈ సిఎల్పీ సమావేశంలో ప్రజాప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకొని వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి గారు సూచనలు చేశారు. ఎస్సీ వర్గీకరణ, భూభారతి, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లపై ప్రజలకు అవగాహన కల్పించడంపై సీఎం రేవంత్ రెడ్డి గారు దిశా నిర్దేశం చేశారు...అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి గారు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు మరియు పీసీసీ అధ్యక్షులు మహేష్కుమార్ గౌడ్ గారు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, గృహ నిర్మాణాల శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు గారు పాల్గొన్నారు..ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ వర్గాలకు చెందిన మహిళా లబ్ధిదారులకు మొదటి విడతగా రూ.లక్ష విలువైన చెక్కులను అందజేశారు.....

## తోటి ఉద్యోగులే తోబుట్టువులుగా....పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ మెటర్నిటీ లీవ్ వెళ్లే ముందు...పోలీస్ స్టేషన్ లో శ్రీమంతం చేసిన ఆ స్టేషన్ పోలీసుల టీమ్...హాట్స్ ఆఫ్



**పల్నాడు జిల్లావినుకొండ** ఆమె పేరు సావిత్రి. గత రెండేళ్ళుగా వినుకొండ టౌన్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పని చేస్తుంది. విధి నిర్వహణలో చురుగ్గా వ్యవహరించే సావిత్రి అంటే ఆ స్టేషన్ సీఐ, ఎస్సైల ప్రత్యేక గౌరవం, అభిమానం. నాలుగేళ్ళ క్రితం సావిత్రికి వివాహమైంది. మొదట బాబుకు జన్మనిచ్చిన సావిత్రి రెండోసారి గర్భం దాల్చింది. గత ఐదు నెలలుగా సావిత్రి విధి నిర్వహణలో భాగంగా పీఎస్ కు వస్తూనే ఉంది.అయితే ఆమెకు ఆరో నెల రావడంతో మెటర్నరీ లీవ్ పై వెళ్ళేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో ఆమె కొంతకాలంపాటు విధులకు హాజరు కాదని తెలుసుకున్న సిబ్బంది, అధికారులు ఆమెకు స్టేషన్ లో ఘనంగా శ్రీమంతం చేశారు. మహిళా ఎస్సై స్వర్ణలత,షఫీ, సీఐ శోభన్ బాబులు తమ స్వంత ఆడబిడ్డకు శ్రీమంతం చేసిన విధంగానే సావిత్రికి బట్టలు పెట్టి సాంప్రదాయబద్దంగా కార్యక్రమం నిర్వహించారు. స్టేషన్ లోని ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఆడబిడ్డ లాగే పసుపు, కుంకుమ పెట్టి అక్షింతలు జల్లి పండంటి బిడ్డకు జన్మనివ్వాలని ఆశీర్వదించారు. తోటి సిబ్బంది అంతా కలిసి శ్రీమంతం చేయడంతో ఆ మహిళా కానిస్టేబుల్ కళ్ళలో ఆనందం భాష్పాలు కనిపించాయి.

# గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన డా.హెచ్.ప్రణీత్ కుమార్

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 15 :** కీబోర్డ్ ప్లే చేయడంలో డా. హెచ్.ప్రణీత్ కుమార్ సంగీత పోటీల్లో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధిం చారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం కొం డాయిలో వైద్యునిగా పనిచేస్తున్న డాక్టర్ హెచ్ ప్రణీత్ కుమార్ డిసెంబర్ 1 న హలేల్ మ్యూజి క్ నిర్వహించిన స్కూల్ ఆన్ లైన్ సంగీత పోటీ ల్లో పాల్గొన్నారు.ప్రపంచ స్థాయిలో జరిగిన మ్యూజిక్ ప్రదర్శనలో అతను గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించుకున్నారు.ఈ మేరకు గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రతినిధి ఆనంద్ రాజేంద్రన్ చేతుల మీదగా సర్టిఫికెట్, గోల్డ్ మెడల్ అందుకున్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన డాక్టర్ హెచ్ ప్రణీత్ కుమార్ ను సంగీత ప్రియులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు తదితరులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సంగీత పోటీల్లో పాల్గొని ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని కోరారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి డాక్టర్ హెచ్ ప్రణీత్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# వెంకటాపూర్ మండలంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు సుడిగాలి పర్యటన

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 15 :** వెంకటాపూర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ బొంతల రాజు ఇటీవల మృత్తి చెందగా జిల్లా పార్టీ అధ్యక్షులు సంతాపం తెలపడం జరిగింది. మాజీ ఉపసర్పంచ్ మృతి పార్టీకి తీరని లోటు అని తెలపడం జరిగింది. గత కొద్దిరోజులు క్రితం మాజీ వార్డ్ నెంబర్ ముప్పు కొమురయ్య మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి మాజీ గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాజీ జెడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్ వెంకటా పూర్ ములుగు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామిల్ల రాజేందర్ వెంకటాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు నర్ర భద్రయ్య వెంకటాపూర్ పిఏ సిఎస్ చైర్మన్ కాసర్ల కుమార్ మాజీసర్పంచ్ లు మేడ బోయిన అశోక్,సాదా యాదగిరి, గడ్డమీది దేవేందర్ నాయకులు మల్క రమేష్,వలి బాబా,ప్రదీప్ రావు,తుమ్మ మల్లారెడ్డి మాజీ ఎంపీపీ పెరుక నర్సింగరావు,మాజీ ఎంపీటీసీలు పోశాల అనిత వీరమల్లు దగ్గు ప్రభాకర్ జనగాం రవీందర్ మాజీ కోఆప్షన్ సభ్యులు జహీర్ పాషా,ఖలీల్ పాషా మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖజా పాషా మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అబ్బ గోపాల్ రెడ్డి చంటి భద్రయ్య మెట్టు మల్లయ్య జరుపుల రమేష్ ఎల్లావుల మల్లేష్ యాదవ్ బొంతల శ్రీనివాస్ యాదవ్ బోమ్మడ సాగర్, నూనె రమేష్ కూరెళ్ళ రాజయ్య గుర్రం మురళి తోట సంపత్ గడ్డమీది భాస్కర్, గడ్డమీది సంపత్ ముప్పు రాజ్ కుమార్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిగురు దేవేందర్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కేసీఆర్ అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మత్తులు

## బొల్లపల్లి రాజకుమార్ గౌడ్

**మొగుళ్లపల్లి :ఏప్రిల్ 15 :** గ్రామస్తుల సమస్యను గుర్తించి తన సొంత ఖర్చులతో ఆసమస్యను పరిష్కరించిన బొల్లపెల్లి రాజ్ కుమార్ ను గ్రామస్తులు అభినందించారు. మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామానికి చెందిన రైతులు, కల్లుగీత కార్మికులు, ప్రజలు స్మశాన వాటిక మార్గం ద్వారా వెళ్లలేక నానా ఇబ్బందులు ఎదురుకుంటున్నారు.

# భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 15 :** రెవిన్యూ గ్రామాల్లో 17వ తేదీ నుంచి రెవిన్యూ టీం లు సందర్శించి ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.భూ భారతి చట్టాన్ని అమలు తీసుకొచ్చిన అనంతరం పైలెట్ ప్రాజెక్టుగా మొట్టమొదటిసారిగా ములుగు జిల్లాలో ని వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసిందని అన్నారు. ఈ మండలంలో భూనిర్వాసితులు వారి సమస్యలను తీర్చుటకు రెవెన్యూ సిబ్బందికి ప్రతి ఒక్కరు భూములకు సంబంధించిన దస్తావేజులు అన్ని డాక్యుమెంట్లు తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు. 17వ తేదీ నుంచి రెవిన్యూ టీం లు ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులపై రెవిన్యూ సదస్సులను నిర్వహించి భూ భారతి చట్టం ప్రకారం అమలు చేయడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విశాఈ రోజు ఉదయం నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., గారు , స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్ ను మరోమారు ఆకస్మికంగా సందర్శించారు

**విశాఖపట్నం :** స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ గారు స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలించి స్టేషన్ పరిసర ప్రాంతాలను వ్యర్థాలతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాలను శుభ్రము చేయించి, మొక్కలు నాటాలని ఆదేశించారు, స్టీల్ ప్లాంట్ స్టేషన్ పరిధిలో గల అన్ని సెక్టర్లలో యెటువంటి దొంగతనాలు, అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసులు పోలీసింగ్ చేయాలనీ, సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ యొక్క ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలనీ, స్టేషన్ పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు.స్టేషన్ ఆవరణలో పలు కేసులతో పెండింగ్ లో ఉన్న వాహనాలను పరిశీలించి, వాటిని డిస్పోస్ చేయుటకు అవసరమైన చర్యలు తక్షణం చేపట్టాలని ఆదేశించారు, అనంతరం పలు ఫైళ్ళను పరిశీలించి, పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు, అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు.

## పోలమాంబ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హాఐ. పి. ఎస్,

**విశాఖపట్నం :** అనకాపల్లి జిల్లా, విశాఖపట్నం, కైలాసగిరి ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానంలో వెలసిన పవిత్ర పోల మాంబ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ గారు ఈ రోజు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు ఆలయానికి చేరుకున్న సందర్భంగా, పూజారులు పూర్ణకుంభంతో ఎస్పీ గారిని ఘనంగా స్వాగతించి, అమ్మ వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఎస్పీ గారు అమ్మ వారిని దర్శించి, ఆశీర్వాదాలు పొందారు.ఈ పూజా కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ శ్రీ పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు శ్రీ రామకృష్ణారావు, మన్మథరావు, రమణమూర్తి, ఎస్సైలు ఆదినారాయణ, భవానీ ప్రసాద్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం, ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఆలయ పరిసరాలను పరిశీలించి, అభివృద్ధికి అవసరమైన అంశాలపై ఏఆర్ డీఎస్పీకి సూచనలు చేశారు. పోలీసు విభాగం తరఫున ప్రజల రక్షణ, శాంతి భద్రతల కోసం అధిక నిబద్ధతతో పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్న నగర మేయర్

**విశాఖపట్నం :** విశాఖ నగర పరిధిలోని పెదగదలి అలాగే పెదవాల్తేరు లో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మ వార్ల వార్షిక మహోత్సవ కార్య క్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కుటుంబ సమే తంగా మంగళవారం పాల్గొని అమ్మ వారికి కుంకుమ పూజతో పాటు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సంద ర్భంగా నగర మేయర్ మాట్లాడు తూ శ్రీశ్రీశ్రీ కనకచెట్టు పోలమాంబ అమ్మవార్ల వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొనడం సంతోషాన్ని ఇచ్చిందని అమ్మవారికి కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నామని, అమ్మవారు నగర ప్రజలను కాపాడాలని నగరాభివృద్ధి జరిగేటట్లు చూడాలని వేడుకున్నట్లు ఆమె తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## 3 రోజులుంటే రోగం.. పదేళ్ల జీవితం ఖతం.. ఢిల్లీపై గడ్కరీ నిష్టూరం



**ఢిల్లీ** :నిజం ఎప్పుడూ నిష్ఠూరంగానే ఉంటుంది. అలాంటి నిజాలను కచ్చితంగా మా ట్లాడేవారు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ. సహజంగా మోదీ కేబినెట్ లో ఏ మంత్రి కూడా నోరు విప్పలేరు. కానీ, ఏ విషయాన్ని అయినా సూటిగా చెప్పేసే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ.పలు అంశాలపై ఎంతో నిక్కచ్చిగా అభిప్రాయాలు వ్యక్తం చేసే గడ్కరీ తాజాగా దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యంపై నోరు విప్పారు. అన్ని కాలాల్లో విపరీతమైన వాతావరణం ఉండే ఢిల్లీ గురించి ఒక కేంద్రమంత్రి అది కూడా ప్రభుత్వంలో ముఖ్యుడయిన నాయకుడు ఇలా మాట్లాడడం ఆశ్చర్యపరిచేదే. ఇంతకూ గడ్కరీ ఏమన్నారంటే..?ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం ఉంటుందనే సంగతి తెలిసిందే. శనివారం ఐపీఎల్ మ్యాచ్ కోసం ఢిల్లీ వెళ్లిన ముంబై ఇండియన్స్ జట్టు ప్రాక్టీస్ సందర్భంగా దుమ్ముధూళిలో చిక్కుకుంది. అందుకనేనేమో కాలుష్యంపై గడ్కరీ ఆందోళన వ్యక్తంచేశారు.దేశ రాజధానిలో మూడు రోజలు ఉంటే వ్యాధి బారిన పడడం ఖాయం అని గడ్కరీ చెప్పారు. ఢిల్లీనే కాక తన సొంత రాష్ట్రం మహారాష్ట్రకు రాజధాని అయిన ముంబై కూడా కాలుష్యం పరంగా రెడ్ జోన్ లో ఉన్నాయని పేర్కొన్నారు.అయితే, ఢిల్లీలో పరిస్థితులు ఇలానే ఉంటే ప్రజల ఆయుష్షు 10 ఏళ్లకు తగ్గుతుందని గడ్కరీ తెలిపారు. దీనికి ఉదాహరణగా వైద్య పరిశోధనను ఆయన ఉటంకించారు. అయితే, ఉపరితల రవాణా శాఖ మంత్రి అయిన గడ్కరీ..ఇప్పటికైనా ప్రజలు మేల్కొని ఇంధన వాడకాన్ని తగ్గించాల్సిన పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కూడా ముఖ్యమైన విషయాల్లో ఒకటిగా పరిగణించాలని కోరారు. కాలుష్యానికి ప్రధాన కారణాలు పెట్రోల్, డీజిల్ అని అన్నారు. అందుకని వాహనాల్లో ఉపయోగించే ఇంధనంలో మార్పు అవసరం అని చెప్పారు. ప్రత్యామ్నాయంగా ఇంధనాలు వినియోగించాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు.స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూ.. ఇటీవల 'ద వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్ 2024'ను విడుదల చేసింది. అత్యధికంగా కాలుష్యం వెలువడే 20 నగరాల్లో 13 భారత్ వే. బైర్నీహాట్ (అసోం) టాప్ లో ఉండగా తర్వాత స్థానం ఢిల్లీదే. అత్యంత కాలుష్య రాజధానిగా కూడా ఢిల్లీనే అని.. ప్రజల ఆయుష్షు 5.2 సంవత్సరాలు తగ్గిందని ఐక్యూ చెప్పింది.

## భారతీయ రుచులకు ఇక సెలవా లండన్‌లో మూతపడనున్న వీరస్వామి రెస్టారెంట్




**లండన్** :లండన్ నగరంలో భారతీయ వంటకాలకు చిరునామాగా నిలిచిన ఓ చారిత్రాత్మక రెస్టారెంట్ త్వరలో మూతపడనుందనే వార్త విని భారతీయ ఆహార ప్రియులు దిగ్భ్రాంతికి గురవుతున్నారు. ఏకంగా వందేళ్ల చరిత్ర కలిగిన ఈ రెస్టారెంట్ మూసివేతకు గల కారణాలేంటో ఈ వార్తలో తెలుసుకుందాం.లండన్‌లో భారతీయ వంటకాల రుచిని అందిస్తూ వందేళ్ల చరిత్ర కలిగిన వీరస్వామి రెస్టారెంట్ త్వరలో మూతపడనుంది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, లండన్‌లోని పికాడిల్లి సర్కస్ ప్రాంతంలో ఉన్న ఈ రెస్టారెంట్ స్థానిక క్రౌన్ ఎస్టేట్ అనే సంస్థకు చెందిన కొంత స్థలంలో కొనసాగుతోంది. అయితే, ఆ సంస్థ తన కార్యాలయ విస్తరణలో భాగంగా ఈ రెస్టారెంట్‌ను నేలమట్టం చేసేందుకు అనుమతి కోరుతూ కోర్టులో కేసు వేసింది.దీంతో వందేళ్ల చరిత్ర కలిగిన ఈ రెస్టారెంట్ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. భారతీయ వంటకాలకు లండన్‌లో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఈ రెస్టారెంట్ మూతపడనుందనే వార్త అక్కడి భారతీయ సమాజానికి తీరని బాధను కలిగిస్తోంది. అనేక తరాలుగా తమ రుచులతో అలరించిన ఈ రెస్టారెంట్ జ్ఞాపకాలు ఇక మిగిలిపోతాయా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వీరస్వామి రెస్టారెంట్ 1926లో ప్రారంభించబడింది. ఇది లండన్‌లోని పురాతన భారతీయ రెస్టారెంట్‌లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఎంతో మంది ప్రముఖులు ఈ రెస్టారెంట్‌లో భారతీయ వంటకాల రుచిని ఆస్వాదించారు. దాని ప్రత్యేకమైన రుచులు, ఆహ్లాదకరమైన వాతావరణం కారణంగా

ఇది ఎంతో మందికి అభిమాన ప్రదేశంగా మారింది. ఇప్పుడు ఈ చారిత్రాత్మక రెస్టారెంట్ మూతపడనుండటం నిజంగా దురదృష్టకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.క్రౌన్ ఎస్టేట్ సంస్థ కార్యాలయ విస్తరణ కోసం కోర్టును ఆశ్రయించడంతో, న్యాయస్థానం ఎలాంటి తీర్పునిస్తుందో చూడాల్సి ఉంది. ఒకవైపు చారిత్రాత్మక వారసత్వాన్ని కాపాడుకోవాలనే వాదనలు వినిపిస్తుంటే, మరోవైపు అభివృద్ధి పేరుతో కూల్చివేతకు అనుమతి లభిస్తుందా అనేది వేచి చూడాలి. ఒకవేళ కోర్టు క్రౌన్ ఎస్టేట్‌కు అనుకూలంగా తీర్పునిస్తే, లండన్ నగరంలో భారతీయ రుచులకు ఒక ముఖ్యమైన చిహ్నం కనుమరుగవుతుంది.


### గంటకు 250 కిమీ వేగంతో గాలులొచ్చినా చెక్కుచెదరదు

## ఈ రైల్వే బ్రిడ్జి గురించి తెలుసా



**జమ్మూ కాశ్మీర్** :జమ్మూ కాశ్మీర్‌ను అనుసంధానిస్తూ చీనాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 19న జాతికి అంకితం చేయనున్నారు. ఈ ఇంజినీరింగ్ అద్భుతం పారిస్‌లోని ఈఫిల్ ట వర్ కంటే కూడా ఎత్తుగా (369 మీటర్లు) ఉంది. ప్రారంభోత్సవం రోజునే రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఈ వంతెన మీదుగా రాకపోకలు సాగించనున్నాయి.ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్ట్‌లో భాగంగా 272 కిలోమీటర్ల పొడవైన ఈ మార్గంలో చివరిదైన కాట్రా-సంగల్దాన్ సెక్షన్‌ను ప్రధాని ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా న్యూఢిల్లీ-జమ్మూ కాశ్మీర్ మధ్య నేరుగా రైలు కనెక్టివిటీ ఏర్పడుతుంది. ఇది జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక రంగానికి, ముఖ్యంగా వైష్ణోదేవి ఆలయానికి వచ్చే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.43,780 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్‌లో 31 స్టేషన్లు, 36 టన్నెల్స్, 943 వంతెనలు ఉన్నాయి. ఈ వంతెన గంటకు 250 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో వీచే గాలులను, భూకంపాలను కూడా తట్టుకోగలదు. రైల్వే మంత్రిత్వ శాఖ దీనిని ఇంజినీరింగ్ అద్భుతంగా అభివర్ణించింది. ప్రారం భోత్సవం రోజున వందే భారత్ రైళ్లు నడవనున్నాయి.

## కువైట్, ఇరాక్‌ను ముంచెత్తిన ధూళి తుఫాను.. ఊపిరి తీసుకునేందుకు ప్రజల కష్టాలు



**ఇరాక్** :పర్యావరణంపై పెను ప్రభావం చూపుతున్న ప్రకృతి వైపరీత్యాలు రోజురోజుకు పెరుగు తున్నాయి. తాజాగా కువైట్, దక్షిణ ఇరాక్‌లలో భయంకరమైన ధూళి తుఫాను బీభత్సం సృష్టిస్తోంది. పలు ప్రాంతాల్లో దృశ్యమానత పూర్తిగా తగ్గిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ఊపిరి తీసుకోవడం కూడా కష్టంగా మారిపోయింది.కువైట్, దక్షిణ ఇరాక్ ప్రస్తుతం భయంకరమైన ధూళి తుఫాను ప్రభావంలో ఉన్నాయి. దీని కారణంగా అనేక ప్రాంతాల్లో దృశ్యమానత సున్నాకు చేరుకుంది. అంతేకాకుండా, చాలా మంది ప్రజలు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కువైట్‌లోని వాతావరణ శాఖ మాట్లాడుతూ, ధూళి తుఫాను "ప్రస్తుతం దేశమంతటినీ కప్పివేసింది. రాత్రంతా కొనసాగుతుంది" అని తెలిపింది. దృశ్యమానత 100 మీటర్ల కంటే తక్కువగా ఉందని, కొన్ని ప్రాంతాల్లో అది పూర్తిగా లేదని వాతావరణ శాఖ తెలియజేసింది.వాతావరణ శాఖ ప్రకారం, మంగళవారం నుండి వాతావరణం క్రమంగా మెరుగుపడుతుంది. కువైట్ అంతర్గత మంత్రిత్వ శాఖ కూడా సూచనలను పాటించాలని, అత్యవసరం లేనిదే ఇంటి నుండి బయటకు రావద్దని, ఇసుక మేటల దగ్గర వాహనాలు నడపకుండా ఉండాలని ప్రజలకు సలహా ఇచ్చింది.

# అమెరికా వెళ్ళిన తెలుగు విద్యార్థుల తప్పే లేదా మీడియా ఎందుకు తప్పుగా చూపిస్తోంది



**అమెరికా:**'ఇల్లు అలకగానే పండుగ కాదు.. అమెరికా వీసా రాగానే మనకు సర్వహక్కులు రావు.. ' ఆ విషయాన్ని తెలుసుకొని.. అమెరికాలో అమెరికన్ గా అన్ని నిబంధనలు పాటించి చదివి ఉద్యోగం సంపాదిస్తేనే ఇండియా నుంచి వచ్చినందుకు సార్ధకత.. ఓ సుందర్ పిచాయ్ కానీ, ఓ సత్య నాదెళ్ల కానీ ఇదే చేశారు. ఇండియాకు పేరు తెచ్చారు. ఎంతో మంది విజయాలు సాధించిన ప్రవాస భారతీయులని స్ఫూర్తిగా తీసుకొని అమెరికాకు వచ్చిన కొందరు విద్యార్థులు చేస్తున్న అత్యుత్సాహాలకు వారి వీసా క్యాన్సిల్ అవుతోంది. వారు అలా ఎందుకు చేశారో అర్థం చేసుకోకుండా ట్రంప్ ప్రభుత్వం తీరుపై పడిపోయి ఇండియాలో రచ్చ చేస్తున్న మీడియా, సోషల్ మీడియా ఇప్పటికైనా అమెరికాలో వాస్తవాలు తెలుసుకొని అవగాహన పెంచుకొని విద్యార్థులు, ప్రజలకు సరైన దారి చూపిస్తే విదేశీయానం ఎప్పటికీ గొప్పగానే కనిపిస్తుంది..

అమెరికా వీసా అనేది మన హక్కు కాదు. కొన్ని నిర్దిష్టమైన షరతులతో కూడుకున్న అనుమతి. అందుకే వీసా ఇంటర్వ్యూ అనగానే చాలా మందిలో భయం నెలకొంటుంది. అయితే, అలాంటప్పుడు మన వాళ్ళు ఎలా ఉండాలి? కొత్తగా వచ్చిన నిబంధనలేమీ కావు. ఒక్కో అధ్యక్షుడు ఒక్కో విధంగా వ్యవహరిస్తారు. కొందరు కఠినంగా ఉంటే, కొందరు కాస్త వెసులుబాటు కలిగి ఉంటారు. బైడెన్ ప్రభుత్వం కొంతవరకు వలసదారులకు వెసులుబాటు కల్పించింది నిజమే. కానీ, దాని అర్థం మనం ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించవచ్చని కాదు. మనం చేయకూడని పనులు చేస్తే అమెరికా ఎందుకు ఊరుకుంటుంది? అసలు అక్కడ ఏమి జరుగుతోంది? మన మీడియా మాత్రం ఏమి చూపిస్తోంది? అన్నదే ఇక్కడ అందరూ అర్థం చేసుకోవాల్సిన అంశం.-అమెరికాలో వీసా రద్దుకు అసలు కారణాలు ఇవీ..మన దగ్గర డ్రంక్ అండ్ డ్రైవ్‌కు ఎంతగానో జరిమానాలు విధిస్తున్నారు కదా? అలాగే అమెరికాలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే వీసా రద్దు చేస్తున్నారు. రూమ్‌లో విద్యార్థులు గొడవపడి పోలీసులకు ఫోన్ చేస్తే ఏమి చేస్తారు? కేసులు పెడతారు. అమెరికాలో తప్పు అని తేలితే వీసా రద్దు చేస్తారు. పుట్టినరోజు పార్టీలకు అందరినీ పిలిచి, బయట పెద్దగా సంగీతం పెడితే ఏమి చేస్తారు? పక్కింటి వాళు ్ళ కంప్లైంట్ చేస్తారు, కేసులు పెట్టి అమెరికాలో అయితే వీసా రద్దు చేస్తారు.డ్రగ్స్ తీసుకుంటే మన దగ్గర అరెస్ట్ చేస్తున్నారు కదా? అమెరికాలో అయితే వీసా రద్దు చేస్తున్నారు. వేగంగా వెళ్తూ ఎవరినైనా ఢీకొట్టి ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు? అమెరికాలో ఇలా చేస్తే వీసా రద్దు చేస్తారు. కార్లకు ఇన్సూరెన్స్ లేకుండా డ్రైవ్ చేస్తే ఏమి చేస్తారు? కేసు పెట్టి వీసా రద్దు చేస్తారు. రెడ్ లైట్ జంప్ చేసి ఎవరినైనా గుద్ది వాళ్ళు చనిపోతే ఏమి చేస్తారు? కేసు పెట్టి వీసా రద్దు చేస్తారు. రూమ్‌లో జూదం ఆడుకుంటూ పాస్‌పోర్ట్‌లు దాచిపెట్టి ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుంటే ఏమి చేస్తారు? కేసు పెట్టి వీసా రద్దు చేస్తారు.ఇలాంటివి చాలా మంది మన విద్యార్థులు చేశారు. ఇవన్నీ చెప్పకుండా, మన వాళ్ళను అమెరికా నుంచి పంపిస్తున్నారు అని గొడవ చేస్తే ఏమి లాభం? అమెరికా వెళ్ళేది ఎందుకు? చదువుకొని మంచి ఉద్యోగం సంపాదించి డబ్బులు సంపాదించి తల్లిదండ్రులకు పంపించడానికి.. మీ జీవితాన్ని ఉద్ధరించడానికి..? అందుకే మధ్యతరగతి ప్రజలు, అప్పులు చేసి, లోన్లు తీసుకొని మరీ తమ కుమారులు కుమార్తెలను లక్షలు పోసి అమెరికాలో చదివిస్తారు. కానీ ఇక్కడికి వచ్చి విద్యార్థులు అమెరికా నిబంధనల ప్రకారం నడుచుకోకుండా తప్పులు చేసి వీసా రద్దు చేసుకొని ఇండియాకు అవమానభారంతో వచ్చేస్తున్నారు.అమెరికాలో ఏమాత్రం ఆలోచించకుండా ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే వీసా రద్దు చేస్తారు. విద్యార్థులు ఎవరికి నష్టం చేస్తున్నారు? అన్నది ఆలోచించుకోవాలి. తమ తల్లిదండ్రులను మోసం చేస్తూ, తమ చేష్టలతో తమ వీసాలను తామే పోగొట్టుకుంటున్నామన్న వాస్తవాన్ని గ్రహించాలి.. లక్షల మందిలో కేవలం వందల మంది వీసాలు రద్దయ్యాయి అంతే.. అంత మాత్రాన ట్రంప్ ప్రభుత్వం అందరినీ పంపిస్తున్నారని ఎలా మాట్లాడతారు మన తెలుగు మీడియా? మీడియా అన్నాక కొంచెమైనా ప్రజలకు అవగాహన కల్పించాలి కదా? అదే చేయలేకపోతోంది.. ఇష్టం వచ్చిన థంబ్‌నెయిల్స్ పెట్టి తల్లిదండ్రులను టెన్షన్ పెట్టేది మన తెలుగు మీడియానే. అమెరికాలో రూల్స్ తెలియకుండా డిబేట్లు పెట్టి అక్కడ బాగా లేదు, అందరూ వచ్చేస్తున్నారని గగ్గోలు పెట్టి చెప్పడం సరికాదు. కొన్ని యూట్యూబ్ ఛానల్స్ అయితే మరీ మన వాళ్ళను హీనంగా చూపిస్తున్నాయి. బేసిక్ సబ్జెక్ట్ అమెరికా గురించి తెలియకుండానే ఛానల్స్‌కు మేధావులు వచ్చి అంతా మాకు తెలుసని బిల్డప్ ఇస్తున్నారు. అదే జాతీయ మీడియాకు అమెరికా పరిస్థితులు తెలుసు కాబట్టే వారు ఈ రచ్చను చూపించడం లేదు.- ప్రవాస భారతీయులు చేయాల్సినది ఇదీనిజానికి అమెరికా వీసా నిబంధనలు చాలా స్పష్టంగా ఉంటాయి. వాటిని ఉల్లంఘిస్తే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందో కూడా ముందే తెలుస్తుంది. విద్యార్థులు అక్కడకు వెళ్ళేది ఉన్నత విద్యను అభ్యసించడానికి.. మంచి భవిష్యత్తును నిర్మించుకోవడానికి. అలాంటప్పుడు, బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించడం వల్ల తమ భవిష్యత్తును మాత్రమే కాకుండా, తమ తల్లిదండ్రుల ఆశలను కూడా వమ్ము చేసినట్లు అవుతుంది. తెలుగు మీడియా ఈ విషయాన్ని మరింత బాధ్యతాయుతంగా చూడాలి. కొందరు విద్యార్థులు చేసిన తప్పుల వల్ల అందరినీ ఒకే గాటన కట్టడం సరికాదు. నిజానిజాలు తెలుసుకోకుండా, సంచలనం కోసం వార్తలు ప్రసారం చేయడం వల్ల అనవసరమైన భయాందోళనలు నెలకొంటాయి. అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న చాలా మంది విద్యార్థులు అక్కడ చట్టాలను గౌరవిస్తూ, తమ చదువుపై దృష్టి పెడుతున్నారు. వారిని ప్రోత్సహించాల్సింది పోయి, కొందరి తప్పులను భూతద్దంలో చూపించడం సమంజసం కాదు.కాబట్టి విద్యార్థులు తమ ప్రవర్తన పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలి. అమెరికా చట్టాలను గౌరవించాలి. అలాగే తెలుగు మీడియా కూడా వాస్తవాలను నిష్పక్షపాతంగా చూపించాలి. సంచలనాల కోసం కాకుండా అవగాహన కల్పించే కథనాలను ప్రచురించాలి. అప్పుడే అమెరికాలో జీవనం.. వీసా రద్దు.. అక్కడ నిబంధనల విషయంలో ప్రజల్లో ఏర్పడుతుంది.

# అమరావతిపై రైతుల రివర్స్ గేర్..

## ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతూ ధర్నాలు



**అమరావతి:**ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని అమరావతి రూపు రేఖలు మారిపోతున్నాయి. దాదాపు 34 వేల ఎకరాల్లో నూతన రాజధాని నిర్మాణం కోసం ప్రభుత్వం చురుగ్గా పావులు కదుపుతోంది. దీంతో పలు ప్రైవేటు, ప్రభుత్వ రంగ సంస్థలు రాజధాని అమరావతి వచ్చేందుకు పోటీపడుతున్నాయి. దీంతో 34 వేల ఎకరాల్లో నిర్మించాల్సిన రాజధానిని మరో 44 వేల ఎకరాలకు పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇదే సమయంలో రాజధాని కోసం తమ భూములు తీసుకోవాలని ప్రభుత్వంపై రైతులు ఒత్తిడి చేస్తుండటంతో రాజధాని నగరం విస్తరణపై ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతుంది..ఎక్కడైనా అభివృద్ధి పనులు, ప్రాజెక్టుల కోసం భూములు ఇవ్వాలంటే రైతుల నుంచి నిరసన వ్యక్తమవుతుంది. తమ జీవనోపాధి దెబ్బతీస్తారా? అంటూ ప్రశ్నలు ఎదురవుతాయి. కానీ, రాజధాని అమరావతి విషయంలో ఇందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి కనిపిస్తోందని అంటున్నారు. రాజధాని కోసం స్వచ్ఛందంగా భూములిచ్చేందుకు రైతులు క్యూకడుతున్నారు. ప్రస్తుతం 34 వేల ఎకరాల్లో నిర్మితమవుతున్న రాజధానిలో భూములిచ్చిన రైతులకు ప్రభుత్వం ఏ విధంగా ప్రధాన్యమిస్తుందో గమనించిన రాజధాని చుట్టుపక్కల గ్రామాల రైతులు.. ప్రభుత్వం తమ భూమిని రాజధాని కోసం తీసుకుని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిస్థితిని ఊహించని ముఖ్యమంత్రి చం( దబాబు ప్రభుత్వం తన ప్రణాళికలను మార్చుకో వాలి ్సవస్తోందని అంటున్నారు.ప్రస్తుతం రాజధాని ప్రాంతంగా గుర్తించిన ప్రాంతంలో విమానాశ్రయం లేదు. పక్కనే ఉన్న గన్నవరం విమానాశ్రయాన్ని ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుగా అప్ గ్రేడ్ చేసి వాడుకోవాలని ప్రభుత్వం ముందు అనుకుంది. ఈ ప్రకారమే 2014-19 మధ్య గన్నవరం విమానాశ్రయం పక్కన రైతుల భూములను తీసుకుని అభివృద్ధి చేసింది. అయితే ఇప్పుడు రాజధాని అమరావతి నగరంలోనే విమానాశ్రయం ఉండాలని అంతర్జాతీయ సంస్థలు సూచిస్తున్నాయి. అమరావతికి ఆనుకుని విమానాశ్రయం ఉంటే మరింత అభివృద్ధి చెందొొచ్చని సూచిస్తున్నాయి. దీంతో ప్రభుత్వం తన ప్రణాళికలు మార్చుకుందని అంటున్నారు. ఇదే సమయంలో రాజధానికి పలు సంస్థలు వస్తుండటంతో రైతుల ప్లాట్లకు డిమాండ్, విలువ పెరిగిపోయింది. కొనుగోళ్లు, అమ్మకాలతో రాజధాని నగరంలో సందడి కనిపిస్తుండటంతో చుట్టుపక్కల రైతులు కూడా తమ భూములను రాజధానికి ఇవ్వాలని ఆలోచన చేస్తున్నారని అంటున్నారు. ఇప్పటికే మున్సిపల్ మంత్రి నారాయణను కలుస్తున్న పలువురు రైతులు, రైతు నాయకులు రాజధాని కోసం తమ గ్రామాల్లో భూములు తీసుకోవాలని కోరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో రైతుల నుంచి వస్తున్న ఒత్తిడి కారణంగా అదనంగా 44 వేల ఎకరాలకు రాజధానిని విస్తరించాలని ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు.ఇక రాజధాని పనులు మూడేళ్లలో పూర్తయ్యే చాన్సు ఉండటం, అమరావతిలో భూములకు డిమాండ్ పెరిగిపోవడంతో రుణాలిచ్చేందుకు పలు ఆర్థిక సంస్థలు వరుస కడుతున్నాయి. గతంలో రాజధాని అమరావతి పేరు చెబితేనే ముఖం తిప్పేసిన బ్యాంకర్లు.. తమ బ్యాంకు ద్వారా రుణం తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నారని అంటున్నారు. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, జర్మన్ బ్యాంకు, హడ్కో ప్రస్తుతానికి అమరావతికి నిధులు సమకూర్చాయి. ఇప్పుడు ఎస్బీఐ, యూనియన్ బ్యాంకు వంటి ప్రభుత్వ రంగ బ్యాంకులు సైతం అమరావతికి ఫైనాన్స్ చేసేందుకు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. ఈ మేరకు ప్రభుత్వంతో చర్చించేందు ఆయా బ్యాంకుల ప్రతినిధులు అమరావతికి వచ్చారని ప్రచారం జరుగుతోంది. దీంతో రాజధాని అమరావతి దశ తిరిగిందని చెప్పకతప్పదు.

# మద్యం గుట్టు విప్పేస్తారా

## విజయసాయిపై వైసీపీ అనుమానాలు



**కాకినాడ** :మద్యం స్కాంలో వైసీపీ అనుమానిస్తున్నట్లే పరిణామాలు చోటుచేసుకుంటున్నాయా? గత ప్రభుత్వంలో మద్యం స్కాం జరిగిందని కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలకు బలాన్ని చేకూర్చేలా పావులు కదుపుతోందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డిని విచారించేందుకు ఈ నెల 18న రావాల్సిందిగా సిట్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. వాస్తవానికి ఈ నోటీసుల ఓ విధంగా విజయసాయిరెడ్డికి షాకింగ్ గానే చెప్పాలంటున్నారు. కానీ, ఇప్పటికే మద్యం స్కాంలో కర్త, కర్మ, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి అంటూ విజయసాయిరెడ్డి లోగుట్టు విప్పేయడంతో సిట్ ముందు ఇంకేమి చెబుతారనేది ఉత్కంఠ రేపుతోంది.

మద్యం స్కాంలో కీలక వ్యక్తిగా అనుమానిస్తున్న వైసీపీ నేత రాజ్ కసిరెడ్డి పరార్ తో సిట్ వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఈ స్కాంపై బహిరంగ ప్రకటన చేసిన విజయసాయిరెడ్డిని విచారించేందుకు రావాలంటూ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసుల ప్రకారం విజయసాయిరెడ్డి ఈ నెల 18న సిట్ ఎదుట హాజరుకావాల్సివుంది. అయితే మద్యం స్కాంలో విజయసాయిరెడ్డిని నిందితుడిగా అనుమానిస్తూ నోటీసులు జారీ చేశారా? లేక సాక్షిగా పరిగణిస్తున్నారా? అన్నది స్పష్టం కాలేదు. గత ప్రభుత్వంలో కీలక వ్యక్తిగా విజయసాయిరెడ్డి వ్యవహరించారు. మద్యం స్కాంలో ఆయన పాత్ర ఉందంటూ టీడీపీ, జనసేన, బీజేపీ గతంలో ప్రకటనలు చేశాయి. అయితే మారిన రాజకీయ పరిణామాలతో విజయసాయిరెడ్డి సాక్షిగా మారే అవకాశాలు ఉన్నాయనే టాక్ వైసీపీని టెన్షన్ పెడుతున్నాయి.గతంలో కాకినాడ లిక్కర్ స్కాంలో విచారణకు వెళ్లిన విజయసాయిరెడ్డి.. సీఐడీ పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించారు. తాను రాజకీయ సన్యాసం తీసుకున్నందున గతంలో జరిగిన అంశాలన్నీ చెప్పేస్తానని ఇప్పటికే స్పష్టం చేశారు విజయసాయిరెడ్డి. సీఐడీ విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ మద్యం స్కాంపై కీలక ప్రకటన చేశారు. విజయసాయిరెడ్డి ప్రకటనతో మాజీ ఐటీ సలహాదారు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి ఉచ్చుబిగిసింది. ఇప్పటికే ఆయనను విచారించేందుకు మూడుసార్లు సిట్ నోటీసులు జారీ చేసింది. విచారణకు సహకరించాలని హైకోర్టు కూడా సూచించింది. అయితే అరెస్టు భయంతో ఆయన ప్రస్తుతం పరార్ అయ్యారు. ఈ నేపథ్యంలో విజయసాయిరెడ్డి విచారణకు సిట్ సిద్ధమవడం రాజకీయంగా ప్రాధాన్యత పెంచుతోంది.వైసీపీలో క్రియాశీలంగా వ్యవహరించిన విజయసాయిరెడ్డి ప్రభుత్వం మారిన తర్వాత.. పలు కుంభకోణాల్లో తన పేరు బయటకు వస్తుండటంతో టెన్షన్ పడినట్లు చెబుతున్నారు. తన ప్రమేయం అనుమానిస్తున్నారు.

# పెద్దలకో దండం వైసీపీలో ఏం జరుగుతోంది



**అమరావతి:**వైసీపీలో పెద్దలు అయిన వారిని సైడ్ చేస్తున్నారా లేక వారే పక్కకు పోతున్నారా అన్నది తెలియడం లేదు. చాలా మంది సీనియర్లు పార్టీ పునాదుల నుంచి ఉన్న వారు అంతా ఇపుడు ఎక్కడా కనిపించడం లేదు. చాలా మంది జగన్ తో పాటు వైసీపీ అన్న కొత్త పార్టీ పురుడు పోసుకోవడానికి ఎంతో చేశారు. అయితే వారంతా ఇపుడు ఎక్కడ ఉన్నారు అన్నదే చర్చగా ఉంది.జగన్ తో పాటు కాంగ్రెస్ ని వదిలేసి బయటకు వచ్చిన వారిలో బాలినేని శ్రీనివాసరెడ్డి ఇపుడు జనసేనలో ఉన్నారు. మోపిదేవి వెంకట రమణ టీడీపీలో చేరిపోయారు. పార్టీకి పెద్ద దిక్కుగా ఉంటూ వచ్చిన విజయసాయిరెడ్డి ఆ పార్టీకి పెద్ద దండం పెట్టేశారు.ఇలా చూస్తే కనుక ఆది నుంచి పార్టీలో ఉన్న వారు అనేక మంది ఇపుడు లేరు. ఇక వైసీపీలో ఉన్న వారి పరిస్థితి చూస్తే వారు సైలెంట్ అయ్యారా అన్న చర్చ సాగుతోంది. మేకపాటి రాజమోహన్ రెడ్డి నెల్లూరు జిల్లాలో చక్రం తిప్పిన వారు. పూర్తి స్థాయిలో బలం ఉన్న వారు.

ఆయన ఇపుడు పార్టీకి దూరంగా ఉంటున్నారు అని అంటున్నారు. తాజాగా వైసీపీ అధినాయకత్వం 33 మందితో రిలీజ్ చేసిన పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా కమిటీలో సీనియర్లు చాలా మంది కనిపించలేదు అని అంటున్నారు. అందులో పార్టీలో జగన్ కి కుడిభుజంగా ఉంటూ ఆనాటి యూపీఏ సర్కార్ ని ఎదిరించి తమ ఎంపీ పదవిని వదులుకున్న మేకపాటి రాజమోహన్ రెడ్డి పేరు పీఏసీలో లేదు. ఆయన కూడా జగన్ తో పాటు ఎంపీ పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి వచ్చిన వారు.ఎందుకిలా అంటే ఏమో అనే జవాబు వస్తోంది. తమ పెద్ద కుమారుడు గౌతం రెడ్డి మరణించాక ఆయనలో విరక్తి కలిగింది అని అందుకే ఆయనే పదవి వద్దు అనుకున్నారు అన్న చర్చ కూడా సాగుతోంది. మరో వైపు చూస్తే ఆయన నెల్లూరు రాజకీయాల మీద కూడా ఫోకస్ పెట్టడం లేదు అని అంటున్నారు. మరో కుమారుడు మేకపాటి విక్రాంత్ రెడ్డి అన్న గౌతం లా లేక తండ్రి రాజమోహన్ రెడ్డిలా అంత చురుకుదనంతో ముందుకు సాగడంలేదు అని అంటున్నారు.ఇక మరో సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కూడా ఇపుడు ఎక్కడ ఉన్నారో తెలియడం లేదు అని అంటున్నారు. ఆయనను కూడా పీఏసీలో తీసుకోలేదు. ఆయన కూడా టీడీపీలో కేంద్ర మంత్రి స్థాయిలో పనిచేసి వైసీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి సేవ చేస్తూ ఉన్నారు. ఆయన గతంలో పీఏసీ మెంబర్ గా ఉన్నారు. కానీ ఇపుడు ఆయన పేరు జాబితాలో లేదు. దాంతో ఆయన వయోభారంతో సైడ్ అయ్యారా లేక సైడ్ చేశారా అన్న చర్చ సాగుతోంది.అలాగే ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి సీనియర్ మోస్ట్ నేత అయిన మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు పేరు పీఏసీ లిస్ట్ లో లేకపోవడం కూడా అందరినీ విస్మయ పరుస్తోంది. ఆయనకు ఎందుకు ఈ పదవి ఇవ్వలేదు అని కూడా చర్చించుకుంటున్నారు. ధర్మాన పార్టీలో ఉన్నారా లేక లేరు అని అధినాయకత్వం ఫిక్స్ అయి ఆయనను పక్కన పెట్టేసిందా అన్నది కూడా అంతా చర్చిస్తున్నారు.ధర్మాన వంటి వారు పార్టీకి బలంగా ఉంటారు, ఆయన తనదైన మేధస్సుతో అనుభవంతో పార్టీకి మంచి సలహాలు ఇస్తారని అంటున్నారు. మరి ఆయనను ఎందుకు పక్కన పెట్టారు అన్నది కూడా అంతా ప్రశ్నించుకుంటున్నారు. వీరే కాదు ఇంకా చాలా మంది సీనియర్ నేతలు వైసీపీలో కనిపించడం లేదు ఎందుకు అన్న చర్చ సాగుతోంది.వైసీపీ పెద్దలకు ఒక దండం అనేసిందా లేక వారే వైసీపీలో ఇమడలేకపోతున్నారా అన్నది కూడా హాట్ డిస్కషన్ గా ఉంది. ఏది ఏమైనా వైసీపీలో కొత్తగా వేసిన పొలిటికల్ అడ్వైజర్ కమిటీలో సలహాలు ఇచ్చేవారు ఎవరు తీసుకునేది ఎవరు అన్న కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. చూడాలి మరి ఈ కొత్త మెంబర్స్ ఏ విధంగా ముందుకు సాగుతారో.

# జపాన్‌ను వెంటాడుతున్న జనాభా సంక్షోభం...

# రికార్డు స్థాయిలో క్షీణత




**జపాన్ :**జపాన్‌లో యువత కరువైపోతోందా? జనాభా రికార్డు స్థాయిలో పడిపోవడానికి కారణాలేంటి? ప్రభుత్వం ఎన్ని ప్రోత్సాహకాలు ఇచ్చినా యువత ఎందుకు పెళ్లిళ్లు, పిల్లల విషయంలో వెనకడుగు వేస్తోంది? ప్రపంచంలోనే అత్యల్ప జననాల రేటును నమోదు చేసిన జపాన్‌లోని ఈ సంక్షోభంపై పూర్తి వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.జపాన్‌లో 'యువశక్తి' విషయంలో సంక్షోభం కొనసాగుతోంది. ఆ దేశ జనాభా 2024 అక్టోబర్ నాటికి 120.3 మిలియన్లకు పడిపోయింది. 2023తో పోలిస్తే రికార్డు స్థాయిలో 8.98 లక్షల జనాభా తగ్గింది. ఇది జపాన్ చరిత్రలో ఎన్నడూ లేనంత పెద్ద జనాభా క్షీణతగా నిపుణులు చెబుతున్నారు.మరోవైపు జననాల రేటును పెంచేందుకు జపాన్ ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటిస్తోంది. ఆర్థిక సహాయం, శిశు సంరక్షణ సౌకర్యాలు వంటి అనేక చర్యలు తీసుకుంటోంది. అయినప్పటికీ, యువత మాత్రం వివిధ కారణాల వల్ల వివాహం మరియు పిల్లల విషయంలో ఆలస్యం చేస్తున్నారు. ఉద్యోగ భద్రత లేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు, కెరీర్‌పై దృష్టి పెట్టాలనే ఆలోచనలు, పిల్లల పెంపకం ఖర్చు భరించలేకపోవడం వంటి కారణాల వల్ల చాలా మంది యువత పెళ్లిళ్లు వాయిదా వేసుకుంటున్నారు లేదా పిల్లల్ని వద్దనుకుంటున్నారు.దీంతో ప్రపంచంలోనే జపాన్ అత్యల్ప బర్త్ రేట్‌ను నమోదు చేసింది. తక్కువ జననాలు మరియు ఎక్కువ మరణాల కారణంగా జనాభా సంఖ్య ఏటికేడు తగ్గిపోతోంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో జపాన్‌లో పనిచేసే యువత సంఖ్య బాగా తగ్గిపోయి ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. వృద్ధుల సంఖ్య పెరిగిపోవడం వల్ల సామాజిక భద్రతా వ్యవస్థపై కూడా ఒత్తిడి పెరుగుతోంది.జనాభా తగ్గుదల జపాన్‌కు ఒక పెద్ద సవాలుగా మారింది.

ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, యువత ఆలోచనల్లో మార్పు రాకపోతే ఈ సంక్షోభం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రభుత్వం మరిన్ని సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. యువతకు ఉద్యోగ భద్రత కల్పించడం, ఆర్థికంగా ఆదుకోవడం, పిల్లల పెంపకానికి సహాయం చేయడం వంటి చర్యలు తీసుకుంటే కొంతమేర ఫలితం ఉండొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# 1500 మంది బలి.. 113 ఏళ్ల నాటి భయానక కథ..

# టైటానిక్ మునిగిపోవడానికి కారణాలేంటి



**ఇంగ్లాండ్ :**ప్రపంచాన్ని కుదిపేసిన విషాద గాథ 113 ఏళ్ల క్రితం అట్లాంటిక్ మహాసముద్రంలో చోటుచేసుకున్న ఓ భయానక ప్రమాదం... చరిత్రలో అతిపెద్ద సముద్ర దుర్ఘటనగా నిలిచి పోయింది. 'ఎప్పటికీ మునగని ఓడ'గా పేరుగాంచిన టైటానిక్, తన తొలి ప్రయాణంలోనే మంచుకొండను ఢీకొని సముద్ర గర్భంలో కలిసిపోయింది. నిద్రలో ఉన్న వేలాది మంది ప్రయా ణికులకు అది తీరని శోకాన్ని మిగిల్చింది. ఏప్రిల్ 15, 1912న జరిగిన ఈ దుర్ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకుందాం.113 ఏళ్ల క్రితం, 1912 ఏప్రిల్ 15న ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో టైటానిక్ అనే భారీ ప్రయాణీకుల ఓడ మంచుకొండను ఢీకొట్టి మునిగిపోయింది. ఈ ప్రమాదంలో 1500 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. టైటానిక్ తన తొలి ప్రయాణాన్ని 1912 ఏప్రిల్ 10న ఇంగ్లాండ్‌లోని సౌతాంప్టన్ నుండి అమెరికాలోని న్యూయార్క్ నగరానికి ప్రారంభించింది.1912 ఏప్రిల్ 14వ తేదీ రాత్రి టైటానిక్ ఒక పెద్ద మంచుకొండను ఢీకొట్టింది. దీని కారణంగా ఓడలో పెద్ద రంధ్రాలు ఏర్పడ్డాయి, నీరు వేగంగా లోపలికి రావడం మొదలైంది. దాదాపు 2 గంటల 40 నిమిషాల తర్వాత, 1912 ఏప్రిల్ 15వ తేదీ ఉదయం 2:20 గంటలకు టైటానిక్ పూర్తిగా సముద్రంలో మునిగిపోయింది. నేడు, ఏప్రిల్ 15న ఈ విషాదానికి 113 ఏళ్లు పూర్తయ్యాయి.1517 మంది దుర్మరణంటైటానిక్ ఓడను 'అజేయమైనది'గా భావించారు. కానీ ప్రపంచంలోనే అతిపెద్దదైన ఈ బ్రిటిష్ ఓడ అట్లాంటిక్ మహాసముద్రంలో 14 ఏప్రిల్ నాడు మునిగిపోయింది. ఈ దుర్ఘటనలో దాదాపు 1517 మంది మరణించారు. ఇది చరిత్రలో అత్యంత ఘోరమైన సముద్ర ప్రమాదాలలో ఒకటిగా నిలిచింది. ఈ ఓడ ఎప్పటికీ మునగదని చాలామంది నమ్మారు. కానీ విధి మరోలా తలచింది.టైటానిక్ పరిమాణంఐర్లాండ్‌లోని బెల్‌ఫాస్ట్‌కు చెందిన హార్లాండ్ అండ్ వూల్ఫ్ అనే సంస్థ ఈ ఓడను నిర్మించింది. దీని పొడవు 269 మీటర్లు, వెడల్పు 28 మీటర్లు మరియు ఎత్తు 53 మీటర్లు. ఈ ఓడలో మూడు ఇంజన్లు ఉండేవి. వాటిని నడపడానికి రోజుకు 600 టన్నుల బొగ్గును ఉపయోగించేవారు. ఆ కాలంలో ఈ ఓడను నిర్మిం చడానికి 1.5 మిలియన్ పౌండ్లు ఖర్చు అయింది. దీని నిర్మా ణం కోసం మూడు సంవత్సరాలు పట్టింది. ఈ ఓడలో ఒకేసారి 3300 మంది ప్రయాణించగలరు.మొదటి ప్రయా ణంలో సుమారు 1300 మంది ప్రయాణికులు, 900 మంది సిబ్బంది ఉన్నారు. ఆ సమయంలో టిక్కెట్ల ధరలు చాలా ఎక్కు వగా ఉండేవి. మొదటి తరగతి టిక్కెట్టు ధర 30 పౌండ్లు, రెం డవ తరగతి టిక్కెట్టు ధర 13 పౌండ్లు, మూడవ తరగతి టిక్కెట్టు ధర 7 పౌండ్లు.ఎక్కడ లభించింది శిథిలాలు?

టైటానిక్ ఓడ శిథిలాలు 1985లో అట్లాంటిక్ మహాసముద్రంలో 2600 అడుగుల లోతులో కనుగొన్నారు. ఈ పనిని అమెరికా, ఫ్రాన్స్ సంయుక్తంగా చేశాయి. ఇందులో యూఎస్ నేవీ కీలక పాత్ర పోషించింది. శిథిలాలు కనుగొనబడిన ప్రాంతం కెనడాలోని సెయింట్ జాన్స్కు దక్షిణంగా 700 కిలోమీటర్ల దూరంలో, అమెరికాలోని హాలిఫాక్స్కు 595 కిలోమీటర్ల ఆగ్నేయంలో ఉంది. టైటానిక్ రెండు ముక్కలుగా విరిగిపోయి.. ఒకదానికొకటి 800 మీటర్ల దూరంలో ఉన్నాయి.శిథిలాలు చూడటానికి వెళ్లిన వారి మృతిఆధునిక చరిత్రలో అత్యంత విషాదకరమైన సంఘటనలలో ఇది ఒకటి. ఈ దుర్ఘటన అనేక కథలు, సినిమాలు, సంగీతానికి ప్రేరణగా నిలిచింది. నేటికీ ఈ ఓడ అనేక శిథిలాలు సముద్ర గర్భంలో ఉన్నాయి. ఇటీవల, అమెరికన్ సంస్థ ఓషన్ గేట్ టైటానిక్ టూరిజంను ప్రారంభించింది.

# ఆరంతస్తుల భవనం గోడ మనిషి పై పడితే



**ఢిల్లీ :**క్రమబద్ధీకరణ లేని నిర్మాణాలు కలిగించే ప్రమాదాలు, మిగిల్చే విషాదాలు గురించిన చర్చ తాజాగా దేశ రాజధానిలో జరిగిన ఘటన మరోసారి పెద్ద ఎత్తున తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా.. ఇటీవల ఢిల్లీలో దుమ్ము తుఫాను సమయంలో ఓ ఆరంతస్తుల భవనానికి సంబంధించిన గోడ పై నుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటనకు సంబంధించి అవును... శుక్రవారం దేశ రాజధానిని దుమ్ము తుఫాను చుట్టుముట్టిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో స్థానిక మధు విహార్ లో గోడ కూలిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందగా.. ఇద్దరు గాయపడ్డారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. తాజాగా వెలుగులోకి వచ్చిన వీడియోలో.. నడుచుకుంటూ వెళ్తోన్న ఓ వ్యక్తిపై ఉన్నపలంగా శిథిలాలు పడిపోయాయి. దీంతో.. అతడు నెలపై పడిపోవడం కనిపించింది.ఈ సందర్భంగా స్పందించిన తూర్పు ఢిల్లీ ఏడీసీపీ వినీత్ కుమార్... రాత్రి 7 గంటల ప్రాంతంలో తమకు పీసీఆర్ కాల్ వచ్చిందని.. తాము ఘటనా స్థలానికి చేరుకున్నప్పుడు ఆరంతస్తుల భవనం నిర్మాణం జరుగుతోందని.. ఆ భవనం గోడ కూలిపోయిందని తెలిసిందని అన్నారు. ఈ ఘటనలో ఒకరు మరణించగా.. ఇద్దరు గాయపడ్డారని.. ఆ ఇద్దరినీ స్థానిక ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.మరోపక్క కరోల్ బాగ్ లో దుమ్ము తుఫాను కారణంగా బాల్కనీ కూలి 13 ఏళ్ల బాలుడు గాయపడ్డాడు. ఈ సందర్భంగా స్పందించిన పోలీసులు.. నిర్మాణంలో ఉన్న నాలుగు అంతస్తుల భవనంలోని మూడవ అంతస్తులోని బాల్కనీ బలమైన గాలుల కారణంగా కూలిపోయిందని.. ఇటీవలే ఈ నిర్మాణం పూర్తయ్యిందని.. ఆ సమయంలో ప్రమాదవశాత్తు అటుగా వెళ్తున్న బాలుడిపై పడిందని తెలిపారు.కాగా... శుక్రవారం ఢిల్లీలో బలమైన దుమ్ము తుఫాను, ఇద్దురుగాలులు, వర్షం కుదిపేశాయి! దీని కారణంగా ఢిల్లీ-ఎన్.సీ.పీ.ఆర్.లోని అనేక ప్రాంతాల్లో చెట్లు నేలకూలాయి. పలు విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ సమయంలో సాయంత్రం వేళ దేశ రాజధానిలో అకస్మాత్తుగా మార్పు కనిపించి.. టెంపరేచర్ 10 డిగ్రీల సెల్సియస్ తగ్గిందని వాతావరణ కార్యాలయం తెలిపింది.

# 26/11 అటాక్ ఉగ్రవాది పగలబడి ఎందుకు నవ్వాడో తెలుసా




**పాకిస్థాన్ :**జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్.ఐ.ఏ) సంస్థ ప్రధాన కార్యాలయంలోని అత్యంత భద్రతా గదిలో తహావూర్ రాణాను అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఈ సమయంలో లష్కరే తోయిబా కోసం నిఘా నిర్వహించిన పాకిస్థాన్ - అమెరికన్ డెవిడ్ హెడ్లీ 26/11 ముంబై ఉగ్రవాద కుట్ర గురించి తనకు వివరిం చినప్పుడు తాను ఎలా స్పందించింది స్వయంగా యూఎస్ కోర్టుకు చెప్పిన విషయం తెరపైకి వచ్చింది.అవును... 2008 మే నెలలో ముంబై నౌకాశ్రయం చుట్టూ బోట్ ట్రిప్ ను పూర్తి చేసుకున్న అనంతరం రాణాకు హెడ్లీ ఫోన్ చేశాడు. ఈ సందర్భంగా... తాజ్ మహల్ ప్యాలెస్ హొటల్ లో దాడిచేసేవారు బోట్ లో వచ్చి ల్యాండ్ కావొచ్చని హెడ్లీ తనకు చెప్పినప్పుడు, ప్లాన్ నమూనాను వివరించినప్పుడు తాను నవ్వానని రాణా యూఎస్ కోర్టులో స్వయంగా వెల్లడించారు! ఈ విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది.వాస్తవానికి ముంబై అటాక్ మిషన్ కోసం రాణానే కవర్ స్టోరీ సృష్టించేందుకు అతడిని తన ఇమిగ్రేషన్ వ్యాపార సంస్థ రీజనల్ మేనేజర్ గా హెడ్లీ చూపించాడు. ఈ సమయంలో అతడిని ముంబైకి పంపించేందుకు తన సంస్థలోని ఓ వ్యక్తిని నియమించి, అతడి వివరాలను దాచిపెట్టాడు. ప్రస్తుతం అతడు కూడా ఎన్.ఐ.ఏ. రాడార్ లో ఉన్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో... ముంబై దాడుల వరకూ సుమారు ఐదు సార్లు ఉగ్ర క్యాంపులకు హెడ్లీ హాజరైనట్లు కోర్టులో అంగీకరించాడు. ఆ సమయంలోనే.. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు ముంబైలో ఇమ్మిగ్రేషన్ ఆఫీస్ తెరవాలని హెడ్లీకి ఇద్దరు లష్కరే ఉగ్రవాదులు సూచించారు. ఇదే విషయాన్ని తర్వాత రాణాకు హెడ్లీ చెప్పాడు. ఆ తర్వాతే ముంబైలో ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్ ఆఫీసును తెరిచేందుకు రాణా అంగీకరించాడని యూఎస్ దర్యాప్తులో వెల్లడైంది!కాగా... ఎన్.ఐ.ఏ. 18 రోజుల పాటు జరిపే విచారణలో ఉగ్రవాద దాడుల్లో పాకిస్థాన్ జాతీయులు ఇలియాస్ కశ్మీరీ, అబ్దుర్ రెహమాన్ పాత్ర గురించి కూడా తెలుసుకునే అవకాశం ఉందని అంటున్నారు. ఇదే సమయంలో.. కీలక కుట్రదారులు జకీర్ రెహమాన్ లఖ్వీ, సాజిద్ మజీద్ మీర్ పాత్రపైనా అతడిని ప్రశ్నించే అవకాశం ఉంది.

# హైదరాబాద్ లో దారుణం... డెడ్ బాడీ పై డ్యాన్స్




**హైదరాబాద్ :**చాలా మంది మనుషుల్లో మానవత్వం పాళ్లు రోజు రోజుకీ తగ్గిపోయి రాక్షసత్వం తాలూకు లక్షణాలు పెరిగిపోతున్నాయనే చర్చ ఇటీవల బలంగా వినిపిస్తోన్న సంగతి తెలిసిందే! పైగా మనిషిని చంపడం అనేది అత్యంత సాధారణ విషయంలో మారిపోయినట్లుగా ఇటీవల వెలుగు చూస్తోన్న పలు ఘటనలు చెబుతున్న పరిస్థితి! ఈ సమయంలో హైదరాబాద్ లో ఓ దారుణం వెలుగుచూసింది.అవును... హైదరాబాద్ లోని కుషాయిగూడలో ఓ దారుణం వెలుగుచూసింది. ఓ యువకుడు అత్యంత కిరాతకానికి పాల్పడ్డాడని అంటున్నారు. ఇందులో భాగంగా.. ఓ వృద్ధురాలిని చంపి, అనంతరం ఆమె మృతదేహంపై చిందులేశాడు! ఆ సమయంలో సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. ఆ వీడియోను మిత్రులందరికీ షేర్ చేశాడు. అనంతరం రాష్ట్రం విడిచి పారిపోయినట్లు చెబుతున్నారు.వివరాల్లోకి వెళ్తే... హైదరాబాద్ కుషాయిగుడాలో కమలాదేవి (70) అనే వృద్ధురాలు నివాసం ఉంటోంది. ఆమెకు చెందిన షాపును ఓ యువకుడికి అద్దెకు ఇచ్చింది! ఈ క్రమంలో ఇటీవల రెంటు విషయంలో సదరు యువకుడిని వృద్ధురాలు మందలించినట్లు చెబుతున్నారు. దీంతో.. ఆమెపై కక్ష పెంచుకున్న యువకుడు.. ఆమెను కడతేర్చాలని భావించాడు! సరైన సమయం కోసం ఎదురుచూశాడు!ఈ క్రమంలో ఈ నెల 11న ఒంటరిగా ఉన్న వృద్ధురాలిపై దాడి చేసిన యువకుడు, ఆమెను ఉరివేసి హత్య చేశాడని తెలుస్తోంది! అనంతరం ఆమె ఇంటికి తాళం వేసి అక్కడ నుంచి పారిపోయాడు. ఈ నేపథ్యంలో ఇటీవల ఇంట్లోంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ సమయంలో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపించారు.మరోవైపు.. మృతదేహంపై డ్యాన్స్ చేస్తున్న నిందితుడి వీడియో మిత్రులకు పంపించగా.. అది బెంగళూరు ప్రాంతంలో వైరల్ అయినట్లు పోలీసులు గుర్తించారని తెలుస్తోంది. దీంతో.. అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు! ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# మీరు పోయారు.. మాకు ఎసరెందుకు భూమనకు సెగ



**తిరుపతి:**వైసీపీ కీలక నాయకుడు, తిరుమల తిరుపతి బోర్డు మాజీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపట్ల తిరుపతి, తిరుమ లలో పనిచేసే ఉద్యోగులు నిప్పులు చెరుగుతున్నారు. "మీరు పోయారు.. మాకెందుకు ఎసరు పెడుతు న్నారు? " అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. రోడ్డెక్కారు. అంతేకాదు.. మీలా మేం.. సంపాయించుకోలేదని.. నెల జీతాలతో బతుకులు, కుటుంబాలను వెళ్లదీస్తు_న్నా మని.. అలాంటి తమ పొట్ట కొట్టొద్దని చెబుతున్నారు. రాజకీయాలలోకి తమను లాగొద్దని కూడా .. వేడుకుంటున్నారు.గత నాలుగు రోజులుగా.. తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని గోశాల వ్యవ హారం.. వివాదంగా మారింది. గత మూడు మాసాల్లో ఇక్కడ వంద గోవులు మృతి చెందాయని మాజీ చైర్మన్, వైసీపీ నాయకుడు భూమన విమర్శలు గుప్పించి.. వివాదానికి తెరదీశారు. అయితే.. దీనిపై స్పందించిన ప్రస్తుతం బోర్డు చైర్మన్ నాయుడు.. ఆధారాలు ఉంటే చూపించాలని సవాల్ రువ్వారు. ఇక, టీటీడీ ఈవో కూడా.. ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతీయద్దని సూచించారు.దీనికి కౌంటర్‌గా భూమన వ్యాఖ్యలు చేస్తూ.. నోరు జారారు. తిరుమలలో ఏం జరుగుతోందో.. అంతా తమకు తెలుసునని.. అన్నారు. అంతేకాదు.. సుమారు 2 వేల మంది ఉద్యోగులు అన్ని విషయాలు తమకు చేర వేస్తున్నారని బాంబు పేల్చారు.టీటీడీలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో 2 వేల మంది మావారే అని భూమన అన్నారు. టీటీడీలో జరిగే పరిణామాలపై వారు ఎప్పటికప్పుడు తమకు సమాచారం ఇస్తూనే ఉంటారని చెప్పారు.ఈ వ్యాఖ్యలే ఇప్పుడు ఆ ఉద్యోగుల కొంప ముంచే అవకాశాన్ని కల్పించాయి. ప్రస్తుతం తిరుమలలో కాం ట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే ఎక్కువగా ఉన్నారు. వీరికి ఉద్యోగ భద్రతలేదు. రమ్మంటే రావాలి.. పొమ్మంటే పోవాలి. ఇలాంటి సమయంలో వారంతా వైసీపీ వారేనని భూమన బాంబు పేల్చడంతో వారి భవితవ్యం ఇరకాటంలో పడింది. ఏ వ్యవస్థ అయినా.. సంస్థ అయినా.. ప్రత్యర్థులకు సమాచారం అందించే ఉద్యోగులను భరించదు. సో.. ఈ నేపథ్యంలో టీటీడీ వారిని పక్కన పెట్టే అవకాశం ఉంది. దీంతో సదరు ఉద్యోగులు గుర్తించి..చెరుగుతున్నారు.

# ఇద్దరు తెలంగాణ వాసులను దారుణంగా నరికి చంపిన పాకిస్తానీ..




**నిర్మల్ జిల్లా :**మత విద్వేషం కారణంగా తెలంగాణకు చెందిన ఇద్దరు వ్యక్తులను పాకిస్తాన్ కి చెందిన ఓ వ్యక్తి దారుణంగా నరికి చంపాడు. ఈ ఘటనలో మరో ఇద్దరు సైతం గాయపడినట్లు సమాచారం. ఈ హృదయ విదారకర ఘటన దుబాయ్ లో చోటు చేసుకుంది. గత శుక్రవారం ఈ ఘటన జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే..నిర్మల్ జిల్లా సోన్ మండలానికి చెందిన ప్రేమ్ సాగర్ (40), నిజామాబాద్ జిల్లాకు చెందిన శ్రీనివాస్ ఉన్నారు. వీరిద్దరూ దుబాయ్‌లోని మోడ్రన్ బేకరీలో పనిచేస్తున్నారు. ప్రేమ సాగర్ జీవనోపాధి కోసం గత ఆరు సంవత్సరాలుగా బేకరీలో పని చేస్తున్నాడు. ఏడాదిన్నర క్రితం స్వదేశానికి వచ్చిన ఆయన తిరిగి ఉద్యోగం కోసం మళ్లీ దుబాయ్ వెళ్లారు. అయితే అదే బేకరీలో పని చేస్తున్న పాకిస్తానీ వ్యక్తి.. వారిపై కత్తితో దాడి చేసి హత్య చేశాడు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విమానంలో మల్లారెడ్డి కోడలు చేసిన పనికి అందరూ ఫిదా



**ఇండిగో:** బీఆర్ఎస్ నాయకుడు మాజీ మంత్రి మల్లారెడ్డి.. ఆయన గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పాలమ్మినా, పూలమ్మినా అంటూ తాను స్వయంకృషితో ఎదిగానని తన గురించి చెప్పుకునే మల్లారెడ్డి రూటే సపరేటు. ఇక మల్లారెడ్డి మాత్రమే కాదు మల్లారెడ్డి కోడలు డాక్టర్ ప్రీతి రెడ్డి కూడా అంతే స్పెషల్. కాలేజీలో పిల్లలతో కలిసి స్టెప్పులేసినా, సేవ చేసిన ఆమెది ఒక విభిన్నమైన శైలి. మల్లారెడ్డి కోడలు మానవత్వంతాజాగా ఢిల్లీ నుండి హైదరాబాద్ వస్తున్న విమానంలో ఆమె చూపించిన మానవత్వం ఇప్పుడు ప్రతి ఒక్కరి మన్ననలను పొందుతుంది. ఇంతకీ మల్లారెడ్డి కోడలు డాక్టర్ ప్రీతి రెడ్డి ఏం చేశారంటే.. ఢిల్లీ నుండి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానంలో ప్రయాణిస్తున్న 74 ఏళ్ల వృద్ధుడు ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఒక్కసారిగా అతని మూర్ఛకు గురికావడంతో, అతని నోటి నుండి నురగలు రావడంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. అదే విమానంలో ప్రయాణం చేస్తున్న మల్లారెడ్డి కోడలు ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ప్రీతి రెడ్డి వృద్ధుని వద్దకు చేరుకొని అతని పల్స్ చెక్ చేశారు. బీపీ బాగా తగ్గిపోయిందని గుర్తించిన ఆమె ఏమాత్రం ఆలస్యం చేయకుండా సిపిఆర్ చేశారు. డాక్టర్ ప్రీతి రెడ్డి తక్షణం స్పందించి చేసిన పనితో వృద్ధుడు కోలుకున్నాడు. ప్రాథమికంగా ప్రమాదం తప్పడంతో విమానంలో ఉన్న వారంతా ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ప్రీతిరెడ్డి మానవత్వాన్ని ప్రశంసించిన ప్రయాణికులుఇక హైదరాబాదులో విమానాశ్రయంలో విమానం ల్యాండ్ అయిన తర్వాత ఎయిర్పోర్ట్ సిబ్బంది వృద్ధుడిని మరింత మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. విమానంలో సరైన సమయానికి స్పందించి, వృద్ధుడి ప్రాణాలను కాపాడిన డాక్టర్ ప్రీతి రెడ్డి పట్ల పట్ల విమానంలో ప్రయాణం చేసిన మిగిలిన వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆమె మానవతా హృదయాన్ని పలువురు ప్రశంసించారు.

విమాన సిబ్బంది కూడా ఆమె చూపిన చొరవను ప్రశంసించి కృతజ్ఞతలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో మల్లారెడ్డి కోడలు చేసిన పని ఒక వృద్ధుడి ప్రాణాలను కాపాడడం మాత్రమే కాకుండా, ఆమెలోని మానవత్వానికి అద్దం పట్టింది.

# అన్ని పార్టీలు తిరిగొచ్చి మాకు మంత్రి పదవి కావాలంటున్నాడు.. ఎమ్మెల్యే సంచలనం



**పెద్దపల్లి :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు మరోసారి బయటపడ్డాయి. సొంత పార్టీ ఎమ్మెల్యేపైనే తోటి ఎమ్మెల్యే విమర్శలు చేయడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సొంత పార్టీ ఎమ్మెల్యే వివేక్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేసిన విమర్శలు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. వివేక్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే, ప్రతిపక్ష పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వివేక్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ప్రేమ్ సాగర్ రావు ఆరోపించారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వివేక్ పై పార్టీ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సభలో డిప్యూటీ సీఎం భట్టి సాక్షిగా ఎమ్మెల్యే వివేక్, ఎంపీ వినోద్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు. మంత్రి పదవి విషయంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. అధిష్ఠానం తనకు అన్యాయం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అన్ని పార్టీలు తిరిగొచ్చిన నేతలు నేడు మంత్రి కావాలని చూస్తున్నారని వివేక్‌ను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పరోక్షంగా కామెంట్ చేశారు. సొంత పార్టీలోని ఎమ్మెల్యే పై సొంత పార్టీ ఎమ్మెల్యే విమర్శలు చేయడం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది.

ఈ విమర్శలపై ఎమ్మెల్యే వివేక్ స్పందించారు. మా కుటుంబంపై పరోక్షంగా విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. గత ఎన్నికల్లో కాకా కుటుంబం ద్వారానే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తన ఇంటికొచ్చి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తేనే కాంగ్రెస్ పార్టీలో చేరాను. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఇప్పటివరకు కాకా కుటుంబం నుంచే ఎంపీలుగా గెలిచి సత్తా చాటామని ఆయన గుర్తు చేశారు. మంత్రి పదవి కావాలని తాను ఎప్పుడు ఎవర్నీ ఆడగలేదని ఎమ్మెల్యే వివేక్ తెలిపారు.

# ఏపీలో మత్స్యకారుల ఖాతాల్లో 20 వేలు డేట్ ఫిక్స్



**అమరావతి:** ఏపీలో మత్స్యకారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇవాళ అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో జరిగిన కేబినెట్ భేటీలో ప్రభుత్వం మత్స్యకారులకు వేసవిలో చేపల వేట సందర్భంగా ఇచ్చే పరిహారంపై చర్చించింది. ఈ పరిహారం ఎప్పుడు విడుదల చేయాలన్న దానిపై కీలక నిర్ణయం తీసుకుంది. అలాగే మత్స్యకా రులకు సీఎం చంద్రబాబు స్వయంగా ఈ పరిహారం ఇంటికి వెళ్లి ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. ఏపీలోని తూర్పు తీర ప్రాంతంలో చేపల వేట నిన్న అర్ధరాత్రి నంచి అమల్లోకి వచ్చింది. అర్ధరాత్రి నుంచి 61రోజుల పాటు ఈ నిషేధం అమల్లో ఉంటుంది. అంటే జూన్ 15వరకు ఇది కొనసాగనుంది. ఇందుకోసం అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. మత్స్యసంపద వృద్ధి చెందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా రెండు నెలలపాటు సముద్రంలో చేపల వేటను నిషేధిస్తున్నాయి. మత్స్యకారులు నిబంధనలు ఉల్లంఘించి వేట చేస్తే కేసులు నమోదు చేస్తామని మత్స్యశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. చేపల వేటపై నిషేధం అమల్లో ఉన్న సమయంలో మరబోట్లు, ఇంజిన్ బూట్లతో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకూడదని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకుంటారు. అయితే ఇలా నిషేధం విధించడం వల్ల ఉపాధి కోల్పోతున్న మత్స్యకారుల కోసం కొన్నేళ్లుగా ప్రభుత్వాలు పరిహారం చెల్లిస్తున్నాయి. వేసవిలో ఇలా వేటపై నిషేధం ఉన్న సమయంలో ఒక్కో మత్స్యకారుడికి రూ.20 వేల చొప్పున పరిహారం చెల్లిస్తారు. దీంతో ఈ ఏడాది కూడా ప్రభుత్వం ఈ నెల 26న మత్స్యకారులకు రూ.20 వేల చొప్పున పరిహారం చెల్లించాలని కేబినెట్ లో నిర్ణయించారు. 26న సీఎం చంద్రబాబు స్వయంగా రాష్ట్రంలో ఏదో ఒక మత్స్యకార గ్రామానికి వెళ్లి ఈ పరిహారం స్వయంగా చెల్లిస్తారని ఇవాళ కేబినెట్ భేటీ అనంతరం రెవెన్యూ మంత్రి వెల్లడించారు.

# వైజాగ్ టూ విజయవాడ వయా హైదరాబాద్ గంటా శ్రీనివాస్ షాకింగ్ ప్రయాణం



**విశాఖ :** దుగా విజయవాడ చేరుకోవాల్సి వచ్చింది. దీంతో సీనియర్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ తన అసంతృప్తిని ట్వీట్ చేశారు. అంతే కాదు కేంద్ర పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు, సీఎం చంద్రబాబు జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు ఆయన విమాన టికెట్లు కూడా ఫొటో తీసి ట్వీట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని అమరావతి చేరాలంటే తెలంగాణ రాజధాని హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి రావడం బాధాకరం అంటూ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ ట్వీట్ చేశారు. ఉదయం 8 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టు వచ్చిన తాను విమానంలో హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు చేరి అక్కడినుంచి విజయవాడ విమానం క్యాచ్ చేసి గన్నవరం ఎయిర్ పోర్టులో దిగేసరికి మధ్యాహ్నం 1 గంట అయ్యిందని గంటా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని అమరావతి చేరాలంటే తెలంగాణ రాజధాని హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి చెప్పుకొచ్చారు.

# అమెరికాకు 2వేల కంటైనర్ల రొయ్యలు



**అమెరికా:** ఆంధ్రప్రదేశ్ రొయ్య మళ్లీ అమెరికాకు ఎగుమతి అయ్యేందుకు సిద్ధమవుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పెంచిన సుంకాలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడంతో వందల కంటైనర్ల రొయ్య సముద్ర మార్గాన బయలుదేరేందుకు సిద్ధంగా ఉంది. దీంతో రాష్ట్రంలోని శీతల గోదాముల్లో నిల్వలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. సుమారు 30 వేల నుంచి 40 వేల టన్నుల రొయ్యలు (3 వేల నుంచి 4 వేల కంటెయినర్ల వరకు) ఎగుమతికి సిద్ధంగా ఉన్నాయని అంచనా. టారిఫ్‌ల వాయిదా ప్రకటనతో రొయ్యల కొనుగోలులో కొంత పురోగతి కనిపించింది. సోమవారం ఉదయంతో పోలిస్తే మధ్యాహ్నం నుంచి ధరల్లో స్వల్ప పెరుగుదల నమోదైంది. 30 కౌంట్ రొయ్య ధర ఉదయం కిలోకు రూ.420 ఉండగా, మధ్యాహ్నం తర్వాత రూ.10 పెరిగి రూ.430కి చేరింది. అలాగే, 25 కౌంట్ రొయ్య ధర రూ.470 నుంచి రూ.500కి పెరిగింది. చిన్న కౌంట్ రొయ్యలకు కూడా కిలోకు రూ.5 నుంచి రూ.10 వరకు ధర పెరిగింది. అయితే, టారిఫ్‌ల ప్రకటనకు ముందున్న ధరలు మాత్రం రైతులకు దక్కడం లేదు. 100 కౌంట్ రొయ్య గతంలో కిలోకు రూ.240 ఉండగా, ప్రస్తుతం రూ.220 నుంచి రూ.230 వరకు మాత్రమే లభిస్తోంది. 30 కౌంట్ రొయ్య ధరలో మరింత వ్యత్యాసం ఉంది. టారిఫ్‌ల ప్రకటనకు ముందు కిలో రూ.470 వరకు పలికిన ఈ రకం రొయ్య ప్రస్తుతం రూ.420 నుంచి రూ.430 మధ్య పలుకుతోంది. దీంతో రైతులు ధరలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.-ధరలపై తేలని నిర్ణయం రొయ్యల ధరలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆక్వా సలహా కమిటీ సమావేశం సోమవారం జూమ్ ద్వారా జరిగింది. ఈ సమావేశంలో అప్పడా వైస్ ఛైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, ఎగుమతిదారులు .. రైతు ప్రతినిధులు పాల్గొన్నారు. రొయ్యలకు ధర పెంచాలని రైతులు కోరగా, ఇప్పుడే ధరలు నిర్ణయించలేమని ఎగుమతి వ్యాపారులు స్పష్టం చేశారు. ఉత్పత్తిలో 70% ట్రేడర్ల ద్వారానే కొనుగోలు జరుగుతోందని వారు వివరించారు. అయితే ట్రేడర్లు కొనుగోలు చేసినా చివరకు రొయ్యలు వ్యాపారులకే చేరుతాయని రైతులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. వ్యాపారులు నిర్ణయించిన ధరలకే ట్రేడర్లు కూడా కొంటారని, కాబట్టి ప్రతి 15 రోజులకోసారి ధరలు ప్రకటించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై వాడివేడిగా చర్చలు జరిగాయి. మిగిలిన వ్యాపారులతో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని, ఇప్పుడే ధరలు వెల్లడించలేమని ఎగుమతిదారుల సంఘ ప్రతినిధులు తెగేసి చెప్పడంతో సమావేశం అర్ధాంతరంగా ముగిసింది. ఈ అంశంపై మంగళవారం మరోసారి సమావేశం జరగనుంది. టారిఫ్‌ల వాయిదా ఎగుమతులకు ఊతమిచ్చినప్పటికీ, రైతులు మాత్రం ఆశించిన ధరలు లభించకపోవడంతో నిరాశలో ఉన్నారు. రాబోయే సమావేశంలోనైనా ధరలపై స్పష్టమైన హామీ లభిస్తుందో లేదో చూడాల్సి ఉంది.

# తెలుగువారిని దారుణంగా చంపిన పాకిస్థానీ.. దుబాయ్ లో ఏమి జరిగింది



**దుబాయ్ :** విదేశాల్లో విద్యనభ్యసిస్తూ, ఉద్యోగాలు చేస్తుకుంటూ ఉన్న భారతీయులు మృత్యువాత పడుతున్న ఘటనలు ఇటీవల తరచూ తెరపైకి వస్తోన్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో అగ్రరా జ్యంలో ఇటీవల ఎక్కువ ఘటనలు జరిగినట్లు కథనాలు రాగా.. తాజాగా దుబాయ్ లో ఓ ఘోరం జరిగిపోయింది! అక్కడ ఇద్దరు తెలుగువారిని ఓ పాకిస్థానీ కరంగా హత్య చేశారు!అవును... విదేశాల్లో వివిధ కారణాలతో మృత్యువాతపడుతున్న భారతీయుల జాబితాలో తాజాగా మరో ఇద్దరు తెలుగువారు చేరిన విషాద ఘటన దుబాయ్ లో చోటు చేసుకుంది. ఇందులో భాగంగా... దుబాయ్ లో తెలంగాణకు చెందిన ఇద్దరు వ్యక్తులను పాకిస్థాన్ కు చెందిన ఓ వ్యక్తి ఘోరంగా హత్య చేశాడు. ఈ ఘటన కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత శుక్రవారం ఇద్దరు తెలుగువారిని పాకిస్థాన్ పౌరుడు అతి కిరాతకంగా నరికి చంపాడు. నిర్మల్ జిల్లాకు చెందిన ప్రేమ్ సాగర్, నిజామాబాద్ జిల్లాకు చెందిన శ్రీనివాస్ లు దుబాయ్ లోని ఓ ఫేమస్ బేకరీలో పనిచేస్తున్నారు. అదే బేకరీలో పాకిస్థాన్ కు చెందిన పౌరుడు పని చేస్తున్నాడు. ఈ సమయంలో అతడు తీవ్ర ఒత్తిడికి గురైనట్లు చెబుతున్నారు. ఆ పని ఒత్తిడితోపాటు మత విద్వేషంతోనే వీరిద్దరినీ అతడు కత్తితో దారుణంగా నరికి చంపాడని తెలు స్తోంది. ఈ దాడిలో మృతులతో పాటు మరో ఇద్దరు తెలు గు వారు గాయపడినట్లు సమాచారం. ఈ దాడి అనంతరం సదరు పాకిస్థానీ.. మతపరమైన నినాదాలు చేశాడని తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది .అయితే... ఇంత దారుణ ఘటన జరిగినప్పటికీ దీనికి సంబ oధించి ఎలాంటి సమాచారం బయటకు రాకుండా బేకరీ యాజ మాన్యం జాగ్రత్త పడుతోందని అంటున్నారు.కాగా... తెలం గాణ నుంచి వలస వెళ్లిన కార్మికులు.. ముఖ్యంగా కువైట్, సౌదీ అరే బియా, దుబాయ్, ఒమన్, ఖతార్ వంటి గల్ఫ్ దేశాలలో ఎదు ర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నాన్ రెసిడెంట్ ఇండియా సలహా కమిటీని ఏర్పాటు చేసింది.

# వేలానికి గోల్కొండ నీలి వజ్రంబీ దీని చరిత్ర విలువ తెలిస్తే మైండ్ బ్లాంక్ అవ్వాల్సిందే



**హైదరాబాద్ :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రాచరిక వారసత్వ సంపద అయిన గోల్కొండ నీలి వజ్రం వేలానికి రాబోతుంది. ఒకప్పుడు ఇండోర్, బరోడా మహారాజుల వద్ద ఉన్న ఈ వజ్రం మే 14వ తేదీన జెనీవాలో జరిగే క్రిస్టీన్ మ్యాగ్నిఫిసెంట్ జ్యువెల్స్ సేల్ లో వేలానికి రానుంది. ప్రపంచంలోనే అరుదైన నీలి వజ్రాలలో ఒకటిరాచరిక వారసత్వంతో పాటు అసాధారణమైన రంగు, పరిమాణంతో ది గోల్కొండ బ్లూ డైమండ్ ప్రపంచంలోనే అరుదైన నీలి వజ్రాలలో ఒకటిగా నిలిచిందని చెబుతారు. అటువంటి అరుదైన అపురూపమైన వజ్రాన్ని వేలం వేయడానికి సిద్ధం చేసినట్టు క్రిస్టీన్ ఇంటర్నేషనల్ జ్యువెలరీ హెడ్ రాహుల్ కడాకియా చెబుతున్నారు. ఎన్నో ప్రత్యేకతలు ఉన్న అరుదైన ఈ వజ్రం దాదాపు 300 కోట్ల నుంచి 430 కోట్ల రూపాయల వరకు ఉంటుందని భావిస్తున్నారు. 23.24 క్యారెట్ల ఈ అరుదైన వజ్రానికి 259 సంవత్సరాల చరిత్ర ఉందని చెబుతున్నారు. మొదట ఈ నీలి వజ్రం ఇండోర్ రాజవంశం యొక్క గొప్పతనానికి చిహ్నంగా ఉండేదని చెబుతున్నారు. పూర్వం ఇండోర్ ను పాలించిన మహారాజ యశ్వంతరావు హొల్కర్ 2 దగ్గర ఈ వజ్రం ఉండేదని, 1923లో మహారాజా తండ్రి బ్రాస్లెట్ లో పెట్టించారని చెబుతున్నారు. ఇండోర్ మహారాజుల నుండి బరోడా మహారాజుల వద్దకుఆ తర్వాత మళ్లీ ఆభరణాలను రీ డిజైన్ చేసిన సమయంలో ఈ వజ్రాన్ని ఇండోర్ పియర్ వజ్రాలతో చేసిన నెక్లెస్ లో అమర్చారని చెబుతున్నారు. 1947లో న్యూయార్క్ ఆభరణాల వ్యాపారి హ్యారీ విన్స్టన్ దీనిని కొనుగోలు చేశారని, ఆ తర్వాత ఇది బరోడా మహారాజు వద్దకు చేరిందని చెబుతున్నారు. చివరిగా ఒక ప్రైవేట్ సంస్థ ఈ వజ్రాన్ని సొంతం చేసుకుందని సమాచారం. వేలానికి వచ్చిన అరుదైన వజ్రంఎంతో విలువైన అరుదైన ఈ వజ్రం వేలానికి రావడం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఇక ఈ వజ్రానికి సంబంధించి ఫ్రెంచ్ చిత్రకారుడు బెర్నార్డ్ బౌ టెట్ డి మోన్వెల్ ఒకప్పటి ఇండోర్ మహారాణి చిత్రాన్ని గీసి ఆ చిత్రంలో రాణి ధరించిన ఆభరణా లలో ఈ డైమండ్ కూడా ఉన్నట్టు చూపించారు. నాటి రాచరి కానికి ప్రతీకగా, వారసత్వ సంపదకు సాక్షిగా నిలిచిన ఈ వజ్రం వేలానికి రావడం విశేషం. ఇక ఈ వజ్రాన్ని కొనుగోలు చేసేం దుకు వివిధ ప్రఖ్యాత సంస్థలు, ప్రముఖులు పోటీ పడతారని భావిస్తున్నారు. అత్యంత విలువైన ఈ వజ్రాన్ని దక్కించుకునే ప్రముఖులు ఎవరో వేచి చూడాల్సిందే.

అలాగే అత్యంత ప్రతిష్టా త్మకమైన ఈ వజ్రం విలువ వేలంపాటలో ఎంత పలుకుతుందో కూడా వేచి చూడాల్సిందే. కాగా ఈ వజ్రం మూలాలు మన గోల్కొండ గనులతో ముడి పడి ఉన్నాయని అంటున్నారు.

# శ్రీశైలం భ్రమరాంబ అమ్మవారి వార్షిక కుంభోత్సవం



**శ్రీశైలం :** శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబా దేవి వార్షిక కుంభోత్సవం అత్యంత ఘనంగా జరుగుతుంది. జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాక్షేత్రంలో మల్లికార్జున స్వామి దేవేరి భ్రమరాంబికా దేవి వార్షిక కుంభోత్సవం లో భాగంగా పూజలు అందుకుంటుంది . శ్రీశైలం మహా క్షేత్రంలో అమ్మవారికి ఏటా చైత్రమాసం కృష్ణపక్షంలో వార్షిక కుంభోత్సవాన్ని నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం లోకకల్యాణార్థం అమ్మవారికి కుంభోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. కుంభోత్సవంలో తొలివిడత సాత్విక బలిఈరోజు ఉదయం మొదటి విడత అమ్మవారి పూజలో భాగంగా సాత్విక బలిగా గుమ్మడికాయలు ,నిమ్మకాయలు,కొబ్బరికాయలు సమర్పించారు . ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు. శ్రీశైలంలో అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా విరజల్లుతున్న శ్రీశైల మల్లికార్జున స్వామి క్షేత్రంలో శ్రీ భ్రమరాంబికాదేవి అమ్మవారికి వార్షిక కుంభోత్సవం సందర్భంగా భ్రమరాంబి కాదేవికి ఆలయంలో నవావరణ, త్రిశతి, ఖడ్గమాల, అష్టోత్తర శతనామ కుంకుమపూజ,జప పారాయణలను నిర్వహిం చారు. ఆచారాన్ని అనుసరించి ఈ పూజలన్ని అర్చకులు ఏకాం తంగా నిర్వహించారు. తరువాత అమ్మవారి ఆలయ ముం దుభాగంలో రజకునిచేత ముగ్గు వేయించి శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి మొదటి విడత సాత్వికబలిగా వందల సంఖ్యలో గుమ్మడి కాయలు,కొబ్బరికా యలను,నిమ్మకాయల సాత్విక బలిగా ఆలయ ఈవో శ్రీనివాసరావు దంపతులు,అర్చకులు భక్తులు సమర్పించారు. మల్లికార్జునస్వామికి మహా మంగళ హారతిసాయంకాలం మల్లికార్జునస్వామికి మహా మంగళ హారతిఅనంతరం అమ్మవారి ఉగ్ర రూపం స్వామిపై పడకుండా లింగరూపాన్ని పెరుగన్నం, ఉల్లిపాయలు, జీలకర్ర, శొంటి, భక్షాలతో కప్పివేశారు. అలానే సాయంత్రం అమ్మవారికి ఆలయ ఆచారాల ప్రకారం బయట ముఖమండపం ముందు అన్నం రాశిగా పోసి నైవేద్యం సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఘట్టం స్త్రీ వేషధారణలో స్వామివారి ఆలయ ఉద్యోగి అమ్మవారికి కుంభహారతి సమర్పణ చేస్తారు. అమ్మవారికి కుంభహారతికుంభహారతిలో భ్రమరాంబ దేవికి పసుపు, కుంకు మలను సమర్పించి శాంతిప్రక్రియ నిర్వహిస్తారు. ప్రధానఘట్టం అయిన కుంభ హారతి అనంతరం మళ్ళీ రెండవ విడత సాత్విక బలిగా కొబ్బరి,గుమ్మడికాయలు సమర్పించిన అనంతరం భక్తులను అమ్మవారి నిజరూప దర్శనం చేసుకోవడానికి అనుమతిస్తారు. శ్రీశైల మహాక్షేత్రంలో నిర్వహించే ఈ కుంభోత్సవం ప్రతి సంవత్సరం క్షేత్రరక్షణ కోసం నిర్వహిస్తారు. కుంభోత్సవం నేపథ్యంలో అమ్మవారి ఆలయంలోని అన్ని ఆర్జిత సేవలను, స్వామివారి చేశారు.

# కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆదాయ మార్గాలు లేక భూములు అమ్ముకునే స్థితికి వచ్చింది

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆధాయం కావాలంటే , భూముల వేలం ఒక్కటే శరణ్యంగా మారిందని , అందుకే హెచ్ యు సి భూములను అమ్మడానికి ప్రయత్నించి విఫలమైందని, రాష్ట్రంలో ప్రభుత్వ ఆధాయం పెంచుకునే మార్గాలే లేకుండా పోయాయని , అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూములు అమ్ముకునే దుస్థితికి వచ్చిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. మంగళవారం రోజున జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ సంస్థాగత నిర్మాణం పై అసెంబ్లీ కన్వీనర్లు , మండల అధ్యక్షుల తో ముఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ సూచన మేరకు మండల కమిటీ మొదలుకొని బూత్ స్థాయి వరకు సంస్థాగత నిర్మాణ కార్యక్రమాలను సత్వరం పూర్తి చేయాలని తెలిపారు. పోలింగ్ బూత్ నుండి మొదలుకొని మండల కమిటీ వరకు పార్టీ సూచించిన విధానంలో నియామకాలు త్వరితగతిన చేపట్టి , పార్టీని మరింత పటిష్టం చేయడానికి కృషి చేయాలన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకునే పరిస్థితిలో లేరని , గత కెసిఆర్ ప్రభుత్వ దారిలోనే కాంగ్రెస్ సర్కార్ నడుస్తుందన్నారు. అందుకే హైదరాబాద్ హెచ్‌సీయు భూముల వేలం వేసి, ఓ 400 ఎకరాలు ఇతరులకు విక్రయించి, అభివృద్ధి పేరిట ఓ 30 వేల కోట్లో, ఓ నలభై వేల కోట్లు సమకూర్చుకొని కాలం వెల్లదిద్దామని కాంగ్రెస్ ప్రభుత్వం తాత్కాలిక ఆలోచన చేస్తుంది తప్ప తర్వాత పరిస్థితి ఏంటి అనే ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ పాలనలో పల్లెలు కన్నీరు కారుస్తున్నాయని , గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయని ఆయన ఆరోపించారు. సమస్య పరిష్కారం కోసం కృషిచేసి , స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సిన ప్రభుత్వంఎన్నికలునిర్వహించడానికిభయపడుతుందన్నారు. ప్రజావ్యతిరేకను తప్పించుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రోజుకో రాజకీయ డ్రామా చేస్తుందని ,గత సర్కార్ 10 తప్పులు చేస్తే కాంగ్రెస్ సర్కార్ 100 తప్పిదాలు చేస్తుందని ఆరోపించారు .అధికారంలో ఉన్నామని , తాము ఏది చేసిన నడుస్తుంది అనుకుంటే చివరకు ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మడ వెంకట్ రెడ్డి పర్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు జిల్లా ఉపాధ్యక్షులు రంగు బస్కరచరీ ఎర్రబెల్లి సంపత్ రావు గుర్రాల నిర్మల రెడ్డి మండల అధ్యక్షులు మండల సంయోజక్ లు పాల్గొన్నారు

# వరంగల్ సభకు ఉత్సాహంగా కదలండి

**– పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి**



**పటాన్ చెరు :** వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కొత్త ఉత్సాహంతో బయలుదేరాలని పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పటాన్ చెరు సమీపంలోని ముత్తంగి పీఎస్ఆర్ గార్డెన్స్ లో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన జరిగిన పటాన్ చెరు పట్టణ, మండల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఏప్రిల్ 27న సభ విజయవంతానికి గురించి దశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ... పండుగ వాతావరణంలో జరుగుతున్న ఈ సభ తెలంగాణ చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించబోతోందని ఆయన చెప్పారు. అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని, బీఆర్ఎస్ ను దూరం చేసుకుని తప్పు చేశామని ప్రజలంతా పశ్చాత్తాప పడుతున్నారని పేర్కొన్నారు. అడగని పథకాలు సైతం ఆచరణలో అమలు చేసి చూపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. ఆ రోజు గ్రామ గ్రామాన పార్టీ జెండాలు ఆవిష్కరించుకుని, వరంగల్ బయలుదేరాలని సూచించారు. అనంతరం వరంగల్ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను నేతలతో కలిసి ఆదర్శ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, తెలంగాణ అధ్యమకారుడు, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, ఆర్.సి పురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, పటాన్ చెరు డివిజన్, మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభావవంతమైన నాయకత్వంపై కార్యశాల

**– ఎంబీఏ విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకున్న పరిశ్రమ నిపుణులు**





**పటాన్ చెరు :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, తమ ఎంబీఏ విద్యార్థుల కోసం ప్రభావవంతమైన నాయకత్వం (ఎఫెక్టివ్ లీడర్ షిప్)పై పరివర్తన కలిగించే మూడు రోజుల అనుభవపూర్వక కార్యశాలను ఇటీవల విజయవంతంగా నిర్వహించింది. విశ్లేషణాత్మక, అనుభవపూర్వక అభ్యాస పద్ధతుల ద్వారా విద్యార్థుల నాయకత్వ సామర్థ్యాలను మరింతగా పెంచడం ఈ వర్క్ షాప్ ప్రధాన లక్ష్యం. పాఠ్యాంశాలు, వాస్తవ ప్రపంచంలో జరుగుతున్నది– రెండింటిపై అవగాహన కల్పించేలా రూపొందించిన ఈ కార్యశాల స్వీయ–అవగాహన సాధనాలు, భావోద్వేగ మేధస్సు శిక్షణ, నాయకత్వ శైలి విశ్లేషణ, ముఖాముఖి అనుకరణలు, సినిమాటిక్ కేస్ స్టడీస్ లను అందించింది. నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి, వ్యక్తిగత, వృత్తిపరమైన వృద్ధిపై లోతైన అవగాహనను పెంపొందించేలా దీనిని రూపొందించారు. స్వీయ అవగాహన, వ్యక్తిత్వ అంతర్దృష్టులను పెంపొందించేలా ఎంబీటీఐ, బిగ్ ఫైవ్ పర్సనాలిటీ టెస్ట్, జోహారీ విండో, ఎడ్గార్ స్కీన్ కెరీర్ యాంకర్స్ వంటివి విద్యార్థులు వారి ప్రధాన లక్షణాలను, ప్రేరణాత్మక అంశాలను అన్వేషించడానికి వీలు కల్పించాయి. భావోద్వేగ మేధస్సు అభివృద్ధి కోసం స్వీయ అవగాహన, భావోద్వేగ నియంత్రణ, సానుభూతితో కూడిన నాయకత్వంపై కేంద్రీకృత సెషన్ లు, ఇంటరాక్టివ్ కేస్ స్టడీస్ అందించారు. నాయకత్వ శైలి అన్వేషణ కోసం డేనియల్ గోల్మాన్ ఆరు నాయకత్వ శైలులతో కూడిన ఫ్రేమ్ వర్క్ ను ఉపయోగించి, రోల్ ప్లేలు, ఆడియో విజువల్ వ్యాయామాలు, దృశ్య ఆధారిత అభ్యాసం ద్వారా వారి ప్రత్యేకమైన నాయకత్వ విధానాన్ని కనుగొన్నారు. సినిమా ఆధారిత అభ్యాసం ద్వారా, చక్ దే ఇండియా, మైదాన్ వంటి చిత్రాలను ప్రదర్శించి, నిజ జీవిత ప్రేరేపిత కథనాలలో చిత్రీకరించిన నాయకత్వ లక్షణాలను గుర్తించడానికి, వాటిని మూల్యాంకనం చేయడానికి విద్యార్థులను ప్రేరేపించారు. పీపాల్ హెచ్ఆర్ అసోసియేట్స్ వ్యవస్థాపకుడు పి.వి.కృష్ణారావు, ఎన్టీపీసీ మాజీ జీఎం (హెచ్ఆర్) వి.శివప్రసాద్, స్వతంత్ర కన్సల్టెంట్ వి.ఎల్.ఎన్.రావు వంటి ప్రముఖుల బృందం ఈ కార్యశాలను నిర్వహించింది. బీస్కూల్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా పర్యవేక్షణలో, అధ్యాపకులు డాక్టర్ పి.నాగప్రియ, డాక్టర్ మోను సింగ్, డాక్టర్ మీరా పీతాంబరన్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. సామాజిక బాధ్యత, సమర్థత, ముందు చూపు గల నాయకులను రూపొందించడంలో గీతం నిబద్ధతకు ఈ కార్యశాల ఓ నిదర్శనంగా నిలుస్తుంది.

# నిరు పేదలకు వరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి - పటాన్ చెరులో 272 చెక్కుల పంపిణీ**



**పటాన్ చెరు :** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నేడు నిరుపేదలకు వరంగా మారాయని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్ల పరిధిలోని 272 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన రెండు కోట్ల 72 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జీఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ ప్రభాకర్, మాజీ జడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానంద్, వెంకట్ రెడ్డి, షేక్ హుస్సేన్, ఆయా మండలాల తహశీల్దార్లు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కళా దినోత్సవ వేడుకలు

**కళ ఒక విశ్వ భాష, కళకు సరిహద్దులు ఉండవు - కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి**



**కరీంనగర్ :** కళ ఒక విశ్వ భాష అని, కళకు ప్రాంతం, దేశం అనే సరిహద్దులు ఉండవని ప్రముఖ కాలమిస్టు, విశ్రాంత ప్రధానాచార్యులు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా గ్రంధాలయ సంస్థ ప్రాంగణంలో లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ నిర్వహించిన ప్రపంచ కళా దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతూ, కళలు మానసిక ప్రశాంతత కల్పించడం, ఒత్తిడిని తగ్గించడం, పౌర సమాజాన్ని జాగృత పర్చడం, జాతీయ సమైక్యతను సాధించడం, సంస్కృతిక వారసత్వాలను కాపాడడం లాంటి పలు ప్రధాన విధులను వివిధ కళారూపాలు నిర్వహిస్తున్నాయని అన్నారు. కళ్లకు కాణాచిగా కరీంనగరానికి పేరు ఉందని గుర్తు చేశారు. ఈ ప్రాంతం జానపద కళలకు పుట్టిళ్లలో విలసిల్లిన ప్రాంతమని తెలిపారు. జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి చేతుల మీదుగా కరీంనగరానికే గర్వకారణమైన పలువురు కళాకారులను సముచితంగా సన్మానించారు. శాస్త్రీయ నృత్యకారిణి చొప్పరి జయశ్రీ, ఫోక్ ఆర్ట్స్ బాధ్యులు గుండ్ర కృపాదానం, శాస్త్రీయ సంగీత ఆచార్యులు–దర్శకులు కె బి శర్మ, డ్యాన్స్ ఇన్‌స్ట్రక్టర్ సంగెం రాధాకృష్ణ, నాటకరంగ నటులు మంచాల రమేశ్‌లను లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ అధ్యక్షులు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎం మహెందర్, కోట సత్యం సముచితంగా సన్మానించారు. అనంతరం కళాకారులు చొప్పరి జయశ్రీ, గుండ్ర కృపాదానం మాట్లాడుతూ డిజిటల్ యుగంలో కళలకు ఆదరణ తగ్గడం విచారకరమని, మన పునాదులను మరిచి పోకుండా అన్ని తరాలు వివిధ కళలను పెంచి పోషించాలని కోరారు. ఆసక్తిగల యువత తమకు ఇష్టమైన కళను సాధన చేయుట ద్వారా మానసిక ప్రశాంతతను పొందుతూ చదువుల్లో ఏకాగ్రత కూడా పెంతుకోవచ్చని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువులు నగర పౌరులు, వందకు పైగా యువతీయువకులు పాల్గొన్నారు.

# 48వ డివిజన్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం...



**కరీంనగర్ :** నగర పాలక సంస్థ 48వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ డి అనూప్ కుమార్ ఆధ్వర్యం లో మంగళవారం రోజున ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని జయంతి అపార్ట్మెంట్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లోని మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి హెల్త్ చెక్ అప్ చేయించుకున్నారు. మహిళలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి ప్రసాద్ , ఏఎన్ ఎం పులమ్మ , నర్సులు , సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్ ఆత్మహత్య



**కళ్యాణదుర్గం :** పెళ్లికూతరు కావాల్సిన యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాప్తాడు మండలంలో జరిగింది. పూలకుంట గ్రామానికి చెందిన రేణుక (24) ఆకుతోటపల్లి–1 సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్గా పనిచేస్తున్నారు. ఆమెకు కళ్యాణదుర్గానికి చెందిన యువకుడితో ఈ నెల 20న వివాహం జరగాల్సి ఉంది. ఇంట్లో సందడి మొదలవగా యువతికి ఈ పెళ్లి ఇష్టం లేదు. ఆ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పలేక ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు.

# టీఐఎఫ్ సహకార కేంద్రంగా టీఎస్ సీఎస్

**హైదరాబాద్, ఏప్రిల్ 15 :** హైదరాబాద్‌లోని తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ(టీఎస్ సీఎస్) కింద పనిచేస్తున్న కమల హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ తలసేమియా అండ్ సికిల్ సెల్ డిసీజ్ భారత దేశంలోని ప్రతిష్టాత్మక తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్(టిఐఎఫ్) సహకార కేంద్రాలలో ఒకటిగా అధికారికంగా నియమించబడిందని టీఎస్ సీఎస్ అధ్యక్షులు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ మంగళవారం ఒక ప్రకటనల పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ గుర్తింపు తలసేమియా, సికిల్ సెల్ డిసీజ్(ఎస్.సీ.డీ)తో సహా హిమోగ్లోబినోపతి రంగంలో సంరక్షణ, విద్య, పరిశోధన ప్రమాణాలను పెంచడానికి కట్టుబడి ఉన్న ప్రపంచవ్యాప్త ఉన్నత కేంద్రాల నెట్‌వర్క్‌లో చేర్చబడుతుందన్నారు. ఇది భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగంలో ఒక ముఖ్యమైన విజయంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో రితేష్ దేవ్డా, శివరతన్, టీఎస్ సీఎస్ ఉపాధ్యక్షులు రత్నావళి కొత్తపల్లి, కార్యదర్శి, సీఈఓ డాక్టర్ సుమన్ జైన్, జాయింట్ సెక్రటరీ అలీమ్ బేగ్, మొహమ్మద్ అమీన్ పాల్గొన్నారు.

# ఈ నెల 25 వరకు “అగ్నివీర్ రిజిస్ట్రేషన్”ల గడువు పెంపు

**కోరుట్ల ఏప్రిల్ 15:** “అగ్ని వీర్” పథకం కింద యువ కులు తమ రిజిస్ట్రేషన్లు చేసుకోటానికి ప్ర భుత్వం ఈనెల 25 వ తేదీ వరకు గ డువు పెంచిందని జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళా శాల ప్రిన్సి పాల్ డాక్టర్ కే.వేంకయ్య తెలిపారు. యువకులు భారతీయ సైన్యంలో చేర్చడానికి అగ్ని వీర్ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అర్హత గల అభ్యర్థులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొంటూ తెలంగాణ రా ష్ట్ర కళాశాల ఉన్నత విద్యా కమిషనర్ (సీసీఈ) శ్రీమతి ఏ.శ్రీదేవసేన సర్క్యుల ర్ ను జారీ చేశారని ఆయన గుర్తు చేశారు.

**నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో**

# సభ్యులకు పోస్టల్ ఇన్సూరెన్స్ పథకం

**కోరుట్ల ఏప్రిల్ 15:** మంగళవారం రోజున పట్టణంలోని నా యి బ్రాహ్మణ సేవా సహకార సంఘం ఆ ధ్వర్యంలో సంఘ భవనంలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకం కింద తపలా శాఖ ఆ ధ్వర్యం లో నాయి బ్రాహ్మణ సేవాసం ఘం సభ్యులు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు చేయించుకోవడం జరిగింది. అనంతరం ఆదిత్య బిర్లా కరీంనగర్ మే నేజర్ అనిల్ ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరిగింది. మేనే జర్ మాట్లాడుతూ పోస్టల్ లైఫ్ ఇన్సూరె న్స్ కేంద్ర ప్రభుత్వం తపాల శాఖ ద్వారా అందుబాటులోకి తెచ్చిందని ఇది 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలు లోపు అందరికీ ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ఆదిత్య బిర్లా సహకారం గ్రూప్ పర్సనల్ విభాగం ఆరోగ్య బీమా పథకం కింద ఇ న్సూరెన్స్ చేయించడం జరుగుతుందని ప్రమాద బీమా549 రూపాయలు కట్టిన వారికి పది లక్షల ఇన్సూరెన్స్ 749 కట్టిన వారికి 15 లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తుంద ని ప్ర మాద బీమా పథకం కింద అంగవై కల్యంతో అనారోగ్యము గురైన వారికి 60 వేల రూపాయలు వైద్య సహాయము ఎముకలో కాళ్లు యాక్సిడెంట్ విరిగితే లక్ష రూపాయల ఇన్సూరెన్స్ అలాగే ఇ న్సూరెన్స్ దారుడు అకారణంగా యాక్సి డెంట్లో మరణించినచో వారి పిల్లలకు లక్ష రూపాయలు అదనముగా ఇన్సూరెన్స్ వర్తిస్తుందని పేదలు ఇన్సూరెన్స్ సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు.

# కంఠ స్వర ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామా !

**(16 ఏప్రిల్ “ప్రపంచ కంఠ స్వర (వాయిస్) దినోత్సవం” సందర్భంగా)**

మన కంఠ స్వరమే మన గుర్తింపు. కంఠ స్వరమే సంభాషణలకు పునాది. మన స్వరం మనకు ఖ్యాతిని ఆర్జించి పెడుతుంది. మన వాయిస్ సాగినంత కాలం దాని ప్రాధాన్యం తెలియదు. గొంతు పెకలడం మానేస్తే మన కంఠ స్వర శక్తి ఎంతో తెలుస్తుంది. స్వర ఆరోగ్య పరిరక్షణకు మనం తీసుకునే జాగ్రత్తలు చాలా తక్కువ. పౌర సమాజంతో సమాచార వితరణకు స్వరమే మూలాధారం. గట్టిగా అరవడం, కీచు గొంతుతో ఝూంకారం చేయడం, గట్టిగా నవ్వటం, ఏడ్వడం, పాటలు పాడడం, పడని ద్రవ ఆహార పదార్థాలను తీసుకోవడం, సంభాషణా చాతుర్య మెలకువలు తెలవకపోవడం, పొగ తాగడం లాంటి పలు కారణాలతో మన కంఠ స్వరం అనారోగ్యం పాలు అవుతుందని మనకు తెలుసు. కంఠ స్వరం తడబడిన వేళ సత్వరమే గొంతు వైద్యులను సంప్రదించడం విధిగా చేయాలి.

**ప్రపంచ కంఠ స్వర దినోత్సవం - 2025 ఇతివృత్తం:**

మన కంఠ స్వర ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడానికి, వాయిస్‌ను ప్రభావితం చేసే అంశాలను ప్రచారం చేయడానికి ప్రతి ఏట 16 ఏప్రిల్ రోజున “ప్రపంచ కంఠ స్వర దినోత్సవం” లేదా “వరల్డ్ వాయిస్ డే” పాటించడం ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ వాయిస్ దినోత్సవం ఇతివృత్తంగా “కంఠ స్వరాన్ని శక్తివంతం చేయండి (ఎంపవర్ యువర్ వాయిస్)” అనబడే అంశాన్ని తీసుకున్నారు. వాయిస్‌లో వచ్చే ప్రతికూల మార్పులను తొలి దశలో గుర్తించడం, సరైన వైద్య చికిత్సలు పొందడం, స్వర సంబంధ ఆరోగ్య పరిరక్షణ పరిశోధనలు కొనసాగించడం, వాయిస్ సమస్యలు ఉన్న వారికి చేయూత ఇవ్వడం, కంఠ స్వర ఆధార కళాకారులను తగు రీతిలో మార్గ నిర్దేశనా చేయడం, వాయిస్ ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు జాగ్రత్తలు అవగాహన పరచడం లాంటి అంశాలతో సమాధానం చెప్పవచ్చు. పాటలు పాడే కళాకారులు, నాటక రంగ కళాకారులు, ఉపాధ్యాయులు, మోటివేషనల్ స్పీకర్స్, ప్రవచనకర్తలు, ఇతర స్వర ఆధార విధులు నిర్వహించే వారు మాత్రం తమ వాయిస్ ఆరోగ్య సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. కంఠ స్వరం మారినట్లు గమనించిన వెంటనే ఈఎన్‌టీ వైద్యుల సలహాలను పొందడానికి అలసత్వం పనికి రాదు. నిత్యం హైడ్రేట్ కావడం లేదా గొంతు తడారకుండా చూసుకోవడం, సరైన స్వర స్థాయిని ఎన్నుకోవడం, తరుచుగా వైద్యుల సలహాలు తీసుకోవడం లాంటి జాగ్రత్తలను పాటిస్తూ, మన కంఠ స్వరంతో పౌర సమాజంతో సత్సంబంధాలను కొనసాగిద్దాం, సరైన వాయిస్ వాడి ఇతరుల మనసు దోచేసుకుందాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**


న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన: గణపవరం గ్రామస్తులు మరియు అంబేద్కర్ కాలనీ యూత్....!!



**చిలకలూరిపేట:**చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోగల గణపవరం గ్రామం లో అంబేద్కర్ కాలనీ (ఎస్ఎస్ఆర్) యూత్ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం నాదెండ్ల మండల పరిధిలోని గణపవరంగ్రామంలో అంబేద్కర్ కాలనీ నందు సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.ముందుగా గ్రామస్తులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనం తరం పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో మరియు సామాజిక సమానత్వం కోసం పోరాడడంలో ఆయన కీలక పాత్రను గౌరవిస్తూ దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని ఈ రోజు జరుపుకుంటారు. అనంతరం గణపవరంగ్రామం అంబేద్కర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో స్వీట్స్ పంపిణీ మరియు కేక్ కటింగ్ అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంబేద్కర్ కాలనీ యూత్, పిల్లలు పలువురు పాల్గొని నివాళులర్పించారు.

## ఉపాధి నిధులు బొక్కేసారు..



**ఉదయగిరి:**శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం లో జరిగిన ఉపాధి పనుల నిధులు పక్కదారి పట్టాయి. పనులు చేయకుండా ఏం బుక్స్ నమోదు చేయడం, మస్టర్లు నమోదులో తేడాలు, కూలీల సంతకాలు కూడా వారే నమోదు చేసుకున్న వైనం, 11,18776 రూపాయల నిధుల దుర్వినియోగం సామాజిక తనిఖీల్లో బయటపడింది. స్పందించిన ద్వామ పిడి. గంగాభవాని ఇద్దరు ta లను,ఒక Ec నీ సస్పెండ్ చేస్తూ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తాం....

**నరసింహాపురంలో రూ కోటి 31 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు...**



**భీమవరం :** భీమవరం మండలం నరసింహాపురం గ్రామంలో రూ కోటి 31 లక్షలతో పలు అభివృద్ధి పనులకు మంగళవారం కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) శంకుస్థాపన చేశారు. రూ 60 లక్షలతో నూతన సచివాలయాన్ని ప్రారంభించగా, రూ 45 లక్షలతో మైక్రో పిల్టర్ నిర్మాణం, రూ 26 లక్షలతో సీసీ రోడ్లకు కేంద్ర మంత్రి వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలున్నా పరిష్కరిస్తామని, గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి తోపాటు సంక్షేమ పథకాలను కూడా అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ ఇన్ ఛార్జ్ లు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకోవాలి..



**భీమవరం :** ప్లాస్టిక్ ను నిషేధించి పర్యా వరణాన్ని కాపాడుకుందామని ది భీమవరం ట్యాక్సీ ఓనర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గంధం దుర్గాప్రసాద్, కార్యదర్శి మోటుపల్లి వెంకటరావు అన్నారు. మంగళవారం భీమవరం పురపాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం ట్యాక్సీ ఓనర్స్ హెల్పర్స్ అసోసియేషన్ సభ్యులతో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ మా అసోసియేషన్ తరుపున ప్లాస్టిక్ నిషేధంపై ప్రచారం చేస్తామని, ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొడతామని అన్నారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఇప్పటికే దుకాణాల్లో తనిఖీలు చేపట్టి హెచ్చరికలు జారీ చేశామని, ఇక జరిమానాలు తప్పవని అన్నారు. ప్లాస్టిక్ నిషేధం మన నైతిక బాధ్యత అని అన్నారు. అనంతరం గుడ్డ సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు, సిబ్బంది, అసోసియేషన్ సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ కె ఆర్ అందించిన ప్రోత్సాహమే తన ఉన్నతికి కారణం...

**ఢిల్లీ పోలీస్ అదనపు డిప్యూటీ కమిషనర్ సుమ మద్ద...**



**,భీమవరం:** ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల అందించిన ప్రోత్సా హమే తమ ఉన్నతికి కారణ మని డి ఏ ఎన్ ఐ పి ఎస్ అధికారిని ,ఢిల్లీ పోలీస్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ భారత ఉపరాష్ట్రపతి పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్, ఎస్ ఆర్ కె ఆర్ పూర్వ విద్యార్థిని, సుమ మద్ద అన్నారు. బుధవారం తను చదువుకున్న ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు, తన భర్త , కళాశాల పూర్వ విద్యార్థి, శ్యాంసంగ్ ఆర్ అండ్ డి విభాగం జనరల్ మేనేజర్ బి అనిల్ కుమార్ తో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ఈసీఈ విద్యార్థులతో మాట్లాడుతూ తమ ఉన్నతికి కళాశాల అందించిన సహకారం ప్రోత్సాహం ఎంతగానో తోడ్పడిందని పేర్కొన్నారు. తాము ఎంత ఉన్నత స్థానానికి వెళ్లిన తనకు విద్య నేర్పిన కళాశాల సందర్శించాలని ఆసక్తితో ఇక్కడకు వచ్చినట్లు చెప్పారు . విద్యార్థులు కూడా కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని ఆమె పేర్కొన్నారు. తన సోదరుడు ఎం నీలాజలం ఎస్ ఆర్ కే ఆర్ లో ట్రిబుల్ ఈ ఈ చదివి అనంతరం ఢిల్లీ ఐఐటీలో పీజీ చేసిన తర్వాత కాంపిటేటివ్ పరీక్షల్లో విజయం సాధించి భీమవరంలో ఆదాయపు పన్ను శాఖ అధికారిగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. తమ వారంతా ఇంత ఉన్నతికి ఎస్ ఆర్ కే ఆర్ ప్రోత్సాహం కారణంగా ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు, ఈసీఈ విభాగం హెడ్ డాక్టర్ ఎన్ ఉదయ్ కుమార్ లు మాట్లాడుతూ దేశంలో ప్రతిష్టాకరమైన ఎంతో ఉన్నత స్థానంలో ఉన్న తమకు విద్య నేర్పిన కళాశాలకు వచ్చి గురువులను కలిసి వెళ్ళటం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు సాధించిన విజయాలు తమకు సంతోషాన్ని అందిస్తాయని పేర్కొన్నారు.

## పద్మాపురం పంచాయతీలో నిర్వహణ విద్యుత్ దీపాల నిర్వహణ శూన్యం బిల్లుల మార్పిడి యధాతధం పట్టించుకోని అధికార యంత్రాంగం మండిపడుతున్న ప్రజానీకం






**అరకులోయ:**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయ మండలం పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలోని ఎండపల్లి వలస గ్రామంలో విద్యుత్ దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారి ప్రజలకు తీవ్ర అగచాట్లకు గురిచేస్తుంది. ఎండపల్లి వలస గ్రామం లో అనేక ప్రాంతాల్లో విద్యుత్ వీధి దీపాలు వెలగకపోవడంతో ఆయా వీధుల ప్రజలు అనేక అగచాట్లు పడుతున్నారు. ప్రధానంగా మేజర్ పంచాయతీ చెందిన వార్డు మెంబర్ షేక్ యాసిన్ కి సంబంధించిన వీధిలోనే గత నాలుగు నెలలుగా పైగా విద్యుత్ దీపాలు వెలగకపోవడాన్ని విచారకర్ణంగా పేర్కొనవచ్చు. మేజర్ పంచాయతీ నిర్వాహకులు మాత్రం నిర్వహణ నిధులను ఎప్పటికప్పుడు మారుస్తూ రికార్డులో లెక్కలు చూపిస్తూ ఎటువంటి పనులు చేపట్టకుండా నిధులు స్వాహ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా గత కొద్ది నెలల క్రితం నిర్వహణ నిమిత్తం 7 లక్షల రూపాయల నిధులు డ్రా చేసిన పంచాయతీ నిర్వాకులు తాజాగా మరో 10 లక్షల రూపాయలు బిల్లులు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పంచాయతీ నిర్వాణ కోసం వీధి విద్యుత్ దీపాలు ఇతర ఎలక్ట్రికల్ పరికరాలు సరఫరా చేస్తున్నట్లు నమ్మ బలుకుతున్న పంచాయతీ నిర్వాకులు వీధులలో వీధి విద్యుత్ దీపాలు వెలిగించడంలో ఎందుకు విఫలమవుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. వాస్తవానికి సాయి ట్రేడర్స్ సంస్థ పేరుతో లక్షలాది రూపాయలు బిల్లులు మార్చుకుంటున్న పంచాయతీ నిర్వాకులు సాయి ట్రేడర్స్ సంస్థ ఎక్కడ ఉందో తేల్చి చెప్పాలని పంచాయతీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సాయి ట్రేడర్స్ సంస్థ ఓ బోగస్ సంస్థ అని ఆ సంస్థకు ఎటువంటి కార్యకలాపాలు లేనే లేవని అయితే బిల్లులు మాత్రం మార్చుకోవడం కోసం సాయి ట్రేడర్స్ అనే సంస్థను ఈ పంచాయతీ నిర్వాహకులే ప్రత్యేకంగా సృష్టించి ఎప్పటికప్పుడు నిధులు మార్చుకుంటూ బిల్లులు స్వా చేస్తూ పంచాయితీని అదా పాతాళనికి తొక్కుతున్నారని పంచాయతీ ప్రజలు గగ్గులు పెడుతున్నారు. ఇలా ఉండగా ఎండపల్లివలస గ్రామంలోని శాంతామని తల్లి దేవి గుడి ఎదురుగా ఉన్న వీధిలో నివాసం ఉంటున్న పంచాయతీ వార్డు మెంబర్ షేక్ యాసిన్ కూడా తన అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తపరిచారు. ఒక వార్డ్ మెంబర్ అయిన తమ వీధిలోనే నాలుగు నెలలకు పైగా విద్యుత్ వీధి వెలగక అంధకారంలో మగ్గుతున్నామని ఇక ఇతర వీధుల సంగతి చెప్పనక్కర్లేదని ఆయన అంటున్నారు. ఒక వార్డ్ మెంబర్ వీధికే వీధి వీధి దీపాలు లేకపోతే పంచాయతీ పరిధిలో ఇంకా ఎక్కడ విద్యుత్ వీధి దీపాలు ఉంటాయని ఆయన అంటున్నారు. పంచాయతీ పాలకవర్గ సమావేశాలలో ప్రశ్నిద్దాం అనుకుంటే సమావేశాలు కూడా ఎప్పుడు నిర్వహిస్తున్నారు ఎప్పుడు నిర్వహించడం లేదు తెలియడం లేదని ఆయన గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి తక్షణమే స్పందించి పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలో జరుగుతున్న నిధులు దుర్వినియోగం, నిర్వహణ లోపం, నిర్వాకుల నిర్లక్ష్యం పై తక్షణమే విచారణ జరిపించి తగు చర్యలు చేపట్టాలని పంచాయతీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఏపీయూడబ్ల్యూజే ,ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు లస్సీ మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**చిలకలూరిపేట:**స్థానిక కళా మందిర సెంటర్ లో ఉన్న గాంధీ పార్క్ ఆవరణలోడివిజన్ 2 శానిటేషన్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులకు ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో మంగళవారం నాడు లస్సీ మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపీ యూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అడపా అశోక్, శానిటరీ ఇనస్పెక్టర్ సునీత లు పారిశుధ్య కార్మికులకు లస్సీ,మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

**రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు గారి పిలుపుమేరకే లస్సి పంపిణీ**

ఈ సందర్భంగా అడపా అశోక్ మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర శాఖ రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు గారి మేరకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవ కార్యక్రమలలో భాగంగా , పట్టణాలను శుభ్రంగా ఉంచడానికి నిరంతరం కృషి చేసే ,పారిశుధ్య కార్మికులుసమాజానిక ి ఒకవెలకట్టలేనిసేవల నుఅందిస్తున్నారు. పారిశుధ్య కార్మికులు రోజూ ఉదయం నుండి సాయంత్రం వరకు బయట పని చేస్తారు. వేసవిలో వారి పని మరింత కష్టసాధ్యం అవుతుంది. అందువల్ల, వారికి చల్లని లస్సీ ప్యాకెట్లను పంపిణీ చేయడం ద్వారా వారిని తాగునీటి తోపాటు,చల్లదనంఅందించడంసాధ్యమవుతుందనీ,పారిశుధ్య కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం సామాజిక బాధ్యతను గుర్తించడానికీ, వారి కష్టాలను కాస్త ఊరట కలిగించేందుకు, ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించటం జరిగిందని ఈ పంపిణీ ద్వారా పారిశుధ్య కార్మికులకు వేసవిలో చల్లదనం, ఆశ్రయం లభించడమే కాకుండా, వారి పనితీరులో మరింత ప్రోత్సాహం లభిస్తుంది అంతేకాకుండాపారిశుధ్య కార్మికులకు వేసవిలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం ద్వారా వారు డీహైడ్రేషన్ మరియు వేడి సంబంధిత వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యం మెరుగు పరచడానికి కూడా సహాయపడుతుందనీ ఆయన తెలిపారు.

**తోట మల్లికార్జునరావు మాట్లాడుతూ**

తోట మల్లి కార్జున్ రావు మాట్లాడుతూవేసవిలో పారిశుధ్య కార్మికులకు లస్సి పంపిణీ చేయడం ద్వారా వారిని రక్షించడానికి ఇది ఒక చిన్న ప్రయత్నం ఈ పంపిణీ వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి దోహదపడుతుందనీ,సమాజం పారిశుధ్య కార్మికులకు సహాయం చేయడం మరియు వారి పనిని గౌరవించడం చాలా ముఖ్యం వారిని గౌరవించడం ద్వారా వారు మరింత ఉత్సాహంగా పని చేస్తారనీ పేర్కొన్నారు.

**శానిటరీ ఇనస్పెక్టర్ సునీత మాట్లాడుతూ**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న శానిటరీ ఇనస్పెక్టర్ సునీత మాట్లాడుతూపారిశుధ్య కార్మికులు సమాజానికి చేసే సేవలను గుర్తించి,వేసవిలో వారు ఎదుర్కొనే వేడి నుండి ఉపశమనం కలిగించేందుకు ఈ కార్యక్రమం చేపట్టిన ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట యూనియన్ సభ్యులకు, అధ్యక్షులు అడపా అశోక్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సెక్రటరీ షేక్ దరియా వలి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు కొచ్చర్ల చందు, జాయింట్ సెక్రెటరీ సుందర్ బాబు, కొండెపాటిరమేష్, పెనుమల మనోహర్, కొనికి సాంబ శివరావు, అమ్మనబ్రోలు శివనారాయణ, రావిపాటి రాజా,శానిటేషన్ మేస్త్రీలు బైరా సతీష్,బాలాజి సింగ్,రమేష్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బెహరా పశ్చిమ జనసేనకు కేంద్ర బిందువు కానున్నారా?

**గోపాలపట్నం::**బెహరా భాస్కరరావు ప్రస్తుతం ఇతని పేరె పశ్చిమ లొ మారుమ్రోగుపోతుంది, ఎందుకంటే వైఎస్సార్ సీపీ లొ ఓ వెలుగు వెలిగిన ఈయన నేడు పార్టీ వీడి జనసేనపార్టీ వైపు తొంగి చూస్తున్నారు,తొందరలోనే పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో 91,92, వార్డల కార్పోరేటర్లు అయినటువంటి భార్య,కోడలుతొ కలసి చేరుతున్నట్లు సమాచారం,జివిఎంసి మేయర్ పై అవిశ్వాస తీర్మానానికి తను మద్దతు ఇస్తున్నందుకు గాను డిప్యూటీ మేయర్ పీఠం ఆశిస్తున్నట్లుగా కూడా ప్రచారం జోరుగా సాగుతోంది,గతంలొ వైఎస్సార్ సీపీ లొ కన్నా ముందు కాంగ్రెస్ పార్టీ లోను పదవులు చేపట్టి ఓ వెలుగు వెలిగారు,రాష్ట్ర స్తాయి నాయకులతొ సత్సంబంధాలు కలిగి ఉండె వారు, కాంగ్రెస్ పార్టీ విశాఖ నగర అధ్యక్షుడు గాను పనిచేసిన బెహరా వైఎస్సార్ సీపీ ఆవిర్భవించిన కొన్నాళ్లకు ఆపార్టీ తీర్థం పుచ్చుకుని,91,92వార్డుల కార్పోరేటర్లుగా తమ కుటుంబ సభ్యులను గెలిపించుకుని,పార్టీలో కోఆప్షన్ సభ్యునిగా పదవి చేపట్టి, ప్రస్తుతం గోపాలపట్నం మండల అధ్యక్షుడు గా ఉన్న బెహరా సోమవారం,నగరంలో కూటమి నాయకులను కలసి వైఎస్సార్ సీపీ ని వీడుతున్నట్లు ప్రకటించారు,జనసేన ఎమ్మెల్యే లు వంశీకృష్ణ శ్రీనివాస్ ,పంచకర్ల తొ ప్రత్యేకంగా భేటీ అయిన విధానం చూస్తె ఆయన జనసేన పార్టీ లొ చేరుతున్నానని చెప్పకనె చెబుతున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు,బెహరా జనసేనపార్టీ లొ చేరటం కాయం అని ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి,ఊహాగానాలు కాదు నిజమేనని త్వరలోనే జనసేనపార్టీ కండువా పవన్ కళ్యాణ్ సమక్షంలో వేసుకోనున్నారని అభిమానులు,ఆయన అనుచరులు కోడై కూస్తున్నాయి ఉ,అదె జరిగితె జనసేనపార్టీ కి పశ్చిమ లొ బెహరా భాస్కరరావు కేంద్ర బిందువు గా కానున్నారా? అవుననె అంటున్నారు స్థానిక నాయకులు, ఎందుకంటే ఏపార్టీ లో ఉన్నా తనకంటూ ప్రత్యేకమైన కోటరీని ఏర్పాటు చేసుకుని తనకంటూ ఓ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకోవటం ఆయన నైజం, తనతొ పాటు తన అనుచరులకు కూడా పార్టీ లొ గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తారన్నది స్తానికుల అభిప్రాయం, ఏదేమైనా పశ్చిమ లొ జనసేనకు దుమ్మున్న నాయకుడు వస్తున్నాడని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## గత ఐదేళ్లపాటు అభివృద్ధి శూన్యం....

**కొవ్వాడ అన్నవరంలో రూ కోటి 78 లక్షల నిధులతో అభివృద్ధి పనులు....**
**7 సీసీ రోడ్లకు శంకుస్థాపన, 2 సీసీ రోడ్లు, 2 మైక్రో పిల్టర్లును ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు....**





**భీమవరం:**గత ఐదేళ్లపాటు రాష్ట్రంలో అభివృద్ధి పనులు శూన్యమని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ విమర్శించారు. మంగళవారం భీమవరం మండలం కొవ్వాడ అన్నవరం గ్రామంలో సుమారు రూ కోటి 78 లక్షల అభివృద్ధి పనులకు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు( అంజిబాబు)తో కలసి కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ శంకుస్థాపన చేశారు. సుమారు రూ కోటి 28 లక్షలతో 7 సీసీ రోడ్లకు శంకుస్థాపన, 2 సీసీ రోడ్లు, రూ 10 లక్షలతో సంపు నిర్మాణం, రూ 40 లక్షలతో పీడబ్ల్యుఎస్ పథకంతో రెండు మైక్రో పిల్టర్లను కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే అంజిబాబులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు ప్రారంభించుకుంటున్నామని, ఐదేళ్ల తరువాత అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి వర్మ అన్నారు. అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. అభివృద్ధి అంటేనే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మరోసారి రుజువు అయ్యిందనిఅన్నారు.ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో పూర్తిస్థాయిలో మంచినీటిని అందించడమే లక్ష్యమని అన్నారు. గ్రామాల్లో ని మోడరన్ గ్రామాలుగా తీర్చి దిద్దడమే కూటమి ధ్యేయ మని, ప్రతి గ్రామాల్లోని ప్రజల కోరిక మేరకు సీసీ రోడ్లు, డ్రెయిన్లు ఎన్నో అభివృద్ధి పనులను చేస్తున్నామని అన్నారు. ఈ తొమ్మిది నెలల్లో ప్రతి గ్రామంలోనూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించు కున్నామని, కొవ్వాడ అన్నవరం లో సుమారు రూ కోటి 78 లక్షలతో అభివృద్ధి పనులు చేసుకు న్నామని అన్నారు. రానున్న రోజుల్లో మరెంత అభివృద్ధి పనులను ప్రారంభించుకుందమని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ ఇన్ ఛార్జ్ లు, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.



# మీరంతా విజేతలు..మీకు హ్యాట్సాఫ్..! మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నా!

**మీరంతా ప్రభుత్వ విద్య పరువును కాపాడారు**
**ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారు**
**మిమ్మల్ని చూసి చాలామంది స్ఫూర్తి పొందాలి!**
**కలల సాధనకు కష్టపడాలి..**
**ప్రోత్సహించే బాధ్యత నాది!**
**పేదరికం వల్ల విద్యార్థులు చదువుకు దూరం కాకూడదు**
**"షైనింగ్ స్టార్స్-2025" కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్**
**ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో రాష్ట్రస్థాయి టాపర్ లుగా నిలిచిన విద్యార్థులను సన్మానించిన మంత్రి లోకేష్**





**ఉండవల్లి:**మీరంతా ప్రభుత్వ విద్య పరువును కాపాడారని, ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మీరంతా విజేతలు.. మీకు హ్యాట్సాఫ్.. మీ అందరితో ఇలా కూర్చోవడం నా అదృష్టం.. మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నాని భావోద్వేగానికి గురయ్యారు. ప్రైవేటు ఇంటర్ కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యనభ్యసించి మార్కుల్లో రాష్ట్రస్థాయి టాపర్ లుగా నిలిచిన 52 మంది విద్యార్థులను "షైనింగ్ స్టార్స్-2025" పేరుతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించి సన్మానించారు. ఉండవల్లి నివాసంలో జరిగిన "షైనింగ్ స్టార్స్-2025" కార్యక్రమంలో విద్యార్థులకు గోల్డ్ మెడల్ అందించి ల్యాప్ ట్యాప్ లను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు నా హృదయపూర్వక నమస్కారాలు. విద్యార్థుల విజయాన్ని సెలబ్రేట్ చేసుకునేందుకు ఇక్కడకు రావడం జరిగింది. పేదరికం వల్ల విద్యార్థులు చదువుకు దూరం కాకూడదు. ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబుయనాయుడు గారు ఆదేశించడం జరిగింది. జూనియర్ కాలేజీల విషయానికి వస్తే వైసీపీ ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేశారు. పాయకాపురంలో ఓ చెల్లితో మాట్లాడినప్పుడు.. తల్లిదండ్రులను కోల్పోయిన తనను చేపలమ్మి వాళ్ల అమ్మమ్మ చదివిస్తోందని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించడం వల్ల ఆమెపై భారం తగ్గిందని చెప్పడం జరిగింది.

**ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారు**

మీరందరూ విజేతలు. ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారు. ఇవాళ మీరందరూ బ్రాండ్ అంబాసిడర్స్. విద్యార్థుల మధ్య పోటీ ఉండాలి. నేను తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు ఆడుతూ, పాడుతూ ఉండేవాడిని. క్రికెట్ ఆడేవాడిని. పదో తరగతికి వచ్చిన తర్వాత నన్ను బాగా రుద్దారు. నేను కూడా రుద్దుడు బ్యాచ్ నే. తర్వాత ఇంటర్ రెండేళ్లు బాగా కష్టపడ్డాను. మూడేళ్ల పాటు చాలా కీలక సమయం. తర్వాత స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చేశాను. వరల్డ్ బ్యాంక్ లో పనిచేశాను. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంటర్ విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చాం. టెక్స్ట్, నోట్ పుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించాం. ప్రిన్సిపల్స్ కు ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది. ఇలా అనేకం చేశాం. ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయి. విద్యాశాఖలో జూన్ నాటికి సంస్కరణలు పూర్తిచేసి అనంతరం లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టి పెడతాం.

**మిమ్మల్ని చూసి చాలామంది స్ఫూర్తి పొందాలి**

మిమ్మల్ని చూసి చాలామంది ఇన్ స్పైర్ కావాలి. టాప్ మార్కులు సాధించిన వారిలో బాలికలు ఎక్కువమంది ఉన్నారు. వ్యాపారంలో కూడా మహిళలు చాలా బాగా రాణిస్తారు. చదువు, వ్యాపారంలో నాకంటే బ్రాహ్మణి చాలా బెటర్. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలి. అన్నివిధాల ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంది. ఫీజు రీయింబర్స్ మెంట్ తో పాటు విదేశీ విద్యకు ప్రత్యామ్నాయం తీసుకువస్తాం. నేను స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చదివేందుకు వెళ్లినప్పుడు మీ వద్ద ఎన్ని డబ్బులు ఉన్నాయి, బ్యాంక్ బ్యాలెన్స్ ఎంత ఉందని అడగలేదు. ఇంటర్వ్యూ తర్వాత కావాల్సిన వారికి లోన్, ఇంటర్న్ షిప్ అందిస్తారు.

**పేదరికం వల్ల విద్య ఆగిపోకూడదనేది మా లక్ష్యం**

డబ్బులు లేవని పిల్లలు ఇబ్బందిపడకూడదనేది మా లక్ష్యం. మీరు ఈ స్థాయికి వచ్చారంటే తల్లిదండ్రుల త్యాగాల వల్లే. ఇది మర్చిపోకూడదు. కఠిన సవాళ్లు ఎదురైనా ఎదుర్కోవాలి. 40 ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని నేను ఎంచుకుని పోటీ చేశా. అనేక ఇబ్బందులు ఎదుర్కొని విజయం సాధించాను. స్ట్రగుల్ ఉన్నప్పుడే గెలుస్తారు. కష్టమైనా ఏరికోరి విద్యాశాఖను ఎంచుకున్నా. టార్గెట్ పెట్టి మరీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు నాకు ఈ శాఖను అప్పగించారు. ఇంటర్ తర్వాత కూడా ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకోవాలి. అందరూ ఐటీ వైపే వెళ్లానుకోవడం కరెక్ట్ కాదు. ఇవాళ సోలార్ సెల్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ ఒకటి క్లియర్ అయింది. నెల్లూరు, అనకాపల్లి సోలార్ ఎనర్జీ ప్లాంట్ లు వస్తున్నాయి. కనిగిరిలో రిలయన్స్ కంప్రెస్ట్ బయో గ్యాస్ ప్లాంట్ ను ఏర్పాటుచేసింది. కొత్త సెక్టార్స్ వస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆయా రంగాలను ఎంచుకోవాలి.

**కలల సాధనకు కష్టపడాలి.. ప్రోత్సహించే బాధ్యత నాది**

జీవితం అనేది జర్నీ.. నాట్ డెస్టినేషన్. ఈ మధ్య కాలంలో విద్యార్థులు బాగా సున్నితంగా ఉంటున్నారు. ఇంటర్ ఫలితాలు ఎలా విడుదల చేయాలనేది మేం రెండు గంటల పాటు చర్చించాం. లక్ష్యం కోసం పనిచేయాలి. చిన్నచిన్న ఆటుపోట్లు ఎదురైనా తట్టుకోవాలి. మీకు అన్ని విధాల సహకారం అందిస్తాం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవిస్తాం. కలల సాధనకు కష్టపడాలి. ప్రోత్సహించే బాధ్యత నాది. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో వసతులను మెగురుపరుస్తాం. ఇంటర్మీడియట్ లో యూనిఫాం అందిస్తే బాగుంటుందని చాలా మంది విద్యార్థులు కోరారు. మీ ఫీడ్ బ్యాక్ ను సీరియస్ గా తీసుకుని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటాం. సమస్యలు ఏవైనా ఉంటే కూర్చొని మాట్లాడుకుందాం. ఇంటర్ తర్వాత కాలేజీలకు వెళ్తారు. ఫ్రీడమ్ ను దుర్వినియోగం చేసుకోవద్దు. కాలేజీల్లో డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్ ను చేపట్టాం. చాలా సీరియస్ గా తీసుకున్నాం.

**జాబ్ సీకర్స్ కాదు.. జాబ్ క్రియేటర్స్ కావాలి**

జీవితాంతం కుటుంబానికి అండగా ఉండాలి. నేను కూడా పనిఒత్తిడిలో మా అమ్మగారితో, దేవాన్ష్ తో మాట్లాడాలనే విషయం మిస్ అవుతున్నా. ఎద్దైనా తప్పు జరుగుతుంటే ప్రశ్నించాలి. ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక బాధ్యతల గురించి కూడా మాట్లాడాలి. స్వచ్ఛతలో మంగళగిరిని నెం. 1గా మార్చే క్రమంలో వెయ్యి టన్నుల చెత్త బయటపడింది. మన పరిసరాలను చెత్త రహితంగా ఉంచుకోవాలి. మీరంతా జాబ్ సీకర్స్ గా కాకుండా జాబ్ క్రియేటర్స్ కావాలి.

**మీరంతా విజేతలు. మీకు హ్యాట్సాఫ్..! మీరంతా ప్రభుత్వ విద్య పరువును కాపాడారు..మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నా..**

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీల్లో రాష్ట్రస్థాయి టాపర్లుగా నిలిచిన మీరంతా విజేతలు. మీకు హ్యాట్సాఫ్. విలువలు మర్చిపోకూడదు. విలువలు మర్చిపోతే జీవితాంతం మిమ్మల్ని ఎవరూ నమ్మరు. మీరంతా జీవితంలో అద్భుతంగా రాణించాలని కోరుకుంటున్నా. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి. డ్రీమ్ బిగ్.. స్టే గ్రౌండెడ్. మీరంతా జీవితంలో విజయాలు సాధించి దేశం కోసం నిలబడాలి. మీ అందరితో ఇలా కూర్చోవడం నా అదృష్టం. నేను చదువుకునే రోజుల్లో నేనెప్పుడూ టాపర్ ను కాను. బ్యాంక్ బెంచ్ స్టూడెంట్ ను. మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నా. మీరంతా ప్రభుత్వ విద్య పరువును కాపాడారు. ఇవాళ జరిగిన కేబినెట్ లో కూడా పలువురు మంత్రులు అభినందించారు. చాలా బాగా చేశారని చెప్పారు. సక్సెస్ వచ్చిన తర్వాత బాధ్యత పెరిగిందని.. ఇది తొలి అడుగు మాత్రమేనని అన్నారు.

# పి. ఎన్. పల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం..



**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** అనంతసాగరం ఐసీడీఎస్ పరిధిలోని మర్రిపాడు మండలం సెక్టారు పరిధిలోని పడమటి నాయుడు పల్లి అంగన్వాడీ కేంద్రం లో మంగళవారం పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చిరుధాన్యాల గురించి వాటినుండి అందే పోషణ గురించి గర్భిణీ మహిళలకు, యుక్త వయస్సు మహిళలకు బాలికలకు,అంగన్వాడీ టీచర్లు మన్నే పద్మమ్మ, నాగమ్మ, జాన్సీ,రాజేశ్వరి, కృష్ణవేణి, సుమలత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ పద్మమ్మ మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అంగన్వాడీ పరిధిలో గల మహిళలకు చిరుధాన్యాల వల్ల అందే పోషక విలువలను తెలియజేయడం జరిగిందని అన్నారు.పోషణ పక్వాడ కార్యక్రమం 15 రోజులపాటు ఏప్రిల్ 8 నుంచి 22 వరకు జరుగుతుందని ఆమె తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలందరి కుటుంబ సభ్యులకు పిల్లల ఆహార ఆరోగ్యాలవాట్లు, వండే పద్ధతులు, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి క్షుణ్ణంగా వివరించారు.ప్రతి ఒక్క మహిళలు రాగులు, సజ్జలు, కొర్రలు, మొదలగు చిరు ధాన్యాలతో ఐరన్ పిండివదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అంగన్వాడీ టీచర్లు పద్మమ్మ, నాగమ్మ, జాన్సీ,బాలింతలు, గర్భిణీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టెంపాడులో గ్రామ సభ....ముఖ్య అతిథిగా జడ్పీటిసి వార నూకరాజు



**కొయ్యూరు:**అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం చిట్టెంపాడు గ్రామ పంచాయతీ సచివాలయంలో గ్రామసభ మంగళవారం రోజు చిట్టెంపాడు గ్రామ పంచాయతీ, పంచాయతీ సచివాలయం నందు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ " చిత్ర పటంనీ పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం గ్రామ సభ ప్రారంభించడం వైస్ ప్రెసిడెంట్ పాడి దారలక్ష్మీ "అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీటీసీ వార నూకరాజు పాల్గొన్నారు, పంచాయితీ సెక్రటరీ కృష్ణ కుమారి ఈ గ్రామ సభ కార్యక్రమం ఉద్దేశించి జెడ్పీటీసీ వార నూకరాజు మాట్లాడుతూ, పంచాయితీ పరిధిలో గల గ్రామాలను రోడ్డు, మంచినీటి బోర్లు,వాటర్ ట్యాంక్ లు, వీధి లో సిసిరోడ్డు డ్రైనేజ్ వ్యవస్థ సమస్యలపై ఇప్పుడున్న కూటమి నాయకులకును,ఈ సమస్యలపై దృష్టి పెట్టాలని,మెం కూడా పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ని అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజ రాణి లకు తెలియ జేస్తామ న్నారు, దయచేసి సచివాలయం స్టాఫ్ ఉద్యోగులు ఎప్పుడూ ప్రజలకు, అధికారులను అందుబాటులో ఉండి ప్రజ సమస్యలపై దృష్టిపెట్టాలని ,అధికారులను తెలుపుతూ రాజకియ పార్టీలు గెలుస్తుంటాయని, ఒడిపోతాఉంటాయని పంచాయితీ పరిధిలో ఎ గ్రామంలో నైనా అర్హత ఉన్నా వారి అందర్కీ ఎ పథకం వచ్చిన అమలు చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉందని, చెసి పెట్టాలని తెలియజెసారు,ఈ కార్యక్రమంలో పాడి దారలక్ష్మీ,(వైస్ ప్రెసిడెంట్) వైసిపి నేత లు జూనియర్ వార నూకరాజు(పంచు) గాంధీ,వార్డు సభ్యులు పాడి నాగయమ్మ,పెసా ఉపాధ్యక్షులు, కార్యదర్శి పల్లి దార బాబు,కిరణ్ , కొయ్యూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కూటమి నాయకులు బండిని సన్యాసిరావు,వార కొండలరావు,దారి బాబు,,విఆర్వో మదుబాబు, విఆర్ఏ భీమయమ్మ,హేల్త్ డిపార్మెంట్ వరలక్ష్మి, డివి కరుణాకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మోహన్,వెల్ఫేర్ అసిస్టెంట్ దినేష్ మహిళ పోలీస్ సుజాత,వెటర్నరీ ప్రవీణ్,అశ వర్కు ,అంగన్వాడీ కార్యకర్త లు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోజూ కొబ్బరినూనెను తీసుకుంటే ఇన్ని లాభాలు ఉన్నాయా..? ఆశ్చర్యపోతారు..!



కొబ్బరినూనెను చాలా మంది జుట్టు సంరక్షణ కోసం ఉపయోగిస్తుంటారు. కొబ్బరినూనె శిరోజాలకు ఎంతో మేలు చేస్తుంది. కొబ్బరినూనెను రాయడం వల్ల జుట్టు మృదువుగా మారుతుంది. కాంతివంతంగా తయారవుతుంది. శిరోజాలు సహజసిద్ధమైన నిగారింపును సొంతం చేసుకుంటాయి. చుండ్రు తగ్గుతుంది. జుట్టు చివర్లు చిట్లిపోవడం నుంచి బయట పడవచ్చు. శిరోజాలకు చక్కని పోషణ లభించి ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. అయితే వాస్తవానికి కొబ్బరినూనె మనకు కేవలం శిరోజాల సంరక్షణకే కాదు, పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలకు కూడా పనిచేస్తుంది. కొన్ని ప్రాంతాల వాసులు కొబ్బరినూనెను సేవిస్తుంటారు. కొబ్బరినూనెలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కొబ్బరినూనెను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలను పొందవచ్చు. పలు వ్యాధుల నుంచి బయట పడవచ్చు.అన్ని రకాల చర్మ సమస్యలకు..బాగా పండిన కొబ్బరి నుంచి నూనెను తీస్తారు. కొబ్బరికాయలను వాస్తవంగా చెప్పాలంటే పండ్ల జాతికి చెందుతాయి. కొబ్బరి నూనె చర్మాన్ని సహజసిద్ధంగా తేమగా మారుస్తుంది. మీరు రోజూ తినే ఆహారంలో ఒక టీస్పూన్ కొబ్బరినూనెను చేర్చుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. కోల్డ్ ప్రెస్డ్ విధానంలో తయారు చేసిన కొబ్బరినూనెలో పోషకాలు అధికంగా ఉంటాయి. రిఫైన్ చేయబడిన కొబ్బరినూనెను ఉపయోగించకూడదు. కొబ్బరినూనె లో యాంటీ ఆక్సిడెంట్లు, పాలిఫినాల్స్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఈ నూనెలో మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. కొబ్బరినూనెలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు కలిగి ఉంటాయి. అందువల్ల కొబ్బరినూనెను వాడితే అన్ని రకాల చర్మ సమస్యలు తగ్గుతాయి.పోషకాలు అధికం..శిరోజాల సంరక్షణకు కొబ్బరినూనె ఎంతో ఉపయోగపడుతుంది. కొబ్బరినూనెను వాడితే జుట్టుకు కలిగే నష్టాన్ని నివారించవచ్చు. దంతాలు, చిగుళ్ల సంరక్షణకు కూడా కొబ్బరినూనె పనిచేస్తుంది. 1 టేబుల్ స్పూన్ (11 గ్రాములు) కొబ్బరినూనె ద్వారా సుమారుగా 99 క్యాలరీల శక్తి లభిస్తుంది. 11 గ్రాముల కొవ్వు, 9.5 గ్రాముల శాచురేటెడ్ కొవ్వులు, 0.7 గ్రాముల మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, 0.2 గ్రాముల పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. కొబ్బరినూనెలో ఉండే మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల గజ్జి, తామర, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలకు కొబ్బరినూనె అద్భుతంగా పనిచేస్తుంది.గుండె ఆరోగ్యానికి..రోజూ రాత్రి పూట నిద్రకు ముందు ఒక టీస్పూన్ కొబ్బరినూనెను సేవిస్తుండాలి. ఇది సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీంతో మరుసటి రోజు సుఖ విరేచనం అవుతుంది. జీర్ణాశయంలో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. పెద్ద పేగు శుభ్రంగా మారుతుంది. మలబద్దకం తగ్గుతుంది. అలాగే కొబ్బరినూనెను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ, అజీర్తి ఉండవు. కొబ్బరినూనెలో ఉండే అన్ శాచురేటెడ్ కొవ్వులు కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు పనిచేస్తాయి.

# లలిత కళలతోనే సామాజిక చైతన్యం..కొత్తపల్లి..



**భీమవరం :** లలిత కళలతోనే సామాజిక చైతన్యమని, సృష్టిలో 64 కళలున్నాయని, లియోనార్డో డా విన్సీ చిత్రకారునిగా ప్రపంచ గుర్తింపు పొందారని ఆదిలక్ష్మి రజకుల సంఘం కమ్యూని టీ హాల్ అధ్యక్షులు కొత్తపల్లి వెంకటేశ్వర రావు, లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు నందమూరి రాజేష్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో ఆదిలక్ష్మి రజకుల సంఘం కమ్యూనిటీ హాల్లో ప్రపంచ కళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు కళాకారులను చిత్రకారులను సత్కరించారు. వారు మాట్లాడుతూ ప్రతి కళలోనూ ప్రపంచ వ్యాప్తంగా నిష్ణాతులు ఎందరో చరిత్రలో ఉన్నారని అన్నారు. అరసవల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అరసవల్లి సుబ్రహ్మణ్యం, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరంలో చిత్రకళ రంగంలో పేరుగాంచిన అంకాల వెంకట సుబ్బారావు, అడవి బాపిరాజు, రాజా రవివర్మ లు చిరస్మరణీయులని, 600 ఏళ్ల నాడే కళా రంగానికి రచన రంగానికి సాంకేతిక రంగానికి లియోనార్డో డా విన్సీ చేసిన సేవలు అద్వితీయమని అన్నారు. అనంతరం చిత్రకళ రంగం, నాటక రంగం, నాటక సంస్థలకు సంబంధించిన పలిమి రామకృష్ణ, పొన్నా రంగారావు, గ్రంధి నరసింహ మూర్తి, ఏ రాజేష్, జవ్వాది శ్రీనివాస్, ఏం సీతారామ ప్రసాద్, ఎస్ కే చాన్ భాషా లను సత్కరించారు.

# సామాజిక పోరాటం - అణగారిన వర్గాల ఆశాకిరణం అంబేద్కర్ .. ఎమ్మెల్యే అంజిబాబు....

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు...**



**భీమవరం :**సామాజిక పోరాటం అణగారిన వర్గాల ఆశాకిరణం బీఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో డా బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే అంజిబాబు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.అంబేద్కర్ కలలు గన్న సమసమాజాన్ని సాధించుకుందామని, దేశానికి అంబేద్కర్ సేవలు నిరుప మానమని అన్నారు. అనంతరం రాయలం ఎస్సీ కమిటీ హాల్ నందు రాయలం జనసేన నాయకులు రాయలం ఎస్సీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అంబేద్కర్ ఆశయాలు, ఆదర్శాలు నేటికి కూడా ఎంతో ఆచరణీయమని నివాళుల ర్పించారు. కార్యక్ర మంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల భూసేకరణ, నిర్మాణ పనులను వేగవంతం చేయాలి: అధికారులకు ఇంచార్జి కలెక్టర్ పి .ధాత్రిరెడ్డి ఆదేశం



**ఏలూరు:-**ఏలూరు, జిల్లాలో జాతీయ రహదారి నిర్మాణ పనులకు సంబంధించి భూసేకరణ, నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణ, భూసేకరణ అంశాలపై అధికారులతో ఇంచార్జ్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నుండి దేవరపల్లి 365 బిజి (గ్రీన్ ఫీల్డ్ హైవే) నకు సంబంధించి భూసేకరణ ద్వారా సేకరించిన భూములలో కొందరు రైతులకు చెల్లించిన వలసిన పరిహారాన్ని వెంటనే చెల్లించి భూములను స్వాధీనం చేసుకోవాలని, నిర్మాణంలో భాగంగా హెచ్ టి విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. పామర్రు-దిగమర్రు 165 జాతీయ రహదారి నిర్మాణంలో కైకలూరు మండలం గోనేపాడు, తదితర గ్రామాలలో భూసేకరణ పనులను సంబంధిత రైతులతో మాట్లాడి పూర్తి చేయాలన్నారు. జీలుగుమిల్లి- పట్టిసీమ వరకు నిర్మించే 365 బిబి జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ పనులు పూర్తి అయ్యాయని, రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రహదారి భవనాల శాఖాధికారులను ధాత్రిరెడ్డి ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, రహదారులు, భవనాల శాఖ అధికారులు, ఆయా మండలాలకు చెందిన తహసీల్దార్లు, ప్రభుత్వులు పాల్గొన్నారు.ం

# అనంతగిరిలో ఉన్నతి జాబ్ మేళా ద్వారా ఉపాధి అవకాశాలు

**ఎంపీడీవో కుమార్ వెల్లడి**



**అనంతగిరి:**రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సీడప్ ఉన్నతి ప్రోగ్రాం ద్వారా అనంతగిరి మండల కేంద్రంలో గల ఉపాధి హామీ పథకం కార్యాలయంలో బుధవారం 11 గంటల నుండి ఉన్నతి జాబ్ మేళా ద్వారా వివిధ ప్రముఖ కంపెనీ లలో నిరుద్యోగ యువతీ యువకులకు వారి అర్హత, ఆసక్తి బట్టి ఎంపిక చేసి శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలను కల్పిస్తారని ఎంపీడీవో ఏవివి కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 - 35 సంవత్సరాలు గల నిరుద్యోగ యువతి, యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉపాధి అవకాశాలను పొందాలని పేర్కొన్నారు. జాబ్ మేళాకు వచ్చే యువతీ యువకులు, జాబ్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యా అర్హత సర్టిఫికెట్లు, సకలు తీసుకురావాలని తెలిపారు.

# అధికారులందరూ బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ఆదేశాలు



**చింతలపూడి:-**ఈరోజు చింతలపూడిలో లోని విజేయం ఫంక్షన్ హాల్ లో నిర్వహిం చిన నాలుగు మండలాల రెవెన్యూ సచివాలయం ఎంపీడీవో అధికారులతో ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవికాలంలో ఏ ఒక్క గ్రామంలో కూడా తాగునీరు సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్క గ్రామంలో పారిశుద్ధ్యం లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు ప్రజల సమస్యలు మీ సమస్యలుగా భావించి సమస్యలను పరిష్కారం చేసేలా తగుచర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యంగా ప్రవర్తించిన ప్రజా సమస్యలను పక్కన పెట్టే నట్టు నా దృష్టికి వస్తే వారిపై అవి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హెచ్చరించారు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్ ప్రణాళిక,అవగాహన



**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** మర్రిపాడు మండలం లోని స్థానిక శ్రీ శక్తి భవన్ లో జరిగిన ప్రకృతి వ్యవసాయ కన్వర్జేన్స్ మీటింగ్‌లో మండలవ్యవసాయ అధికారి ఎస్.రామ్మోహన్ గారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విభాగంలో 2025- 26 కు సంబంధించి ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ ప్రణాళిక లో భాగంగా రైతులందరూ ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించాలని చెప్పారు అలాగే ప్రకృతి వ్యవసాయంలోని విధివిధానాలను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినగలమని సూచించారు.ఏపిఎం బుజ్జమ్మ మాట్లాడుతూ మహిళా సంఘాల్లో ఉండే పొలం కలిగిన రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేయాలని భూమిలేని నిరుపేద కూలీలు ఇంటి వద్ద పెరటి తోటలు వేసుకోవాలని ఆరోగ్యకరమైన కూరగాయలను పండించుకుని తినాలని చెప్పారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాట్లాడుతూ ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ ఖరీఫ్ పంటకు ముందు వేయడం ద్వారా నేల సారవంతమై ప్రధాన పంటలకు పోషకాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ విఏఏ లు, గ్రామ సంఘాల వివోఏలు , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మర్రిపాడు బస్టాండ్ సెంటర్లో రెండోరోజు అగ్నిమాపక వారోత్సవాలు..



**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** మర్రిపాడు మండల కేంద్రం స్థానిక బస్టాండ్ సెంటర్ నందు రెండోరోజు అగ్నిమపాక వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమపాక శాఖ అధికారి వి పెంచలయ్య ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ సముదా యంలో ఉన్న దుకాణా దారులకు ప్రమాదాల నివారణపై కరపత్రాలు పంచుతూ అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి వి పెంచలయ్య మాట్లాడుతూ వారం రోజులు జరిగే అగ్నిమాపక వారోత్సవాల్లో ప్రమాదాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ప్రమాదాలు జరిగి ప్రదేశాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఒక్కరోజు ఒక్కో ప్రదేశంలో అంటే పెట్రోల్ బంకు, హొటల్స్ సమీపంలో, స్కూల్స్ లో, ఇండస్ట్రీయల్ ప్రదేశాలలో అగ్నిమపాక వారోత్సవాల అవేరేన్స్ కార్యక్రమం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

# ఆత్మకూరు పట్టణ పరిస్థితిని నిరంతరం సీసీటీవీ పర్యవేక్షణలో సీఐ గంగాధర్



**ఆత్మకూరు:** ఆత్మకూరు పట్టణ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను తన కార్యాలయంలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ పట్టణ పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి గంగాధర్.. తమ కార్యాలయానికి ఉదయం 8 గంటలకే చేరుకొని కార్యాలయ నిర్వహణతో పాటు సీసీ కెమెరాల ద్వారా పట్టణ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.. నెల్లూరు పాలెం నుండి బట్టే పాడు రోడ్డు వరకు బైపాస్ రోడ్డు, సత్రం సెంటర్ లలో ఏర్పాటు చేసి ఉన్న మొత్తం సీసీ కెమెరాలను తన సమయానుకూలంగా క్షుణ్ణంగా పరిశీలిస్తూ పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణ మరియు ఇతర సమస్యలను కూడా గమనిస్తున్నారు.. ఎక్కడ ఇటువంటి గొడవలు జరిగిన ట్రాఫిక్ సమస్య ఏర్పడిన తక్షణం తెలుసుకునేందుకు వీలుగా ఈ సీసీ కెమెరాలు ఉపయోగకరంగా ఉన్నాయని వారు తెలిపారు.. ఇలా గమనిస్తూ ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఇతర గొడవలు ఏర్పడిన ప్రాంతంలో వెంటనే తమ సిబ్బందిని పంపించి అక్కడి సమస్యను వెంటనే సరి చేస్తున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

# వైసీపీ నేతను పరామర్శించిన కొట్టు



**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** (పెంటపాడు) తాడేపల్లిగూడెం నియోజక వర్గం పెంటపాడుకు చెందిన వైసీపీ నేత ఉండ్రాజవరపు గోపి అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకుని మాజీ ఉప ముఖ్యమంత్రి సత్యనారాయణ మంగళ్‌వారం ఆయన కలిసి ధైర్యం చెప్పారు. బ్రెయిన్ స్ట్రోక్ శాస్త్ర చికిత్స చేయించుకున్న గోపి 11 నెలలుగా ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ధైర్యంగా ఉండమని ఏదైనా అవసరమైతే తనను కలవమని కొట్టు చెప్పారు. ఆయన వెంట పంచాయతీ వార్డు మెంబర్ మారంపూడి ఏసుదాసు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జామి కృష్ణ, చలుమూరి ప్రకాష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కదిరి భాస్కరరావు, త్రికాల ఫౌండేషన్ చైర్మన్ చేన్న జనార్ధన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడేగూడెం పట్టణ అధ్యక్షులు కులుకూరి ధర్మరాజు, బోద్దాని శ్రీనివాస్, గోక వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# కుమ్మరిలోవ రెవెన్యూ గ్రామంలో రైతులకు అపరాలు మరియు నువ్వుల సాగుపై అవగాహన..

**వ్యవసాయ శాఖ అధికారి ఏడిఏ.**

**కోటనందూరు:** కాకినాడ జిల్లా తుని నియోజ కవర్గం తుని మండలంలో కుమ్మరిలోవ గ్రామంలో వ్యవసాయ సహాయ సంచాలకులు(ఏడిఏ )యస్. బుల్లిబాబు మరియు వ్యవసాయ అధికారి బి.అశోక్ కుమార్ గ్రామంలో పర్యటించి అక్కడ ఉన్న రైతులకు వేసవి అపరాలు మరియు వేసవి నువ్వుల సాగు మీద అవగాహన మంగళవారం కల్పించడం జరిగింది. అలాగే వేసవి నువ్వులలో వచ్చే సస్యరక్షణ చర్యలు గురించి వివరించడం జరిగింది.

# కేజీబీవీని సందర్శించిన జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్,జి.సి.డి.వో.

**ముందుచూపు కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు అధికారులు..**





**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో:** మర్రిపాడు మండల కేంద్రం లోని కే.జి.బి.వి పాఠశాలను నెల్లూరు జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డి. వెంకట సుబ్బయ్య, మరియు జి.సి.డి.వో టి. మమత మంగళవారం నాడు సందర్శించడం జరిగింది.ఈ సందర్శనలో భాగంగా స్కూల్ ప్రాంగణం ను పరిశీలించి ప్రాంగణం శుభ్రంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా మధ్యాహ్నం భోజనకార్యక్రమంను పరిశీలించి మెను ప్రకారం విద్యార్థినిలకు వంటలను చేస్తున్నారని... విద్యార్థినీల తోపాటు భోజనం చేసి వంటలు రుచిగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.తదనంతరం స్టోర్ రూం,కిచెన్ ను పరిశీలించడం జరిగింది.తదుపరి స్కూల్ రికార్డ్స్ పరిశీలించి తదుపరి పాల్ ల్యాబ్ ను సందర్శించడం జరిగింది.అనంతరం విద్యార్థినులతో మాట్లాడి వారి సామర్థ్యాలను పరిశీలించారు. మంగళవారం నాడు జరుగుతున్న సాంఘిక శాస్త్రం పరీక్ష ను పరిశీలించి విద్యార్థినులకు తగు సూచనలు ఇచ్చారు.అనంతరం ఉపాధ్యాయురాలు తో మీటింగ్ ఏర్పాటు చేసి తొమ్మిదవ తరగతి పిల్లలకు జరుగుతున్న "ముందు చూపు" కార్యక్రమం గురించి చర్చించారు మరియు పదవ తరగతి ఫలితాలు 100% రావాలని తెలియజేశారు. ఇంకా విద్యార్థుల విద్యా సామర్థ్యాలను మెరుగు పరచ వలిసినది గా తెలియజేశారు.అనంతరం కొత్త భవన (జూనియర్ కాలేజి) నిర్మాణాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయినీలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో వక్స్ సవరణ బిల్లుపై వ్యతిరేకంగా ర్యాలీ..



**మర్రిపాడు / నెల్లూరు బ్యూరో :** మర్రిపాడు మండల కేంద్రంలో గల బస్టాండ్ ఆవరణంలో ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి రషీద్, జిల్లా కమిటీ సభ్యులు యస్దాని భాషా, మండల ఉపాధ్యక్షులు రంతుల్లా , జిల్లా కమిటీ సభ్యులు హిమాం ఖాసీం, జిల్లా రైతు సంఘం కార్యదర్శి మూలి వెంగయ్య,సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్ భాషా,సీఐటీయూ మండల కార్యదర్శి రత్తయ్య ఆధ్వర్యంలో వక్స్ సవరణ బిల్లుపై వ్యతిరే కంగా ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి హిందూత్వ మతోన్మాద ఎజెండా అమలులో భాగంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ముతూ అనేక దాడులు చేస్తున్నదని . లవ్ జిహాద్, ఘర్వాపసీ, కామన్ సివిల్ కోడ్, మసీదుల విధ్వంసం, మూక హత్యలతో హిందుత్వ శక్తులు తలపడుతున్నాయి. ఇప్పుడు సరికొత్తగా వక్స్ సవరణ చట్టం ద్వారా ముస్లింలు ధార్మిక, సామాజిక, సాంస్కృతిక సంస్థలపై దాడి తలపెట్టిందని..ఈ చట్టం ఆస్తుల కబ్జా చేయడానికి తప్ప, వక్స్ ఆస్తులు అభివృద్ధికి కాదు. దుర్మార్గమైన సవరణలు చేస్తూ ముస్లిం ప్రజల ఆస్తులపై యుద్ధం ప్రకటించే ఈ బిల్లును లౌకిక పార్టీలుగా చెప్పుకునే టిడిపి, జనసేన తో సహ మరికొన్ని పార్టీలు తమ స్వార్ధ ప్రయోజనాలకై బలపరచడంతో నిన్న ఈ బిల్లు ఆమోదం పొందింది. టిడిపి జనసేనల వైఖరి లౌకికత్వానికి విఘాతం కలిగించాయనిఅన్నారు అనంతరం వారు మాట్లాడుతూ సిపిఎం సహా ప్రతిపక్షాలు ఈ బిల్లును పార్లమెంటులో గట్టిగా ఎదుర్కొన్నాయని,ఒకసారి వక్స్ చేయబడిన ఆస్తులు శాశ్వతంగా వక్స్ ఆస్తులుగా ఉంటాయని వాటి స్వభావాన్ని మార్చే అధికారం ఎవరికి లేదని సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడింది. భారత రాజ్యాంగంలోని 25,29,30 తదితర నిబంధనకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడింది.మసీదులు, దర్గాలు, స్మశానాలు ఇప్పుడు మరింత ప్రమాదంలో పడతాయని,లక్షల ఎకరాల వర్ఫ్ ఆస్తులు కొల్లగొట్టబడతాయి. ఇతర మతాలవారు వక్స్ బోర్డుల్లో సభ్యుల్లో చేర్చి వాటిని వివాదాస్పదం చేసే కుట్ర ఈ సవరణ బిల్లులో ఉన్నది. ఇది భారత ప్రజలను మతపరంగా విభజించే కుట్రలో భాగంగా చేయబడింది. దీన్ని వ్యతిరేకించాలి. ప్రతిఘటించాలి. ఇది కేవలం ముస్లింలే కాదు మొత్తం లౌకిక శక్తులు సమైక్యంగా ముందడుగు వేయాలని కోరుచున్నదని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా...

**సమాజ సేవకురాలు డాక్టర్ బోడపాటి కాంతం.**



**కోటనందూరు:** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం, ఎస్.అగ్రహారం లో రమణ ,జ్యోతి బాబు, పౌలు రాజు, నాగరాజు రాజారత్నం , పెద్దబ్బులు, రాజ్ కుమార్ ,సత్యవంతుడు ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ నూతన విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా డాక్టర్ బోడపాటి కాంతం పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం తుని నియోజకవర్గంలో తేటగుంట గ్రామంలో న్యాయవాది కే ప్రశాంత్, వి రాజేష్ , కానిస్టేబుల్ శ్రీను, కడిమి లోవరాజు, దుర్గారావు, జి శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ ఆశయాలు రాజ్యాంగ విధానాలు తెలియజేసి అందరూ విద్యావంతులు కావాలని ఆ రోజే అంబేద్కర్ కలలు కన్న స్వరాజ్యం వస్తుందని అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని కోటనందూరు , తుని టౌన్ లో వీర వరపు పేటలో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గొల్ల అప్పారావు సెంటర్, సిఎంఆర్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహాలకు స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి అంబేద్కర్ యొక్క రాజ్యాంగ విధి విధానాలు ప్రజలందరికీ అనువుగా ఉండే విధంగా అన్ని వర్గాల వారికి సమన్యాయంతో ఉండే విధంగా రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బోడపాటి కాంతులతో పాటు ముంత సుమతి, నాగ శ్రీవల్లి, వేద కాంత్, హేమ కాంత్, లోహిత్ ధనరావు, రత్నకుమారి, అపర్ణ స్థానిక నాయకులు, అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన పట్టణంగా తీర్చిదిద్దుతా

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్





**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ఆహ్లాదకరమైన, ఆరోగ్యవంతమైన పట్టణంగా తాడేపల్లిగూడెం ను తీర్చి దిద్దుతానని స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ చెప్పారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో నిధులు రాకుండా అడ్డుకోవడంతో పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కుం టుబడ్డాయని ఆయన విమర్శించారు. పట్టణంలోని ఒకటో వార్డు 32వ వార్డులో ఆయన మంగళవారం పర్యటించారు. 2014 -19 మధ్య పురపాలక సంఘానికి సంబంధించి న స్థలంలో ఒకటవ వార్డులో అంతర్గత క్రీడావేదికను ( ఇండోర్ స్టేడియం), 32వ వార్డులో ఈతకొలను(స్విమ్మింగ్ పూల్) నిర్మాణానికి పురపాలక సంఘ సభ్యుల సమావేశంలో తీర్మానికి శంకుస్థాపన చేశామన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఈ రెండు పనులు నిర్లక్ష్యానికి గురి అయినందున నేడే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా అన్ని సదుపాయాలతో తన సొంత నిధులు రెండు కోట్ల 30 లక్షల రూపాయలతో నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ఆ నాటి శాసనసభ్యులు మాణిక్యాలరావు తో కలిసి తీసుకున్న నిర్ణయాన్ని వైసీపీ ప్రభుత్వం నిధులు నిలిపివేయడంతో పనులు ముందుకు సాగలేదు అన్నారు. తమ హయాంలో నిజాయితీగల గుత్తేదారుతో నిష్పక్షపాతంగా నాలుగు నెలల్లో పనులను పునరుద్ధరిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ మన ఊరు -మన తాడేపల్లి గూడెం అన్న నినాదంతో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ యజ్ఞానికి సహకరించాలని కోరారు. నిరుప యోగంగా ఉన్న మురుగునీరును తోడించి, చెట్లు తొలగించాలని, పల్లపు నేలను మెరక చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షు డు వర్తనపల్లి కాశి, పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్లాబాబి, పైబోయిన వెంకట్రామయ్య, పాలూరి వెంకటేశ్వరరావు, కాళ్ళ గోపికృష్ణ, ముఖేష్, మద్దాల మణికుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కాపాడండి..




**ఉదయ గిరి:** శ్రీ పొట్టి శ్రీరా ములు నెల్లూరు జిల్లా వింజమూరు మం డలం కాటేపల్లి రెవిన్యూ విలేజ్ లో ప్రభుత్వ భూములు కాపాడాలి అంటూ సర్పంచ్ ముప్పూరు విజయ లక్ష్మమ్మ మరియు బండి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు వింజమూరు తహసిల్దార్ నీ కలసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో పశువులకు, ఆహారంగా ఉన్న వేప చెట్లను, తుమ్మ చెట్లను రాత్రికి రాత్రే జెసిబి లతో చెట్లు పీకి చదును చేసి ఆక్రమించే కార్యక్రమం చేస్తున్నారని దీనికి స్థానిక ఎంపీటీసీ కుమారుడు పల్లా.మధు సారథ్యం వహిస్తున్నాడని పంచాయతీ సంబంధించిన వార్డు మెంబర్ భర్త పల్లా వెంకటేశ్వర్లు ఆక్రమించేటందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు.100 సంవత్సరాలుగా మేము వాటికి జోలికి పోలేదని అలాంటిది వీరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని వీరి పై చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రతిభ విజ్ఞాన సమితి అధ్యక్షులు ప్రసాద్ ను సత్కరించిన మార్నింగ్ కాఫీ క్లబ్....



**భీమవరం :** భీమవరం ప్రతిభ విజ్ఞాన సమితి అధ్యక్షులుగా నియ మితులైన కోట్ల ప్రసాద్ ను మార్నింగ్ కాఫీ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు, కారుమూరి సత్యనారాయణ మూర్తి, కోట్ల నాని, పిఆర్వో భట్టిప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయని, ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా చిత్తశుద్ధితో నిర్వర్తించాలని అన్నారు. ప్రసాద్ గతంలో కూడా ఎన్నో పదవులను చేసారని, రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం ప్రసాద్ ను సత్కరించారు. సంకా బాబు, సన్నిధి గుప్తా, కొప్పర్తి అప్పారావు, బొండా హనుమంతరావు, మానేపల్లి రవి చిన్నారావు, సకల కుమార్, కంచర్ల భాస్కరరావు గుప్త, కురిశెట్టి సతీష్, కొల్లేపర్ల సుబ్బారావు, కురిశెట్టి శ్రీని వాసఅప్పారావు, సభ్యులు పాల్గొన్నారు

# ఐపీఎల్ గాలి తీసిన సూపర్ స్టార్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025, 18వ ఎడిషన్ రసవత్తరంగా సాగుతోంది. ఎట్టకేలకు చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఓ మ్యాచ్‌లో గెలిచింది. లక్నో సూపర్ జెయింట్స్‌పై విజయఢంకా మోగించింది. ఈ టోర్నమెంట్‌లో సీఎస్‌కేకు ఇది రెండో గెలుపు మాత్రమే. ఇప్పటివరకు ఆడిన ఏడు మ్యాచ్‌లల్లో రెండింట్లో నెగ్గింది. మొత్తం నాలుగు పాయింట్లతో టేబుల్‌లో అట్టడుగున నిలిచింది.నేడు- పంజాబ్ కింగ్స్, కోల్‌కత నైట్ రైడర్స్ తలపడనున్నాయి. ఈ సాయంత్రం 7:30 గంటలకు ముల్లాన్‌పూర్ స్టేడియంలో మ్యాచ్ మొదలవుతుంది. ఈ రెండు జట్లు కూడా తాము ఆడిన చివరి మ్యాచ్‌లల్లో ఘన విజయాన్ని సాధించినవే. వాటి ఖాతాలో ఆరు చొప్పున పాయింట్లు ఉన్నాయి. పాయింట్ల పట్టికలో 5, 6 స్థానాల్లో ఉన్నాయి. కోట్లాదిమందిని టీవీలకు అతుక్కుపోయేలా చేస్తోన్న ఐపీఎల్, క్రికెట్ టోర్నమెంట్లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు సాకర్ సూపర్ స్టార్ కెవిన్ డీ బ్రునె. యూరప్‌లో క్రికెట్‌ను ఎవరూ చూడరని చెప్పాడు. ఆ గేమ్‌కు ఏ మాత్రం ఆదరణ లేదని పేర్కొన్నాడు. మాంచెస్టర్ సిటీ ఫుట్ బాల్ క్లబ్‌కు ప్రాతినిధ్యాన్ని వహిస్తోన్నాడు కెవిన్. ఆ జట్టు మిడ్ ఫీల్డర్.సిటీ మీడియా టీమ్ కోసం నిర్వహించిన ఓ ఏఐ షోడౌన్ అనే గేమ్ షోలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా షో ప్రజెంటర్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చాడు. యూరప్‌లో అయిదు మోస్ట్ పాపులర్ స్పోర్ట్స్ ఏదంటూ అడిగిన ప్రశ్నకు తొలుత అతను సరైన సమాధానం చెప్పలేకపోయాడు.దీనితో ప్రజెంటర్ జోక్యం చేసుకుని ఓ లిస్ట్ ఇచ్చాడు. ఇందులో- ఫుట్‌బాల్, క్రికెట్, బాస్కెట్‌బాల్, టెన్నిస్, ఫార్ములా 1 గేమ్స్ ఉన్నాయి. క్రికెట్‌కు రెండో స్థానం ఇవ్వడం పట్ల కెవిన్ అభ్యంతరం వ్యక్తం చేశాడు. యూరప్‌లో అత్యంత ప్రజాదరణ పొందన స్పోర్ట్స్‌లో క్రికెట్‌కు రెండో స్థానం అనేది పచ్చి అబద్ధమని అన్నాడు.యూరప్‌లో క్రికెట్ ఎవరు చూస్తారంటూ షో ప్రజెంటర్‌కు ఎదురు ప్రశ్న వేశాడు. క్రికెట్‌ను ఎగబడి చూస్తారని తాను అనుకోవట్లేదని వ్యాఖ్యానించాడు. ఈ లిస్ట్‌లో ఆయా స్పోర్ట్స్‌కు ఇచ్చిన ర్యాంక్‌లన్నీ కూడా నిజమేనంటూ ధృవీకరించినప్పటికీ- కెవిన్ మాత్రం వెనక్కి తగ్గలేదు. క్రికెట్‌కు ఆదరణ లేదనే మాటకు కట్టుబడి ఉన్నానని చెప్పాడు.ఈ కామెంట్స్- సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. క్రికెట్ ప్రేమి కులు దీనిపై ఘాటుగా రిప్లై ఇస్తోన్నారు. అంతర్జాతీయంగా క్ర ి కెట్ ఆడే యూరప్ దేశాల్లో ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఐర్లాండ్ ఉ న్నాయని గుర్తు చేశారు. ఆమ్‌స్టర్‌డామ్‌లో ఒక్కసారి తిరిగితే- ఐపీఎల్ ప్రపంచంలోకి వెళ్లినట్టవుతుందని, లీసెస్టర్‌లో 75 శా తం మంది క్రికెట్‌ను ఇష్టపడతారంటూ కామెంట్స్ పోస్ట్ చేశారు.

# తండ్రి త్యాగం.. ఐపీఎల్ లోకి ఎంట్రీ ఇచ్చిన మరో తెలుగు కుర్రాడు.. ఎవరీ షేక్ రషీద్



మరో తెలుగు కుర్రాడు ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చాడు. తన తండ్రి త్యాగం ఇప్పుడు అద్భుతమైన ఫలితాలు ఇస్తోంది. గుంటూరు కారం ఘాటులా రెచ్చిపోతూ తొలి మ్యాచ్ లోనే అదిరిపోయే బ్యాటింతో అందరి మనసులు గెలుచుకున్నాడు. భారత్ కు మరో భవిష్యత్తు స్టార్ దొరికాడు.. అతనే షేక్ రషీద్. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025లో ఎంఎస్ ధోని టీమ్ చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) తరఫున అరంగేట్రం చేసిన తెలుగు యంగ్ ప్లేయర్ షేక్ రషీద్ అద్భుతమైన ఆటతో ఆకట్టుకున్నాడు. సోమవారం లక్నో సూపర్ జెయింట్స్ జరిగిన మ్యాచ్‌లో తొలిసారి ఐపీఎల్‌లో అడుగుపెట్టి 19 బంతుల్లో 27 పరుగుల మంచి ఇన్నింగ్స్ ను ఆడాడు. అతని ఇన్నింగ్స్ చిన్నదే అయినా.. అద్భుతమైన షాట్స్ తో అలరించాడు. షేక్ రషీద్ అడిన షాట్స్ చూసి అతని ఆటలో విరాట్ కోహ్లీ షేడ్స్ ఉన్నాయని కామెంటర్స్ పేర్కొనడం మనోడి ఆటతీరు ఎలా ఉందనేది చెబుతోంది. తన ఇన్నింగ్స్‌లో 6 బౌండరీలు బాది 142.11 స్ట్రైక్ రేట్ తో ఆటను కొనసాగించాడు. వరుస ఓటములతో ఇబ్బంది పడుతున్న ధోనీ టీమ్ కు భరోసా ఇస్తూ.. తన ఫస్ట్ ఇంప్రెషన్‌తోనే ఫ్యాన్స్‌ను మెప్పించాడు.ఎవరీ షేక్ రషీద్? ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన షేక్ రషీద్ టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్. దిల్ షుఖ్ నగర్, హైదరాబాద్‌లోని స్పోర్టివ్ క్రికెట్ క్లబ్ ద్వారా తన క్రికెట్ జర్నీ మొదలుపెట్టాడు. డొమెస్టిక్ క్రికెట్‌లో ఆంధ్రప్రదేశ్ తరఫున అద్భుతంగా రాణించిన ఈ యంగ్ ప్లేయర్ ను చెన్నై సూపర్ కింగ్స్ 2023లోనే జట్టులోకి తీసుకుంది. కానీ, తొలిసారి ఐపీఎల్ ప్లేయింగ్ 11లో ఆడే అవకాశం ఇప్పుడు లభించింది. షేక్ రషీద్‌ను క్రికెటర్ చేయాలనే ఆశతో అతని తండ్రి షేక్ బలీషా తన ప్రైవేట్ బ్యాంక్ ఉద్యోగాన్ని వదిలేసారు. మెరుగైన శిక్షణ కోసం ప్రతిరోజూ రషీద్‌ను మంగళగిరి నుండి 40 కిలోమీటర్ల దూరంలోని నెట్ ప్రాక్టీస్‌కు తీసుకెళ్లేవారు. తండ్రి త్యాగం నేడు ఫలించింది. తన కొడుకును భారత భవిష్యత్తు సూపర్ స్టార్ అయ్యే ట్రాక్ లోకి తీసుకువచ్చింది.అండర్-19 ప్రపంచకప్ ఛాంపియన్ షేక్ రషీద్

2022లో యష్ ధూల్ నేతృత్వంలో భారత్ అండర్-19 ప్రపంచకప్ గెలిచిన సమయంలో షేక్ రషీద్ వైస్ కెప్టెన్ గా ఉన్నాడు. అతను ఆ టోర్నమెంట్‌లో 4 మ్యాచ్‌ల్లో 201 పరుగులు చేసి టీమ్‌కు కీలకమైన ఇన్నింగ్స్ లను ఆడాడు. సెమీఫైనల్లో 94 పరుగులు, ఫైనల్లో అర్ధశతకం కొట్టిన షేక్ రషీద్.. భారత్ విజయంలో కీ ప్లేయర్ పాత్ర పోషించాడు.దేశవాళీ క్రికెట్ లో అదరిపోయే నాక్ లు ఆడిన షేక్ రషీద్ ను చెన్నై సూపర్ కింగ్స్ 2025 మెగా వేలంలో రూ. 30 లక్షలకు కొనుగోలు చేసింది. ఎట్టకేలకు ఇప్పుడు మైదానంలో అడుగుపెట్టి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. ఐపీఎల్‌లో అద్భుతంగా తన ప్రయాణం ఇప్పుడే మొదలైంది. తొలి మ్యాచ్ లో మంచి నాక్ ఆడిన షేక్ రషీద్ భవిష్యత్తులో అతనిపై నమ్మకంగా ఉంది.

# క్రెడిట్ కార్డును గూగుల్‌పే, ఫోన్‌పేకి ఎలా లింక్ చేసుకోవాలో తెలుసా స్టెప్ బై స్టెప్ ప్రాసెస్




యూపీఐ పేమెంట్స్ చేసే సమయంలో మన సేవింగ్స్ అకౌంట్ నుంచి డబ్బులు కట్ అవుతానే విషయం తెలిసిందే. అందుకే యూపీఐ యాప్‌లో రిజిస్టర్ చేసుకునే సమయంలో మన డెబిట్ కార్డును ఉపయోగిస్తుంటాం. అయితే యూపీఐ సేవలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రెడిట్ కార్డులను కూడా లింక్ చేసుకునే వెసులుబాటును కల్పించింది నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా. అయితే కేవలం రూపే కార్డు ఉన్న వారు మాత్రమే దీనికి అర్హులు. ప్రస్తుతం దాదాపు అన్ని రకాల బ్యాంకులు రూపే క్రెడిట్ కార్డులను జారీ చేస్తున్నాయి. ముఖ్యంగా ఎస్‌బీఐ, యాక్సిస్, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ వంటివి రూపే క్రెడిట్ కార్డులను అందిస్తాయి. క్రెడిట్ కార్డును మీ యూపీఐకి ఎలా లింక్ చేసుకోవాలో అర్థం కావడం లేదా? గూగుల్ పే, ఫోన్‌పే యాప్‌కి క్రెడిట్ కార్డును ఎలా లింక్ చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. గూగుల్ పేలో ఎలా చేసుకోవాలంటేఇందుకోసం ముందుగా గూగుల్ పే యాప్‌ని ఓపెన్ చేయాలి. ఆ తర్వాత మీ ప్రొఫైల్ పిక్‌పై క్లిక్ చేసింది. మేనేజ్ పేమెంట్స్ ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. అందులో కనిపించే 'యాడ్ రూపే క్రెడిట్ కార్డ్' ఆప్షన్‌ను ఎంచుకోండి.అనంతరం మీ కార్డుపై ఉండే సీవీ నెంబర్, ఎక్స్పైరీ డేట్, కార్డు నెంబర్ వంటి వివరాలను ఎంటర్ చేయాలి. వెంటనే మీ ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. దానిని ఎంటర్ చేస్తే చాలు క్రెడిట్ కార్డు యూపీఐ యాక్టివేట్ అవుతుంది.

దీంతో ఇకపై మీరు గూగుల్ పే ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి మీ క్రెడిట్ కార్డు నుంచి కూడా పేమెంట్స్ చేసుకోవచ్చు.

ముందుగా మీ ఫోన్‌లో ఫోన్‌పే యాప్‌ను ఓపెన్ చేయండి. అనంతరం మీ ప్రొఫైల్ పిక్‌పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత మేనేజ్ పేమెంట్స్ అనే ఆప్షన్‌ను ఎంచుకోండి. అందులో కనిపించే 'రూపే ఆన్ యూపీఐ' ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోండి.

యాడ్ కార్డ్ ఆప్షన్‌ను క్లిక్ చేసి మీ బ్యాంక్ అకౌంట్‌ను సెలక్ట్ చేసుకోవాలి. వెంటనే మీ కార్డు యాడ్ అవుతుంది.

ఆ తర్వాత యూపీఐ పిన్‌ను సెట్ చేసుకోవాలి.

# గూగుల్ లేఅఫ్స్ 2025 హైదరాబాద్ బెంగళూరులో భారీగా ఉద్యోగాలు ఊడినట్టేనా




టెక్ దిగ్గజం గూగుల్ గ్లోబల్ తొలగింపుల రిపోర్టుల మధ్య భారత్ పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. గూగుల్ మాతృ సంస్థ అయిన ఆల్ఫాబెట్ తాజాగా ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైసెస్ విభాగం నుంచి వందలాది ఉద్యోగాలను తొలగించిన నేపథ్యంలో ఇప్పుడు భారత్‌లోని హైదరాబాద్, బెంగళూరు కార్యాలయాల్లో కూడా చాలా మార్పులకు సిద్ధమవుతోందని రిపోర్టులు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా యాడ్, సేల్స్, మార్కెటింగ్ విభాగాల్లో ఉద్యోగులపై ప్రభావం పడే అవకాశముందని బిజినెస్ స్టాండర్స్ నివేదిక పేర్కొంది. 2025 జనవరిలో గూగుల్ వాలంటరీ ఎగ్జిట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. అలాగే, కొన్ని రోల్స్ ను కూడా తొలగించింది. ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైసెస్ టీమ్‌లను కలిపినప్పటి నుంచి తాము మరింత మెరుగైన, సమర్థవంతంగా పనిచేసేందుకు కృషి చేస్తున్నామనీ, ఇందులో కొంతమంది ఉద్యోగులను తొలగించడమూ కూడా భాగంగా ఉందని గూగుల్ ప్రతినిధి ఒకరు తెలిపారు. భారతదేశంలోని ఇంజనీరింగ్ ఉద్యోగులకు సంబంధించి, లేఅఫ్స్ చేయకుండా వారిని రెవెన్యూ ఆధారిత ప్రాజెక్టులవైపు మళ్లించే యోచనలో కూడా గూగుల్ ఉందని సమాచారం. అయితే ప్రకటన, మార్కెటింగ్, సేల్స్ విభాగాల్లో కొన్ని రోల్స్ తొలగించే అవకాశం ఉంది.గూగుల్ గ్లోబల్ లేఆఫ్స్ కారణంగా చాలా ప్రాంతాల్లో ఉద్యోగులపై ప్రభావం పడింది. అయితే, ఇండియాలో తక్కువ ప్రభావం ఉంటుందని కూడా సమాచారం. కానీ యూఎస్, యూకే, యూరోప్ ప్రాంతాల్లో అయితే ఎక్కువ ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉంది.

2023లో గూగుల్ దాదాపు 12,000 ఉద్యోగాలను తొలగించింది, ఇది మొత్తం గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో 6 శాతం.

# 43 ఏళ్లు.. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ఇవ్వాల్సిన వయసులో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్




43 ఏళ్లు.. సహజంగా క్రికెట్ లో ఈ వయసు వారు రిటైర్ అయి దాదాపు ఏడెనిమిదేళ్లు అయి ఉంటుంది. అంటే.. 35 ఏళ్లు దాటితే క్రికెటర్లలో శక్తి సన్నగిల్లుతుంటుంది. ఆపై ఫామ్, కంటి చూపు తగ్గుతాయి. దీంతో రన్స్ కొట్టలేక వెటరన్స్ గా మారిపోతుంటారు43 ఏళ్లు.. సహజంగా ఈ వయసుకు క్రికెటర్లు మాజీలు అయిపోయి కామెంట్రీ బాక్స్ లలో కనిపిస్తుంటారు. లేదా టీవీల ముందు షోలు, కామెంట్రీలు చేసుకుంటూ ఉంటారు.43 ఏళ్లు.. ఈ వయసుకు వచ్చేసరికి కొందరు మాజీ క్రికెటర్లు రిటైర్ అయిపోయి మ్యాచ్ అఫీషియల్స్ (అంపైర్లు, రిఫరీలు) అవుతుంటారు. ఇక రవిశాస్త్రి వంటి వాగ్దాటి ఉన్న మరికొందరు పోస్ట్ మ్యాచ్ ప్రజంటేషన్ లలో పాల్గొంటూ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ లు ఇస్తుంటారు.కానీ, మహేంద్ర సింగ్ ధోనీ మాత్రం 43 ఏళ్ల వయసులో మళ్లీ జట్టుకు కెప్టెన్ అయ్యాడు. అంతేకాదు.. ఇప్పుడు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా కూడా నిలిచాడు. సోమవారం చెన్నై సూపర్ కింగ్స్-లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో ధోనీలోని పాత ఫినిషర్ బయటకు వచ్చాడు.11 బంతుల్లో 26 పరుగులు చేసిన ధఓనీ.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. ఈ క్రమంలో 2014 నాటి లీగ్ రికార్డును తిరగరాశాడు.ఇప్పుడు ధోనీ వయసు 43 ఏళ్ల 280 రోజులు. తాజాగా మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలవడం ద్వారా ఐపీఎల్ చరిత్రలో ఈ అవార్డు గెలుచుకున్న అతిపెద్ద వయస్కుడు అయ్యాడు. గతంలో 2014లో ప్రవీణ్ తాంబే రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతూ కోల్ కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు పొందారు. అప్పటికి అతడి వయసు 42 సంవత్సరాల 208 రోజులు. దీనిని ధోనీని ఇప్పుడు తిరగరాశాడు.

# పంజాబ్ మళ్లీ గాడిన పడుతుందా కోల్‌కతా గెలుపు సాధిస్తుందా



శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలోని కోల్‌కతా నైట్ రైడర్స్ గతేడాది ఐపీఎల్‌ఛాంపియన్‌గా నిలిచింది. దాదాపు పదేళ్ల తర్వాత కోల్‌కతాకు శ్రేయస్ ఐపీఎల్ టైటిల్ అందించాడు. కట్ చేస్తే.. కోల్‌కతా నుంచి బయటకు వచ్చిన అయ్యర్‌ను మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ భారీ ధరకు దక్కించుకుంది. జట్టు పగ్గాలను కూడా అప్పగించింది. ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన పంజాబ్ కింగ్స్ మూడింట్లో గెలిచి జోరు మీదుంది. ఈ రోజు (ఏప్రిల్ 15) ముల్లాన్‌పూర్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ జట్లు తలపడుతున్నాయిఇప్పటివరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన పంజాబ్ మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉంది. ఇక, ఐపీఎల్ చరిత్రలో పంజాబ్ కింగ్స్, కోల్‌కతా జట్లు 33 సార్లు తలపడ్డాయి. వాటిల్లో కోల్‌కతా జట్టు 21 సార్లు విజయం సాధించింది. ఇక, పంజాబ్ కేవలం 12 మ్యాచ్‌ల్లో మాత్రమే గెలుపొందింది. ముల్లాన్‌పూర్ పిచ్ కూడా బ్యాటింగ్‌కు సహకరిస్తుంది. అయితే టాస్ గెలిచిన జట్టు బౌలింగ్ ఎంచుకోవడం మంచిది. ప్రారంభంలో పిచ్ పేసర్లకు సహకరిస్తుంది. మ్యాచ్ గడిచే కొద్ది బ్యాటింగ్ చేయడం సులభమవుతుంది. ఈ పిచ్‌లో ఛేజింగ్ చేయడం సులభం.ఈ పిచ్‌లో మొదట బ్యాటింగ్ చేసే జట్టు సులభంగా 180-190 పరుగులు చేయగలుగుతుంది. ఒకవేళ 160 కంటే తక్కువ పరుగులు మాత్రమే చేస్తే ఛేజింగ్ జట్టు సునాయాసంగా గెలిచే అవకాశం ఉంటుంది. ముల్లాన్‌పూర్ హోమ్ గ్రౌండ్ అయినప్పటికీ ఇక్కడ పంజాబ్‌కు అంత మంచి రికార్డు లేదు. ఇక్కడ ఇప్పటిరకు ఏడు మ్యాచ్‌లు ఆడిన పంజాబ్ కేవలం రెండింట్లో మాత్రమే గెలుపొందింది. ఈ పిచ్ మీద కోల్‌కతా బౌలర్ సునీల్ నరైన్‌కు మంచి రికార్డు ఉంది. ఈ పిచ్‌లో గతేడాది ఒక మ్యాచ్‌లో ఐదు వికెట్లు తీశాడు.

# పంజాబ్ కోల్‌కతా.. ఇరు జట్లలో కీలక ఆటగాళ్లు వీరే




ఐపీఎల్ మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. పాయింట్ల పట్టికలో ఐదు, ఆరు స్థానాల్లో ఉన్న కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ జట్లు ఈ రోజు (ఏప్రిల్ 15) ముల్లాన్‌పూర్ వేదికగా తలపడుతున్నాయి. శ్రేయస్ అయ్యర్ గతేడాది సారథ్యం వహించిన జట్టు, ఇప్పుడు నాయకత్వం వహిస్తున్న టీమ్ తొలిసారి తలపడుతున్నాయి. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన పంజాబ్ మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉంది. ఆరు మ్యాచ్‌లు ఆడిన కోల్‌కతా మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో ఉంది పంజాబ్ కింగ్స్ జట్టును అటు కెప్టెన్‌గా, ఇటు బ్యాటర్‌గా శ్రేయస్ అయ్యర్ ముందుండి నడిపిస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో అయ్యర్ 250 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో నాలుగో స్థానంలో ఉన్నాడు. ఇక, ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య అద్భుత సెంచరీతో సత్తా చాటాడు. అలాగే ప్రభ్‌సిమ్రన్ సింగ్ కూడా మంచి టచ్‌లో కనిపిస్తున్నాడు. మిడిలార్డర్‌లో నేహల్ వధేరా కీలక పరుగులు చేస్తున్నాడు. ఇక, స్టోయినిస్, మ్యాక్స్‌వెల్ మాత్రం ఇంకా ఫామ్‌లోకి రావాల్సి ఉంది. బౌలింగ్‌లో అర్ష్‌దీప్, ఛాహల్ మాత్రమే రాణించగలుగుతున్నారు.పంజాబ్ తరహాలోనే కోల్‌కతాకు కూడా కెప్టెన్ అజింక్య రహానేనే కీలక ఆటగాడిగా ఉన్నాడు. ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో 204 పరుగులు చేశాడు. ఓపెనర్లు సునీల్ నరైన్, డికాక్ కూడా తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. మిడిలార్డర్‌లో వెంకటేష్ అయ్యర్ మాత్రమే చెప్పుకోదగ్గ స్థాయిలో పరుగులు చేశాడు. రింకూ సింగ్, రమణ్‌దీప్, రస్సెల్ జట్టును గెలిపించే ప్రదర్శనలు చేయాల్సి ఉంది. ఇక, స్పిన్ విభాగంలో కోల్‌కతా చాలా పటిష్టంగా కనబడుతోంది. నరైన్, వరుణ్ చక్రవర్తి, మొయిన్ అలీ ప్రత్యర్థులను ముప్పు తిప్పలు పెడుతున్నారు.తుది జట్లు:పంజాబ్ కింగ్స్ (అంచనా): ప్రభ్‌సిమ్రన్ సింగ్, ప్రియాంశ్ ఆర్య, శ్రేయస్ అయ్యర్, మార్కస్ స్టోయినిస్, నేహల్ వధేరా, మ్యాక్స్‌వెల్, శశాంక్ సింగ్, ఒమర్జాయ్, మార్కో జాన్సన్, అర్ష్‌దీప్, ఛాహల్‌కోల్‌కతా నైట్ రైడర్స్ (అంచనా): సునీల్ నరైన్, క్వింటన్ డికాక్, రహానే, రఘువంశీ, వెంకటేష్ అయ్యర్, రింకూ సింగ్, రస్సెల్, రమణ్‌దీప్, హర్షిత్ రాణా, స్పెన్సర్ జాన్సన్/మొయిన్ అలీ, వరుణ్ చక్రవర్తి

# దేశీయ సూచీలకు బంపర్ బూస్ట్.. సెన్సెక్స్ 1500 పాయింట్లు జంప్..



ఇటీవల వరుస నష్టాలతో కునారిల్లిన దేశీయ సూచీలు రికవరీ బాట పట్టాయి. భారీ లాభాలను ఆర్జించాయి. ఆకర్షణీ యంగా ఉన్న హెవీ వెయిట్ షేర్లతో పాటు మిడ్, స్మాల్ క్యాప్ విభాగాల్లో కొనుగోళ్లు మార్కెట్లను పరుగులు తీయించాయి. వివిధ దేశలపై టారిఫ్‌లకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విరామం ప్రకటించడంతో అమెరికా మార్కెట్లు లాభాలతో ముగిశాయి. అంతర్జాయతీ మార్కెట్లలో సానుకూలాంశాలతో పాటు చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో పయనించాయి. గత శు క్రవారం ముగింపు (75, 157)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం 1600 పాయింట్లకు పైగా లాభంతో ప్రారంభమైన కొనసాగింది.

# నాగ చైతన్యకు షాక్..అతని వైపే సమంత మొగ్గు



'ఏమాయ చేశావే' సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అయిన సమంత.. మహేష్ బాబుతో నటించిన 'దూకుడు' సినిమాతో స్టార్ హీరోయిన్ హోదా సంపాదించింది. అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా సమంత ఎదిగారు. ఎన్టీఆర్, మహేష్ బాబు, అల్లు అర్జున్, రామ్ చరణ్ వంటి హీరోలతో సమంత నటించారు. ఇదే సమయంలో తమిళంలో కూడా నటించి మంచి గుర్తింపు దక్కించుకున్నారు. అయితే ఆమె వైవాహిక జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంది. సమంత హీరో నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు.పెళ్లైన కొన్నాళ్లకే వీరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తడంతో ఈ జంట విడాకులు తీసుకున్నారు.ఇదే సమయంలో సమంత కొంతకాలం మయసైటీస్ అనే వ్యాధితో బాధపడ్డారు. ఆర్యోగం సహకరించక పోవడంతో సమంత సినిమాలు చేయడం తగ్గించింది. నాగచైత్యన్యతో విడిపోయిన తరువాత చాలా సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తుందామె. విజయ్ దేవరకొండతో కలిసి నటించిన 'ఖుషి' తరువాత ఆమె మళ్లీ వెండితెర మీద కనిపించింది లేదు. బాలీవుడ్ వెబ్ సిరీస్‌లో మాత్రం ఆమె కనిపించారు.ఈ క్రమంలోనే బాలీవుడ్ 'సిటాడెల్ (హనీ, బన్నీ)' అనే వెబ్ సిరీస్‌లో నటించారు.ఈ వెబ్ సిరీస్‌లో వరుణ్ ధావన్ హీరోగా నటించాడు.ప్రేక్షకుల ముందు కొచ్చిన ఈ సినిమా మిక్స్‌డ్ టాక్‌ను సొంతం చేసుకుంది. హీరో వరుణ్ ధావన్‌తో ఘాటైన లిప్ లాక్ సన్నివేశాల్లో సమంత నటించారు. ప్రస్తుతం సమంత చేతిలో రెండు సినిమాలు ఉన్నాయి.సమంత నిర్మాతగా కూడా మారబోతున్నారు. ఆమె నిర్మాతగా ఓ సినిమా తెరకెక్కుతుంది. 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై మొదటి ప్రాజెక్ట్‌గా 'శుభం'షూటింగ్ పూర్తైనట్లు సమంత వెల్లడించింది. అంతేకాకుండా దీనికి సంబంధించిన టీజర్‌ను కూడా రిలీజ్ చేసింది. ఇదిలా ఉంటే తాజాగా ఓ టీవీ ఛానెల్ రిపోర్టర్ సమంతను ఆసక్తికరమైన ప్రశ్నను సంధించాడు.మూడు చాక్లెట్లు ఇచ్చి ఇవి ఇండస్ట్రీలో ముగ్గురు స్వీట్ పర్సన్స్‌కి ఇవ్వాల్సి వస్తే ఎవరికి ఇస్తారని సమంతను సదరు రిపోర్టర్ ప్రశ్నించాడు.

## 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రానికి ఇళయరాజా నోటీసులు.. క్షమాపణ తోపాటు 5 కోట్లు డిమాండ్



అజిత్ అభిమానుల భారీ అంచనాల మధ్య ఏప్రిల్ 10న విడుదలైన చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. 'విడాముయార్చి' అభిమానులను నిరాశపరచడంతో, ఆదిక్ రవిచంద్రన్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' అభిమానుల అంచనాలను అందుకుంటుందా? అని అభిమానులు ఎదురు చూస్తుండగా... అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే ఫుల్ టైమ్ ఎంటర్టైన్మెంట్ చిత్రంగా 'గుడ్ బ్యాడ్ అగ్లీ' విడుదలై థియేటర్లలో వసూళ్ల వర్షం కురిపిస్తోంది.రెండు మిలియన్ టిక్కెట్లు అమ్మకం:నాలుగు రోజుల్లోనే అజిత్ 'విడాముయార్చి' సినిమా లైఫ్ టైమ్ కలెక్షన్లను బద్దలు కొట్టిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఇప్పటి వరకు రెండు మిలియన్ టిక్కెట్లు అమ్ముడయ్యాయని అధికారికంగా ప్రకటించారు.గుడ్ బ్యాడ్ అగ్లీ కలెక్షన్లు:మరిన్ని థియేటర్లలో సినిమా హౌస్ ఫుల్ కావడంతో, ఈ సినిమా వసూళ్లు కొద్ది రోజుల్లోనే రూ.200 కోట్లకు చేరుకుంటాయని థియేటర్ యజమానులు చెబుతున్నారు. చాలా సంవత్సరాల తర్వాత అజిత్‌కు గుడ్ బ్యాడ్ అగ్లీ సూపర్ హిట్ ఇవ్వడంతో, సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ ఈ సినిమాలో దాదాపు 9 పాత పాటలను మళ్లీ ఉపయోగించారు.రూ.5 కోట్ల నష్టపరిహారం కోరుతూ నోటీసు:ముఖ్యంగా ఇళయరాజా సంగీతం అందించిన "ఎన్ జోడి మంజా కురువి, ఇళమై ఇదో ఇదో, ఒత్త రూపా తారేన్ వంటి పాటలు ఉన్నాయి. తన అనుమతి లేకుండా గుడ్ బ్యాడ్లీ సినిమాలో తన పాటలు ఉన్నాయని ఇళయరాజా చిత్ర బృందానికి రూ.5 కోట్ల నష్టపరిహారం కోరుతూ నోటీసు పంపిన ఘటన కలకలం రేపుతోంది.బేషరతుగా క్షమాపణ చెప్పాలి.

# తీవ్ర విషాదం.. 'మహారాజ'లో నటించిన ప్రముఖ దర్శకుడు మృతి, కారణం ఇదే



ప్రముఖ దర్శకుడు, నటుడు ఎస్.ఎస్. స్టాన్లీ కిడ్నీ సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు.దర్శకుడు మహేంద్రన్, శశి దర్శకత్వంలో వచ్చిన చాలా చిత్రాలకు సహాయ దర్శకుడిగా దాదాపు 12 సంవత్సరాలు పనిచేశారు దర్శకుడు ఎస్.ఎస్. స్టాన్లీ. ఆ తర్వాత 2002లో నటుడు శ్రీకాంత్, స్నేహ నటించిన 'ఏప్రిల్ నెలలో' సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు.మొదటి సినిమానే బాక్సాఫీస్ హిట్:ఆయన మొదటి సినిమానే బాక్సాఫీస్ వద్ద హిట్ అయింది. ఈ చిత్రంలో శ్రీకాంత్, స్నేహతో పాటు గాయత్రి జయరామ్, వెంకట్ ప్రభు, దేవన్, కరుణాస్, డేనియల్ బాలాజీ, మయిల్సామి, బావా లక్ష్మణన్, కొట్టాచ్చి తదితరులు నటించారు. ఈ సినిమా కళాశాల ప్రేమ కథాంశంతో తెరకెక్కింది.పుదుకోట్టై శరవణన్:ఈ సినిమా విజయం తర్వాత నటుడు ధనుష్‌తో పుదుకోట్టై శరవణన్ సినిమాను తెరకెక్కించారు ఎస్.ఎస్. స్టాన్లీ. 2004లో విడుదలైన ఈ చిత్రం మిశ్రమ సమీక్షలను, వసూళ్లను రాబట్టింది. అంతేకాకుండా ఈ చిత్రంలోని పాటలన్నీ ఎక్కువగా చర్చనీయాంశమయ్యాయి. ఆ తర్వాత నటుడు శ్రీకాంత్‌తో మెర్క్యూరీ పూలు, ఈస్ట్ కోస్ట్ రోడ్ సినిమాలను తెరకెక్కించారు. ఈ రెండు సినిమాలు వరుసగా పరాజయం పాలవడంతో... సినిమా దర్శకత్వం నుండి తప్పుకొని కొన్ని సినిమాల్లో నటుడిగా నటించడం ప్రారంభించారు.కిడ్నీ సమస్యతో మృతి:ఆ క్రమంలోనే పెరియార్, రావణన్, నినైతతు యారో, ఆండవన్ కట్టలై, ఆన్ దేవతై, 6 అథ్యాయం, సర్కార్ వంటి కొన్ని చిత్రాల్లో నటించారు. చివరగా గత ఏడాది విజయ్ సేతుపతి నటించిన 'మహారాజా' సినిమాలో చిన్న పాత్రలో నటించారు. ఈ సినిమా 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది.నటుడు వైభవ్, ఆండ్రియాతో కలిసి 'ఆదామ్ ఆపిల్' అనే సినిమాను స్టాన్లీ తెరకెక్కించాలని ప్రయత్నించగా, ఆ సినిమా నిలిచిపోయింది. ఈ క్రమంలో గత కొద్ది నెలలుగా దర్శకుడు ఎస్.ఎస్. స్టాన్లీ (57) కిడ్నీ సంబంధిత సమస్యతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే చికిత్స పొందుతూ ఆయన ఈరోజు మృతి చెందడం దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయన అంత్యక్రియలు ఈ సాయంత్రం వలసరవాక్కంలోని విద్యుత్ శ్మశాన వాటికలో జరగనున్నట్లు సమాచారం.

## తల్లిగా, చెల్లిగా, కూతురిగా నటించి అదే హీరోతో 30 సినిమాల్లో రొమాన్స్ చేసిన హీరోయిన్.. రేర్ రికార్డ్



చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత స్టార్ హీరోయిన్ గా ఎదిగిన ఘనత కొందరికి మాత్రమే సాధ్యం. గతంలో చాలా మంది హీరోయిన్లు చైల్డ్ ఆర్టిస్ట్ గా రాణించి ఆ తర్వాత హీరోయిన్లు అయ్యారు. ఒకప్పటి లేడీ సూపర్ స్టార్ శ్రీదేవి కూడా బాల్యం నుంచే నటించడం ప్రారంభించారు. సూపర్ స్టార్ కృష్ణ, ఎన్టీఆర్ లాంటి హీరోలతో శ్రీదేవి చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించారు. ఆ తర్వాత వారితోనే శ్రీదేవి అనేక చిత్రాల్లో హీరోయిన్ గా నటించారు. అయితే సూపర్ స్టార్ కృష్ణతో ఎవ్వరికీ సాధ్యం కానీ రేర్ రికార్డ్ శ్రీదేవికి ఉంది. శ్రీదేవి, కృష్ణ కలసి నటిస్తున్నారు అంటే ఆ చిత్రం దాదాపుగా హిట్ అయినట్లే అని భావించేవారు. వీళ్ళిద్దరూ కలసి ఏకంగా 30 పైగా చిత్రాల్లో నటించారు. శ్రీదేవి, కృష్ణ కెమిస్ట్రీ ఆడియన్స్ ని బాగా ఆకట్టుకుంది. కేవలం హీరోయిన్ గా కృష్ణతో రొమాన్స్ చేసిన శ్రీదేవి.. బాల్యంలో ఆయనకి కూతురిగా నటించింది. హీరోయిన్ అయ్యాక చెల్లి పాత్రలో కూడా నటించింది. మా నాన్న నిర్దోషి అనే చిత్రంలో శ్రీదేవి.. కృష్ణకి కూతురిగా నటించింది. దేవుడు లాంటి మనిషి చిత్రంలో చెల్లిగా నటించింది. అంతే కాదు కృష్ణకి తల్లిగా కూడా శ్రీదేవి నటించడం విశేషం. సమాజానికి సవాల్ అనే చిత్రంలో కృష్ణ తల్లిగా శ్రీదేవి నటించారు. అందుకే శ్రీదేవి, కృష్ణ కాంబినేషన్ టాలీవుడ్ లో ప్రత్యేకంగా నిలిపోయింది.
కృష్ణ తన కెరీర్ లో నలుగురు హీరోయిన్లతో 30 పైగా చిత్రాల్లో నటించారు. వారిలో ఒకరు శ్రీదేవి కాగా.. మిగిలిన ముగ్గురు జయప్రద, విజయ నిర్మల, రాధా. 1980లో కృష్ణ శ్రీదేవి కలసి వరుసగా మూడు చిత్రాల్లో నటించారు. 1982లో కూడా ఇదే విధంగా జరిగింది.

# నాగార్జున బిగ్‌బాస్ హోస్ట్‌గా పనికిరాడు..కంటెస్ట్ షాకింగ్ కామెంట్స్



హీరో నాగార్జున గురించి ఇండస్ట్రీలో ఎవరినైనా అడిగితే ఆయన నట సామ్రాట్ నాగేశ్వరరావు కుమారుడని, మన్మథుడని, గ్రీకు వీరుడని , అమ్మాయిల కలల రాకుమారడని ఇలా రకరకాలుగా చెబుతుంటారు. అక్కినేని నాగేశ్వరరావు కొడుగ్గా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నాగార్జున తనకంటూ ప్రత్యేకంగా అభిమానులను సొంతం చేసుకున్నారు. వెండితెర మీదే కాదు.. బుల్లితెరపై కూడా తనకు ఎవరూ పోటీ లేరని బిగ్‌బాస్ షోతో నాగార్జున నిరూపించుకున్నారు. నాగార్జున కంటే ముందు ఎన్టీఆర్, నాని వంటి వారు బిగ్‌బాస్ హోస్ట్‌గా పని చేశారు. కానీ నాగార్జున అంత అందంగా వారు కనిపించలేకపోయారు. బిగ్‌బాస్ మూడో సీజన్ నుంచి ఇప్పటి వరకు నాగార్జుననే హోస్ట్‌గా పని చేస్తున్నారు. బిగ్‌బాస్ హౌస్‌లోకి వచ్చిన కంటెస్టెంట్‌లతో నాగార్జున కలిసిపోతుంటారు. షో నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా పలువురి కంటెస్ట్‌లకు నాగార్జున సాయం చేయడం జరిగింది.నాగార్జున హోస్టింగ్‌పై దాదాపు అందరూ కూడా ప్రశంసలు కురిపించిన వారే. అయితే ఓ కంటెస్ట్ మాత్రం నాగార్జున హోస్టింగ్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు.నాగార్జునకు హోస్టింగ్ చేయడం చేతకాదనే అభిప్రాయాన్ని సదరు కంటెస్ట్ వ్యక్తం చేయడం సంచలనంగా మారింది. ఇలా నాగార్జున మీద విమర్శలు చేసింది మరెవరో కాదు..సోనియా ఆకుల.బిగ్‌బాస్ తెలుగు 8వ సీజన్‌లో పాల్గొన్న సోనియా ఆకుల, నాగార్జున హోస్ట్‌గా సరిగ్గా లేరని ఆమె అభిప్రాయపడ్డారు. నాగార్జున హోస్టింగ్‌లో తాను కొన్ని లోపాలు గమనించానని అన్నారు.హౌస్‌మేట్స్‌తో ఆయన వ్యవహరించే తీరుపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు.అయితే, రానా హోస్ట్‌గా వస్తే బాగుంటుందని ఆమె చెప్పడం జరిగింది. సోనియా ఆకుల చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.

## పవన్ కళ్యాణ్ అల్లు అర్జున్ మీటింగ్ ని ఎందుకు దాచిపెడుతున్నారు..



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ రీసెంట్ గా పవన్ కళ్యాణ్ ని మీట్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వార్తని బన్నీ సన్నిహిత వర్గాలు కంఫర్మ్ చేస్తున్నాయి. అయితే అటు మెగా ఫ్యామిలీ నుంచి కానీ, అల్లు ఫ్యామిలీ నుంచి కానీ దీనిపై ఎలాంటి సమాచారం లేదు. బన్నీ, పవన్ భేటీని చాలా గోప్యంగా ఉంచే ప్రయత్నం చేస్తున్నారు. కుటుంబ సభ్యులు మీట్ అయితే దానిని ఇంత రహస్యంగా ఉంచాల్సిన అవసరం ఏంటి, అదేమీ తప్పు కాదు కదా అనే ప్రశ్న వినిపిస్తోంది. అయినప్పటికీ ఎందుకు రహస్యంగా ఉంచుతున్నారు అనేది ఫ్యాన్స్ కి అర్థం కాని విషయం. ఇటీవల పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్ లో అగ్నిప్రమాదానికి గురయ్యాడు. స్వల్ప గాయాలతో మార్క్ శంకర్ కోలుకున్నాడు. దీనితో మార్క్ శంకర్ ని చూసేందుకు అల్లు అర్జున్ పవన్ ఇంటికి వెళ్లారట. దాదాపు గంట సమయం అల్లు అర్జున్ పవన్ కుటుంబ సభ్యులతో గడిపి వచ్చినట్లు తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ ని అల్లు అర్జున్ మీట్ కావడం సాధారణంగా అయితే పెద్ద చర్చనీయాంశం కాదు. కానీ గత కొన్నేళ్ళుగా జరుగుతున్న పరిణామాల వల్ల వీళ్లిద్దరి గురించి ఎలాంటి న్యూస్ వచ్చిన వైరల్ అవుతోంది. అల్లు అర్జున్ 'చెప్పను బ్రదర్' అనే కామెంట్ చేసినప్పటి నుంచి పవన్ ఫ్యాన్స్ బన్నీపై గుర్రుగా ఉన్నారు. ఆ తర్వాత రాజకీయాల కారణంగా మెగా అల్లు ఫ్యామిలీ ల మధ్య విభేదాలు మొదలైనట్లు కూడా వార్తలు వచ్చాయి. గత సార్వత్రిక ఎన్నికల్లో అల్లు అర్జున్ నంద్యాలకి వెళ్లి వైసిపి అభ్యర్థికి మద్దతు ఇవ్వడం రాజకీయంగా పెద్ద దుమారం రేపింది. అప్పటి నుంచి బన్నీపై మెగా ఫ్యాన్స్ పెద్ద ఎత్తున ట్రోలింగ్ మొదలు పెట్టారు.

# శ్రీలీలతో పోటీ లేదు.. నువ్వేం బాధపడకు బ్రదర్ అంటున్న నిధి అగర్వాల్



'నిధి అగర్వాల్ '.. సవ్యసాచి సినిమాలో నాగ చైతన్య సరసన నటించి తెలుగు చిత్ర పరిశ్రమకు ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత అఖిల్ తో మిస్టర్ మజ్ను యావరేజ్ టాక్ తెచ్చుకున్నా.. రామ్ పోతినేనితో "ఇస్మార్ట్ శంకర్" చిత్రం బ్లాక్‌బస్టర్ కావడంతో అమ్మడి దశ మారిపోయింది. పలు వరుస సినిమాల్లో నటించిన ఈమెకు తమిళ్‌లో అదిరిపోయే క్రేజ్ ఉంది. సోషల్ మీడియా లోనూ యాక్టివ్ గా ఉండే ఈ భామ తన భారీ అందాలను ఆరబోస్తూ కుర్రకారును ఫిదా చేస్తుంది.అయితే నిధి అగర్వాల్ తెలుగు తెరపై కనిపించి మూడేళ్లు అవుతోంది. 2022 సంక్రాంతి తర్వాత ఆమె నటించిన ఏ మూవీ ఇంకా రిలీజ్ కి నోచుకోలేదు. కానీ దాదాపు అప్పుడే ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల మాత్రం టాప్ హీరోయిన్ గా దూసుకుపోతుంది. అయితే ఈ విషయంపైనే ఓ నెటిజన్ సెటైర్ వేస్తూ కామెంట్ చేశాడు.

## మహేష్‌బాబు వద్దంటే రామ్‌చరణ్ చేసి సూపర్‌హిట్ కొట్టాడు




పరిశ్రమలో ఒకరి కోసం రాసుకున్న కథలు మరొకరి దగ్గరకు చేరడం సహజంగా జరుగుతుండే విషయమే. దర్శకులు తాము కథ రాసుకునేటప్పుడే ఒక హీరోను అనుకొని, ఆ హీరో బాడీలాంగ్వేజ్ కు అనుగుణంగా కథను, డైలాగులను, స్క్రీన్ ప్లేను సిద్ధం చేసుకుంటారు. అయితే వేరే సినిమాలు చేస్తుండటం, కాల్షీట్లు ఖాళీ లేకపోవడం, కథ నచ్చకపోవడం.. ఇతరత్రా కారణాలతో దర్శకులు చెప్పిన కథలను హీరోలు తిరస్కరిస్తుంటారు. అలాగే దర్శకుడు వంశీ పైడిపల్లి రాసుకున్న కథను ముందుగా మహేష్ బాబుకు చెప్పగా ఖాళీ లేకపోవడంతో నో చెప్పాడు. దీంతో అదే కథను రామ్ చరణ్ కు వినిపించగా అతను చేసి సూపర్ హిట్ కొట్టాడు.రామ్ చరణ్ కథానాయకుడిగా వచ్చిన సూపర్ హిట్ చిత్రం ఎవడు సినిమా ముందుగా మహేష్ బాబు వద్దకే చేరింది. అయితే ప్రిన్స్ కు ఖాళీలేక దాన్ని వదులుకున్నాడు. ఈ సినిమాలో అల్లు అర్జున్, కాజల్ అతిథి పాత్రలు పోషించారు. వంశీ పైడిపల్లి తర్వాత మహేష్ బాబుతో మహర్షి సినిమా చేసి సూపర్ హిట్ అందుకున్నాడు. చాలామంది హీరోలు ఇప్పుడు స్టార్లుగా వెలుగొందడానికి కారణమైన అనేక బ్లాక్ బస్టర్, ఇండస్ట్రీ హిట్ సినిమాలు చాలావాటిని మహేష్ బాబు వద్దనుకున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861